www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

శుక్రవారం | 8-2-2019 | పేజీలు: 14 + 20 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 15 సంచిక (Issue) : 211 | శ్రీవికంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: తదియ ఉ. 10.19 తదుపరి చవితి; నక్షత్రం: పూర్వాభాద్ర మ. 2.59 తదుపరి ఉత్తరాభాద్ర; వర్జ్యం: రా. 1.35-3.21; దుర్ముహూర్తం: ఉ. 9.06-9.52, మ. 12.53-1.38; అమృతఘడియలు: శే. ఉ. 7.49; రాహుకాలం: ఉ. 10.30-12.00; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 6.09 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

పంచమి పూట

మంచిదని..!

ఎల్లుండే కేబినెట్ విస్తరణ!

మాఘ మాసం.. వసంత పంచమి పర్వదినం

సాయంత్రం 4 గంటలకు ముహూర్తం!

ఆరు నుంచి 11 మందికి అవకాశం

జాబితాలో ముగ్గురు పాత మంత్రులు

ఈసారి అత్యధికులు కొత్త ముఖాలే

కేటీఆర్, హరీశ్‌రావులకు లోక్‌సభ తర్వాతే

మంత్రివర్గ విస్తరణకు వేళయిందా!? మాఘ మాసంలో వసంత పంచమి పర్వదినమైన ఈనెల పదో తేదీన పందేరం జరగనుందా!? తొలి విడతలో ఆరు నుంచి 11 మందిని అదృష్టం వరించనుందా!? 'ఔను' అనే జవాబిస్తున్నాయి టీఆర్ఎస్ వర్గాలు.

ప్రచారంలో ఉన్న పేర్లు
ఈటల రాజేందర్
జి. జగదీశ్‌రెడ్డి
తలసాని శ్రీనివాస్ యాదవ్
నిరంజన్ రెడ్డి
ప్రశాంత్ రెడ్డి
కొప్పుల ఈశ్వర్
రెడ్యానాయక్
ఎర్రబెల్లి దయాకర్ రావు
పద్మా దేవేందర్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మంత్రి వర్గ విస్తరణను సీఎం కేసీఆర్ ఆదివారం చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు కొందరు పార్టీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులపై సంకేతాలు వచ్చినట్లు టీఆర్ఎస్ వర్గాలు వివరిస్తున్నాయి. దాంతో, 'మా సార్‌కు మంత్రి పదవి పక్కా!' అంటూ వారి సన్నిహితులు ఖుషీ ఖుషీగా కనిపిస్తున్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు విస్తరణ ఉండే అవకాశం ఉందని అంటున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండేలా గవర్నర్ నరసింహన్ షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. దాంతో, మంత్రివర్గ విస్తరణ ఆరోజు తప్పక ఉంటుందని టీఆర్ఎస్ వర్గాలు విశ్వసిస్తున్నాయి. తొలి విడత కేబినెట్ కూర్పు పాత, కొత్తల కలయికగా ఉంటుందని తెలుస్తోంది. ఈసారి కేబినెట్‌లో ఎక్కువగా కొత్త ముఖాలు ఉంటాయని, అత్యధికులకు తొలిసారిగా 'మంత్రి యోగం' పట్టనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొదటి దఫా విస్తరణలో

మిగతా 11వ పేజీలో...

● సభాపతికి ముఖ్యమంత్రి ఓదార్పు



స్పీకర్ పోచారం తల్లి ఇటీవల మరణించడంతో గురువారం కామారెడ్డి జిల్లా పోచారంలో ఆయనను పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



శక్తికాంత దాస్

గృహ, వాహన రుణాలిక

చౌక!

ఆర్‌బీఐ రెపో రేట్లు 0.25% తగ్గింపు

ముంబై: ఏడాదిన్నర తర్వాత ఆర్‌బీఐ మళ్లీ కీలక వడ్డీ రేట్లను తగ్గించింది. దాంతో బ్యాంకులకు వర్తించే స్వల్పకాలిక వడ్డీ (రెపో) రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ధరలు అదుపులో ఉంటే భవిష్యత్‌లో మరింత తగ్గిస్తామని సంకేతాలిచ్చింది. అంతేకాదు, చిన్న, సన్నకారు రైతులకు హామీ లేని పంట రుణాల పరిమితిని రూ.లక్ష నుంచి రూ.1.60 లక్షలకు పెంచింది. రెపో కోతతో బ్యాంకులు, ఇతర ఆర్థిక సేవల సంస్థలు సైతం గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలున్నాయి. ఇవి మధ్యతరగతి వర్గాలు, రైతులకు మరింత ఊరటనివ్వడంతో పాటు బ్యాంకింగ్ రంగంలో రుణ వితరణకు, జీడీపీ వృద్ధికి ఊతమివ్వనున్నాయని విశ్లేషకులంటున్నారు. వరుసగా గత మూడు సమీక్షల్లో రెపో రేట్లను యథాతథంగా కొనసాగించిన ఆర్‌బీఐ.. అంతక్రితం రెండు సమీక్షల్లో మాత్రం పావు శాతం చొప్పున పెంచింది. "ధరలు తగ్గడంతో ఈసారి వడ్డీ రేట్ల తగ్గింపునకు వెసులుబాటు లభించింది. ద్రవ్యోల్బణం అదుపులో ఉంటే భవిష్యత్‌లో వడ్డీ రేట్లను మరింత తగ్గించేందుకు అవకాశం లభిస్తుంద"ని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు.

9

జిల్లా కాంగ్రెస్‌ల

సారథులు వీరే

29 జిల్లాలకు కాంగ్రెస్ అధ్యక్షుల ప్రకటన

హైదరాబాద్ సహా 4 నగర కమిటీలకూ..

డీసీసీ అధ్యక్షుల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు

ఇద్దరు ఎమ్మెల్యేల భార్యలు కూడా

పెండింగ్‌లో కరీంనగర్, రామగుండం నగర కమిటీలు

పినపాక ఎమ్మెల్యే రేగా అసంతృప్తి

పార్టీ పదవులకు రాజీనామా?

టీఆర్ఎస్‌లో చేరే అవకాశం



వనమా



రోహిత్ రెడ్డి



ఆత్రం సక్కు


హైదరాబాద్/ఖమ్మం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 29 జిల్లా కాంగ్రెస్ కమిటీల (డీసీసీ)కు, 4 నగర కాంగ్రెస్ కమిటీలకు అధ్యక్షులు నియమితులయ్యారు. ముగ్గురు ఎమ్మెల్యేలకు డీసీసీ అధ్యక్ష పదవి లభించగా.. ఇద్దరు ఎమ్మెల్యేల భార్యలకూ జిల్లాల పగ్గాలు అప్పగించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గురువారం వీరి నియామకంపై ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 31 జిల్లాలు ఉండగా ఇందులో హైదరాబాద్ జిల్లాకు సంబంధించి గ్రేటర్ హైదరాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ ఉంది. అలాగే వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలను కలిపి ఒకటే డీసీసీగా పరిగణించిన అధిష్ఠానం.. దానికి అధ్యక్షుడిని నియమించింది. రాష్ట్రంలోని ఆరు కార్పొరేషన్లకు గాను నాలుగు.. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ కమిటీలకు అధ్యక్షులను నియమించారు. రామగుండం, కరీంనగర్ నగర కమిటీలకు అధ్యక్షుల నియామకం జరగాల్సి ఉంది. కొత్త జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో ఆయా జిల్లాలకు డీసీసీల నియామకానికి అనుమతిస్తూ ఎన్నికల ముందు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ, అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు



రేగా కాంతారావు

మిగతా 12వ పేజీలో...





గడ్కరీకి సోనియా ప్రశంసలు

సభలో ఆయన ప్రసంగంపై ఆసక్తి

శాఖ పనితీరుపై బల్ల చరిచి అభినందన

13

కాంగ్రెస్ బడా చోర్

దొంగే చౌకీదారుని తిడుతున్నాడు.. దేశ భద్రత వారికి ఇష్టం లేదు

రాఫెల్ పోరాటం ఎవరి కోసం?

55 ఏళ్లలో ఒక్క భారీ డీలైనా కుదిరిందా?

ప్రతీ ఒప్పందంలోనూ దళారీలే

రాహుల్‌పై విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

రాజ్యాంగ వ్యవస్థల ధ్వంసం కాంగ్రెస్ పనే

మహా కూటమి కాదు.. అది మహా కల్తీ

పేద బిడ్డ ప్రధాని కావడమే నా నేరం

ప్రస్తుత లోక్‌సభలో చివరి ప్రసంగం

కాంగ్రెస్ ముక్త భారత్ అనేది నా నినాదం కాదు. స్వతంత్రం రాగానే కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని మహాత్మా గాంధీయే పిలుపునిచ్చారు. గాంధీజీ ఆకాంక్షల మేరకు దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించాలనుకున్నా. కాంగ్రెస్‌లో చేరడమంటే ఆత్మహత్యతో సమానమని బాబా సాహెబ్ అంబేడ్కర్ ఎంతో దూరదృష్టితో చెప్పారు. - మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ దూకుడు పెంచారు.. స్వరం కూడా చాలా పదునుదేలింది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో- అదే సభలో ఆయన గురువారం నాడు విపక్షాలను చీల్చిచెండాడుతూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పదే పదే చేస్తున్న విమర్శ- 'చౌకీదార్ చోర్ హై..'కు ఆయన పరోక్షంగా ఘాటైన కౌంటర్ ఇచ్చారు. 'దొంగే కాపలాదారును తిడుతున్నాడు.. ఇక ఏమనాలి?' అని ఆయన

మిగతా 13వ పేజీలో...





13

మోదీ ఓ పిరికిపంద

ఆయనలో ఓటమి భయం

దమ్ముంటే రాఫెల్‌పై చర్చకు రావాలి

ప్రధానికి రాహుల్ గాంధీ సవాల్

11న ప్రియాంకతో కలిసి యూపీకి



ఆ ఐపీఎస్‌లపై వేటు వేయండి

ఐదుగురు అధికారులపై బెంగాల్‌కు కేంద్రం ఆదేశం

విశిష్ట పతకాలను వెనక్కి తీసుకుంటాం

కేంద్ర సర్వీసుకు అనుమతించం

13

సివిల్స్ రాలేదా?..

నిరాశ మీకేల?

ఇంటర్వ్యూలో ఫెయిలైన వారికి ఇతర ఉద్యోగాలు



కేంద్రానికి యూపీఎస్సీ సిఫారసు

ఆన్‌లైన్‌లో అభ్యర్థుల స్కోర్ల వివరాలు

అనేక కంపెనీలు డాటా వినియోగించుకొనే వీలు

ప్రైవేటు లోనూ పెరగనున్న అవకాశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సివిల్ సర్వీసెస్... దేశంలో అత్యున్నతమైన ఈ ఉద్యోగం సాధించాలనేది ఎంతో మంది యువత కల.. కానీ ఇది అందరికీ సాధ్యం కాని పని. ఈ ఉద్యోగం సాధించడంలో చివరి మెట్టు వరకూ వెళ్లి విఫలమయ్యే వారు ఎంతో మంది ఉంటారు. ఉద్యోగం రాకపోవడంతో నిరుత్సాహంగా జీవితం గడిపేస్తుంటారు. అలాంటి వారికి ఓ శుభవార్త. సివిల్స్‌లో మెయిన్స్ క్లియర్ చేసి ఇంటర్వ్యూలకు హాజరై- అందులో ఫెయిలైన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వంలో ఇతర ఉద్యోగాలు దక్కేలా ఓ ప్రతిపాదనను యూపీఎస్సీ తాజాగా చేసింది. ఇంటర్వ్యూల్లో ఫెయిలైన అభ్యర్థులందరినీ ఏదో ఒక ఉద్యోగం లోకి తీసుకోవాలని కేంద్రానికి సిఫారసు చేసింది. దీన్ని గనక కేంద్రం ఆమోదిస్తే వేలాది మంది సివిల్స్ ఆశావహులకు కొంత ఊరట లభించినట్లవుతుంది. భువనేశ్వర్‌లో ఈ మధ్య వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్ల సమావేశం జరిగింది. అందులో పాల్గొన్న యూపీఎస్సీ ఛైర్మన్ అరవింద్ సక్సేనా ఈ ప్రతిపాదన గురించి వివరించారు. "సివిల్స్‌లో ఇంటర్వ్యూల వరకూ వచ్చిన వారిని

మిగతా 11వ పేజీలో...



మనకూ ఎయిర్‌ఫోర్స్ వన్!

ప్రధాని, రాష్ట్రపతి విమానాలకు అమెరికా తరహా రక్షణ

క్షిపణి వ్యవస్థల విక్రయానికి ట్రంప్ ఓకే

19కోట్ల డాలర్ల డీల్.. 2 బోయింగ్ విమానాల్లో ఏర్పాటు

13



ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

పదిమంది మావోయిస్టుల మృతి

12 తుపాకుల స్వాధీనం

13



మిమ్మల్ని దేవుడే కాపాడాలి!

'ముజఫర్‌పూర్' కేసులో సీబీఐ దర్యాప్తు అధికారిని బదిలీ చేయడం కోర్టు ధిక్కరణే

నాగేశ్వరరావుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

12న స్వయంగా హాజరవ్వాలని ఆదేశం

కేసు విచారణ ఢిల్లీకి బదిలీ

బిహార్ ప్రభుత్వంపై మండిపడ్డ ధర్మాసనం

సన్నాలకు

సున్నం



దయనీయంగా బీపీటీ రైతు పరిస్థితి



గత ఏడాది వరకూ మార్కెట్లో డిమాండ్

రూ.2000పైనే పలికిన మద్దతు ధర

ఈ ఖరీఫ్ నుంచి పరిస్థితి తారుమారు

క్వింటాకు 1600-1700 మించని ధర

కొనుగోలుకు వ్యాపారుల వెనకడుగు

'తెలంగాణ సోనా'కు డిమాండే కారణం

దొడ్డు రకాల కొనుగోలుకే సర్కారు మొగ్గు

పేరుకుపోయిన ధాన్యం నిల్వలు

హైదరాబాద్, వనపర్తి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బీపీటీ.. సన్న ధాన్యాల్లో రాజు! రైతును రాజును చేసిన రారాజు! మార్కెట్‌ను ఏలిన మహారాజు! ఇది ఒకప్పటి మాట! ఇప్పుడు పరిస్థితి తారుమారైంది! బీపీటీ పరిస్థితి దయనీయంగా మారింది! గత ఏడాది వరకూ సన్న రకం బీపీటీ (బాపట్ల వెరైటీ 5204) కనిపిస్తే అధిక ధర పెట్టి మరీ కొనేసిన వ్యాపారులు.. ఇప్పుడు ఆసక్తి చూపడం లేదు. ఇంటి ముందు ధాన్యం రాశులు పోసుకుని రైతులు ఎదురు చూస్తున్నా.. కొనేవారు కరువయ్యారు. వనపర్తి జిల్లా జూరాల ఎడమ కాల్వ కింద పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల్లో బీపీటీ సాగు చేశారు. డిమాండ్ లేకపోవడంతో ఇంటి ముందే ధాన్యం పోసుకుని ఎదురు చూస్తున్నారు. ఒక్క వనపర్తి మాత్రమే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి. ఇక, గత ఏడాది వరకూ క్వింటా 2000 రూపాయలకుపైగా ధర పలికిన బీపీటీ ధాన్యం మద్దతు ధర ఇప్పుడు రూ.1600-1700కే పరిమితమైంది. ఇందుకు కారణం.. ఒకటి.. ప్రభుత్వం దొడ్డు ధాన్యాన్నే కొనుగోలు చేయడం. రెండోది, తెలంగాణ సోనా! ఫలితం, బీపీటీ పండించిన రైతుకు తొలిసారిగా కష్టం! నిజానికి, సన్న బియ్యం తినే వారి సంఖ్య కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగింది. మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉండటంతో రైతులు

మిగతా 2వ పేజీలో...



పరంజ్యోతి

కీడును సైతం మేలుగా మార్చే ధర్మం



'ధర్మో రక్షతి రక్షితః' అనే సూక్తి వేదప్రమాణం. ధర్మరక్షణ కోసమే ధరణిలో దైవావతరణం..
పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే

..సత్పురుషులను సంరక్షించడానికి, దుష్టులను దునుమాడటానికి, ధర్మాన్ని తరింపజేయడానికి ప్రతియుగంలో జన్మిస్తానని సకల ధర్మస్వరూపుడు, అవతార పురుషుడు అయిన శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో చెప్పాడు. కీడును మేలుగా మార్చేది, ఆపదను తొలగించి ఆనందాన్ని అనుభవించేలా చేసేది, ఇహపరలోకసాధన సంప్రాప్తింపజేసేది ధర్మమే. అందుకే ధర్మాన్ని 'సకలార్థసాధనం' అన్నారు ఆర్యులు. భగవద్భక్తులు ధర్మకర్మలతో తరిస్తారు. తల్లి, తండ్రి, గురువు, దైవం, బంధువు, మిత్రుడు.. అన్నీ తమకు ఆ కృష్ణుడేనని భావించి, ఆ పరమాత్మను నిండు మనస్సుతో నిర్మలబుద్ధితో శరణాగతులై కొలిచే పాండవులు కృష్ణుని భక్తులలో శ్రేష్టులని చెప్పవచ్చు. వారు అడుగడుగునా కృష్ణ సందేశాన్ని అనుసరించే ధర్మాత్ములుగా, ధర్మపరాయణులుగా ధన్యత గాంచారు. ధర్మదేవత ఆశీస్సులతో తరించారు. అందుకు ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఉదాహరణకు.. గోసంరక్షణ చేయాలని వేడుకుంటూ వచ్చిన ఒక బ్రాహ్మణుని అభ్యర్థన మేరకు ఆయుధాల కోసం ఒకసారి అర్జునుడు ధర్మరాజు, ద్రౌపది ఏకాంతంగా ఉన్న చోటుకు వెళ్లాడు. అది అతనికి నిషేధ సమయం. అందుకు ప్రాయశ్చిత్తంగా అర్జునుడు తీర్థయాత్రలు చేయాల్సి వచ్చింది. కానీ.. ఆర్తరక్షణ అనే సద్ధర్మాచరణకు కంకణం కట్టి కృతకృత్యుడయినందున ఆ శిక్ష వల్ల అర్జునుడికి కీడుకు బదులు మేలే జరిగింది. ఉలూచిని, చిత్రాంగదను, సుభద్రను పరిణయమాడగలిగాడు. 'త్రైలోక్యదీపకోధర్మః' అనే ప్రసిద్ధ ప్రయోగం ప్రకారం ధర్మకర్మలతో ముల్లోకాల్లో ప్రకాశించేవారు పాండవేయులు. అధర్మాచరణే కర్తవ్యంగా కాలం గడిపే కౌరవులు.. ప్రజ్ఞా సామర్థ్యంతో ప్రకాశించే పాండవులను మాయజూదంలో ఓడించి అన్యాయంగా అరణ్య, అజ్ఞాతవాసాలకు పంపారు. అది పాండవులకు కీడు కాలమని కౌరవులు భావించారు. కానీ! ఆ సమయం పాండవులకు ధర్మదీక్షాయజ్ఞంగా అలరారింది. అరణ్యవాసంలో ఉండగానే.. కిరాతుని రూపంలో వచ్చిన పరశివునితో పోరాడిన అర్జునుడు హరుని అనుగ్రహంతో పాశుపతాస్త్రాన్ని పొందగలిగాడు. ఆ సమయంలోనే.. ఇంద్రుని ఆహ్వానంతో అమరలోకానికి వెళ్లి.. 'పేడి'వి కమ్మన్న ఊర్వశి శాపానికి గురయ్యాడు. ఆ శాపం పాండవులకు అజ్ఞాతవాస సమయంలో వరంగా మారింది. అర్జునుడు బృహన్నల వేషంతో విరాటరాజు సన్నిధికి వెళ్లి ఉత్తరకు ఆటపాటలు నేర్పి.. అనంతరకాలంలో ఆమెను తన కోడలు చేసుకుని విరాటరాజుతో సంబంధం కలుపుకోగలిగాడు. ధర్మమనే ధనానికి లోకంలో ఏదీ సాటిరాదనే ధర్మవాక్యాన్ని నిత్యసత్యం చేశాడు.

-వల్లూరు చిన్నయ్య, 9948348918

పురుగుల మందు తాగి.. నిప్పంటించుకొని..

యువకుడి ఆత్మహత్య

చిలుపూర్, ఫిబ్రవరి 7: తనపై, తన తమ్ముడిపై నమోదు చేసిన పోలీసు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఓ యువకుడు వాటర్ ట్యాంక్ ఎక్కాడు. అక్కడే పురుగుల మందు తాగి.. నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జనగామ జిల్లా చిలుపూర్ మండలం వెంకటాద్రిపేటలో గురువారం ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన శివరాత్రి బాలరాజు (36)కు 14 ఏళ్ల క్రితం అనితతో వివాహమైంది. ఓ కుమారుడు జన్మించాడు. కుటుంబ కలహాలతో ఆరేళ్లకు అనిత ఆత్మహత్యకు పాల్పడింది. 2013లో వరంగల్ అర్బన్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన రజితను బాలరాజు రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆమె కూడా కుటుంబ కలహాలతో నాలుగు నెలల క్రితం మూడేళ్ళ కొడుకుతో కలిసి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై బాలరాజుతో పాటు, అతని తమ్ముడు వెంకటేశ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులు పెట్టడంపై తీవ్ర మనస్తాపం చెందిన బాలరాజు గురువారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని దేవాదుల పైప్‌లైన్‌ను ఆనుకుని ఉన్న వాటర్‌ట్యాంక్ పైకి ఎక్కాడు. 100నంబర్‌కు ఫోన్‌చేసి తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలిపాడు. చిలుపూర్ ఎస్సై శ్రీనివాస్ యాదవ్ ఘటనాస్థలానికి చేరుకుని ట్యాంకుపై నుంచి కిందికి దిగాలని బాలరాజుకు నచ్చజెప్పినా విన్లేదు. అందరూ చూస్తుండగానే పురుగుల మందుతాగి.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ప్రాణాలు విడిచాడు.

ప్రేమ పేరుతో జూనియర్ జడ్జి మోసం

- యువతి ఫిర్యాదుతో జైలుకు.. బెయిల్‌పై వచ్చి మరో పెళ్లికి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు, పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. తరువాత సమీప బంధువైన అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ చేసుకుని పెళ్లికి సిద్ధపడ్డాడు. ఇదేంటని నిలదీసినందుకు తనను కులం పేరుతో దూషించాడని ఓ యువతి.. జూనియర్ సివిల్ జడ్జి(ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు)పై నిరుడు ఆగస్టులో ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. నిందితుడు దోమల్‌గూడకు చెందిన పి.సత్యనారాయణ(29)ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు కారణంగా నిర్ణయించిన పెళ్లి రద్దయింది. అనంతరం బెయిల్‌పై విడుదలైన సత్యనారాయణ.. రాజమండ్రి ప్రాంతానికి చెందిన మరో యువతితో ఫిబ్రవరి 9న పెళ్లికి సిద్ధమయ్యాడని యువతి ఆరోపిస్తోంది. తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనీ, తనకు న్యాయం చేయాలని, మరో యువతితో అతని పెళ్లి జరగకుండా ఆపాలని ఆమె కోరుతోంది.

విషమంగానే..!

మధులిక ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

- శరీరంపై ఏకంగా 15 చోట్ల కత్తి పోట్లు
- మెదడుకు చేరిన తుప్పు, కొబ్బరి నూనె, గాలి
- ప్రత్యేక సర్జరీతో తొలగిస్తాం.. యశోదా వైద్యులు



యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మధులిక

హైదరాబాద్‌సిటీ/చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన మధులిక పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని యశోదా ఆస్పత్రి డాక్టర్లు తెలిపారు. ఆమె తల, తల వెనుక భాగం, మెడ, భుజాలు, చేతులపై దాదాపు 15 కత్తిపోట్లు ఉన్నాయని చెప్పారు. మరో 24 గంటలు దాటిన తర్వాతే ఆమె ఆరోగ్య పరిస్థితిపై పూర్తి స్పష్టత వస్తుందని అన్నారు. గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధులిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులు వివరించారు. "మధులికను బుధవారం ఆస్పత్రికి తీసుకొచ్చేసరికే బీపీ, పల్స్ రేట్ పూర్తిగా పడిపోయాయి. గురువారంనాటికి కొంత మెరుగయ్యాయి. కత్తిపోటుతో అనేకచోట్ల తీవ్ర గాయాలయ్యాయి. తల, పుర్రె, నరాలు, మెదడు, చేతి వేళ్ల ఎముకలు దెబ్బతిన్నాయి. మెదడులోకి గాలి చొరబడింది. తుప్పు పట్టిన కత్తితో దాడి చేయడం, తీవ్ర రక్తస్రావం కారణంగా 24 గంటల తర్వాత శరీరంలో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొబ్బరి బొండాలు కొట్టే కత్తికి కొంచెం చమురు ఉంటుంది. అది, తప్పు మెదడుకు చేరాయి. వాటిని ప్రత్యేక వైద్య విధానంలో బయటకు తీయాలి" అని వివరించారు. మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీస్తే, ఆమె మరింత ఎక్కువ కాలం ఆస్పత్రిలో ఉండాల్సి వస్తుందని తెలిపారు. శస్త్ర చికిత్సలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విరిగిన ఎముకలను సరిచేయడం, గాయాలకు కుట్లు వేయడం, రక్తనాళాలు సరిచేయడం వంటి సర్జరీ నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ఆమెకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని, అపస్మారక స్థితిలో ఉందని చెప్పారు. ఈ సమావేశంలో యశోదా ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కిషన్ రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్, న్యూరో సర్జన్లు డాక్టర్ శ్రీనివాస్ బొట్లా, డాక్టర్ వేణుగోపాల్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ చంద్రమౌళి, జనరల్ సర్జన్ డాక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

దాతలూ.. రక్తదానం చేయండి

మధులిక 15 కత్తిపోట్లకు గురైందని, తీవ్ర రక్తస్రావం జరిగిందని, ఆమెకు రక్తం అవసరమని డాక్టర్లు తెలిపారు. ఇప్పటికే యశోదా ఆస్పత్రి సిబ్బంది రక్తదానం చేశారని, తొమ్మిది యూనిట్ల రక్తం ఎక్కించామని, మరింత అవసరమని వివరించారు. రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని, ఆమె గ్రూపే కాకుండా ఇతర గ్రూప్ వాళ్లు కూడా ఇవ్వవచ్చని ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ కిషన్‌రావు తెలిపారు. దాతలు ముందుకొచ్చి రక్తదానం చేసి ఆదుకోవాలని కోరారు.

అయ్యా.. సీఎం గారూ న్యాయం చేయండి

"అయ్యా..! సీఎం కేసీఆర్, కేటీఆర్ గారూ! మీరు స్పందించి మాకు న్యాయం చేయండి. నా బిడ్డపై దాడి చేసిన నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయండి. మళ్లీ ఏ బిడ్డకూ ఇలా జరగకుండా భయం పెట్టండి. ఇవాళ నా బిడ్డకు జరిగింది. రేపు ఇంకో బిడ్డకు జరగకుండా ఉండాలంటే ఇలాంటి ఘటనలకు కారకులైన వారిని ఎన్‌కౌంటర్ చేస్తారన్న భయం కలగాలి. నేను కూడా టీఆర్ఎస్ కార్యకర్తనే" అంటూ మధులిక తండ్రి రాములు బోరున విలపించారు. కేసు దర్యాప్తు ఎలా జరుగుతోందో తెలియజేయడానికి హోం మంత్రి మహమూద్ అలీ ఆస్పత్రికి రావాలని, తన బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. అప్పుడు తమకు మనో ధైర్యం కలుగుతుందన్నారు.

ఆకతాయిలు తస్మాత్ జాగ్రత్త!

కౌన్సెలింగ్, కేసుల నమోదు ప్రభావం ఆకతాయిలపై కొంతకాలమే ఉంటోందని అంచనాకొచ్చిన పోలీసులు.. షీటీమ్స్ రికార్డుల్లోకి ఎక్కిన వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 'హలో.. ఎలా ఉన్నారు?!' వంటి పలకరింపు సందేశాల(ఎస్ఎంఎస్‌ల)ను ప్రతి నెలా ఆకతాయిలకు షీ టీమ్స్ ద్వారా పంపనున్నారు. ఇంటర్ విద్యార్థిని మధులికపై దాడి ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు.. తాజా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం మూడు కమిషనరేట్ల పరిధిలో ఓ సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చారు. "కౌన్సెలింగ్, కేసు నమోదు వల్ల ఒకస్థాయి వరకు భయం ఉంటుంది. అలా కాకుండా నిరంతరం వారి మనసులో భయం గంటలు మోగించడం వల్ల ప్రవర్తనలో మార్పు వస్తుంది"అని ఉన్నతాధికారి ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

నాన్నా.. నీ కోరిక నెరవేర్చా

చనిపోయినా ఈ లోకాన్ని చూస్తా.. బ్రెయిన్‌డెడ్‌కు ముందు బాలిక

- తండ్రి మాటల స్ఫూర్తితో అవయవదానం
- చనిపోతూ ఐదుగురికి ప్రాణభిక్ష



అవయవదానం చేసిన చిన్నారి అభినయ (ఫైల్)

చుంచుపల్లి/లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 7: మరుసటి రోజు చనిపోతామని తెలిస్తే ఎలా ఉంటుంది? తన విషయంలో 15 ఏళ్ల చిన్నారికి ఇదే తెలిసింది. అయితే ఆమె ఎంతో నిబ్బరంగా వ్యవహరించింది. "నేనిక బతకనని డాక్టర్లు మాట్లాడుకుంటే విన్నాను. నా అవయవాలను దానం చేసి పలువురికి ప్రాణభిక్ష పెట్టండి"అని కుటుంబసభ్యులకు చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనుబల్లికి చెందిన ఆవునూరి అభినయ గాథ ఇదీ! గంటల వ్యవధిలో ప్రాణం పోతుందని తెలిసీ.. భయపడకపోగా అభినయ అవయవదానంపై మాట్లాడిందంటే అది ఆమెకు తండ్రి ఇచ్చిన స్ఫూర్తే! "నాన్నా నీ కోరిక నెరవేర్చాను. నేను చనిపోయినా ఇతరుల కళ్లతో ఈ లోకాన్ని చూస్తూనే ఉంటాను"అంటూ ప్రశాంతంగా కన్నుమూసింది. అభినయ తండ్రి ఆవునూరి శ్రీనివాసరావు ఆర్ఎంపీగా పని చేసేవారు. భార్య కవిత, కుమారుడు వెంకట వరుణ్, కుమార్తె అభినయ ఉన్నారు. తీవ్ర అనారోగ్యంతో గత ఏడాది మార్చి 1న ఆయన చనిపోయారు. అవయవాలను దానం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని అభినయకు ఆయన ఎప్పుడూ చెబుతుండేవారు. విషాదం ఏమిటంటే తండ్రి చనిపోయిన ఏడాదిలోపే ఆయన మాటల్ని ఆమె ఆచరణలో పెట్టాల్సి వచ్చింది. మూడు రోజుల క్రితం అభినయ వాంతులతో తీవ్ర అస్వస్థతకు గురైంది. హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద ఆస్పత్రిలో చేర్పించారు. బుధవారం అభినయ బ్రెయిన్ డెడ్ అయింది. చివరి క్షణాల్లో అవయవదానం గురించి తనకు తండ్రి చెప్పిన మాటలను కుటుంబ సభ్యులతో పంచుకుంది. తాను చనిపోయాక తన అవయవాలను దానం చేసి ఇతరులకు ప్రాణభిక్ష పెట్టాలని.. అదే తన చివరి కోరిక అని చెప్పింది. వారు భోరున విలపిస్తూ కూతురు కోరికను మన్నించారు.

జయరామ్ హత్యలో శిఖా ప్రమేయం

- ఏపీ పోలీసులు ఆమెను వదిలేయడం సరికాదు
- తెలంగాణ ప్రభుత్వమే న్యాయం చేయాలి: భార్య పద్మశ్రీ

బంజారాహిల్స్/హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పారిశ్రామికవేత్త జయరాం హత్య కేసులో ఏపీ ప్రభుత్వం చేయని న్యాయం తెలంగాణ ప్రభుత్వం చేయాలని ఆయన భార్య పద్మశ్రీ డిమాండ్ చేశారు. హత్యతో శిఖాచౌదరికి సంబంధం లేదని ఏపీ పోలీసులు తేల్చడం అన్యాయమని వాపోయారు. విచారణలో పోలీసులు ప్రలోభాలకు లొంగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తన భర్త హత్యలో ఆమెకు భాగం ఉందని.. పోలీసులు మాత్రం ఆమెను వదిలేసి రాకేశ్‌రెడ్డిపై కేసు రుద్దారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని తమ నివాసంలో గురువారం ఆమె మాట్లాడారు. జయరామ్ హత్య కేసులో విచారణ ఇంకా లోతుగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన మరణించినట్లు తెలియగానే శిఖా తమతో సంబంధం లేని వ్యక్తులతో కలిసి జూబ్లీహిల్స్‌లోని నివాసానికి ఎందుకొచ్చింది?అనే ప్రశ్నకు ఇంకా సమాధానం దొరకలేదన్నారు. 2014 నుంచి శిఖా తమ కుటుంబ ఆర్థిక వ్యవహారాల్లో తలదూరుస్తోందన్నారు. రాకేశ్ రెడ్డి ఎవరో తనకు తెలియదని, తన భర్త అతడి వద్ద అప్పు తీసుకునే అవకాశమేలేదన్నారు. కేసు బదిలీపై జూబ్లీహిల్స్ ఠాణాలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు.



మోమిన్‌పేటలో శ్రీశైలం జంటకు రూ.25,551 నగదు అందజేస్తున్న కొత్త కోల్కొంద సర్పంచ్ కరణం పార్వతమ్మ సుదర్శన్

కొత్తజంటకు 25,551 నగదు

- ఎన్నికల హామీల అమలుకు కోల్కుంద సర్పంచ్ శ్రీకారం

మోమిన్‌పేట, ఫిబ్రవరి 7: పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కొత్త కోల్కొంద గ్రామ సర్పంచ్ కరణం పార్వతమ్మ సుదర్శన్ గురువారం శ్రీకారం చుట్టారు. తన గ్రామంతో పాటు అనుబంధ గ్రామమైన రావులపల్లి గ్రామంలో ఏ పేదవారి ఇంట్లో ఆపదొచ్చినా ఆదుకుంటానని, అయిదేళ్ల పాటు పంచాయతీ పరిధిలో పెళ్లి చేసుకున్న జంటకు రూ.25.551 నగదు సాయంగా అందజేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేసే పనికి గురువారం ఆమె శ్రీకారం చుట్టారు. తమ పంచాయతీ పరిధిలో ఓ కొత్త జంటకు, పెళ్లి చేసుకోబోతున్న మరొకరికి రూ.25,551 చొప్పున నగదు అందజేశారు. కొత్త కోల్కొంద పంచాయతీ అనుబంధ గ్రామమైన రావులపల్లికి చెందిన వెంకటాపురం మల్లయ్య యాదవ్ కుమారుడు శ్రీశైలం వివాహం మోమిన్‌పేట మండల కేంద్రంలో గురువారం జరిగింది. సర్పంచ్ కరణం పార్వతమ్మ ఈ సందర్భంగా వరుడికి రూ.25,551 నగదు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొత్త కోల్కుంద గ్రామానికి చెందిన బండారు బాల్‌రాజ్ కుమారుడు సురేష్ వివాహం ఈనెల 14న జరగనుంది. ఆ కుటుంబానికి కూడా రూ.25,551 నగదు అందజేశారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న కొత్త కోల్కొంద గ్రామానికి చెందిన బర్ల స్వరూపకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. తమ పంచాయతీ పరిధిలోని విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆరంభంలో నోటు పుస్తకాలను అందిస్తానని ఆమె ప్రకటించారు.

సన్నాలకు సున్నం

(మొదటి పేజీ తరువాయి)



వనపర్తిలో పొలం వద్ద విక్రయించకుండా మిగిలిన పోయిన ధాన్యాన్ని చూపుతున్న రైతు

సైతం బీపీటీతోపాటు రైతుమిత్ర, 1008, అంకూర్ సోనా, హెచ్ఎంటీ, దివ్యజ్యోతి, సాయిరాం తదితర సన్న ధాన్యాల సాగుకే మొగ్గు చూపారు. గత ఏడాది వరకూ వీటికి క్వింటాకు రూ.2000పైనే మద్దతు ధర లభించేది దాంతో, దొడ్డు బియ్యం సాగు తెర వెనక్కిపోయి సన్న బియ్యం సాగు పెరిగింది. అయితే, ఈ ఖరీఫ్ నుంచి పరిస్థితి మారింది. మార్కెట్ మాయాజాలం, సన్న రకాలను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం, సరికొత్త తెలంగాణ సోనా వెరైటీతో బీపీటీకి కష్టం ముంచుకొచ్చింది. కామారెడ్డి జిల్లాలో కలెక్టర్ సత్యనారాయణ చొరవ తీసుకొని బీపీటీ ధాన్యాన్ని సాధారణ రకం కేటగిరీలో కొనుగోలు చేయించారు. ఈ ఒక్క జిల్లాలోనే 35 వేల టన్నుల బీపీటీ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మిగిలిన జిల్లాల్లో కొందరు రైతులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి నేరుగా బియ్యం విక్రయాలు చేస్తున్నారు.

దొడ్డుకే సర్కారు మొగ్గు

అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు వ్యాపారులు పోటీపడి దొడ్డు రకం ధాన్యాన్నే కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గడిచిన ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. సాధారణ రకం ధాన్యానికి రూ.1,750 చొప్పున, గ్రేడ్-ఏ రకానికి రూ.1,770 చొప్పున చెల్లించి కొనుగోలు చేశారు. ప్రజా పంపిణీలో భాగంగా దొడ్డు బియ్యం సరఫరా చేస్తున్నందున వీటి కొనుగోలుకే ప్రాధాన్యం ఇచ్చారు. ఇక, హాస్టళ్లు ఇతర అవసరాల కోసం నిజామాబాద్, కామారెడ్డి, కొత్తగూడెం జిల్లాల్లో మాత్రం సన్న ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దీంతో సన్నాల కొనుగోలుకు వ్యాపారులే దిక్కయ్యారు.

తెలంగాణ సోనా దెబ్బ

గతంలో సన్న రకాలను ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా మార్కెట్లో మంచి డిమాండ్ ఉండేది. దొడ్డు ధాన్యం కంటే మంచి ధర లభించేది. అయితే, ఆచార్య జయశంకర్ వర్సిటీ 'ఆర్ఎన్ఆర్- 5204' పేరిట సరికొత్త వరి వంగడాన్ని అభివృద్ధి చేసింది. 'తెలంగాణ సోనా'గా వ్యవహరిస్తున్న ఈ వంగడాన్ని రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్నారు. ఆర్ఎన్ఆర్ రకం బియ్యం తింటే షుగర్, బీపీ అదుపులో ఉంటాయన్న ప్రచారంతో ఆ వెరైటీకి మార్కెట్లో డిమాండ్ పెరుగుతోంది. వ్యాపారులు, మిల్లర్లు, దళారులు ఆర్ఎన్ఆర్ కొనుగోలుకే మొగ్గు చూపుతున్నారు. బీపీటీ కొనుగోలుకు ఇష్టపడడం లేదు.

మార్కెట్ మాయాజాలం

ఆర్ఎన్ఆర్‌కు డిమాండ్ పెరుగుతున్నా.. మార్కెట్లో ఇప్పటికీ బీపీటీకి ఆదరణ అంతగా తగ్గలేదు. కానీ, మార్కెట్ మాయాజాలం కారణంగా రైతన్న నష్టపోతున్నాడు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పండించిన సన్న రకాలను దళారులు కొనుగోలు చేసి, కర్ణాటకలోని రాయచూరులో ఎక్కువధరకు విక్రయిస్తారు. ఈఏడాది రూ.1600-రూ.1700 వరకు కొనుగోలు చేసి.. రాయచూరు మార్కెట్‌లో రూ.2200-2400 వరకు విక్రయిస్తున్నారు. ఫలితంగా, సన్నరకాలను పండించిన రైతులు విలవిల్లాడుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

అప్పులు తీర్చడం కష్టమే

నాకున్న 10 ఎకరాల్లో బీపీటీ సాగు చేశాను. పంట చేతికి వచ్చి కూడా రెండు నెలలవుతోంది. ధాన్యాన్ని ఎండబెట్టి ఇంటి ముందు పోసుకున్నా. అమ్ముదామంటే మార్కెట్‌లో ధర లేదు. నిరుడు రూ.2 వేలకన్నా ఎక్కువ ధర పలికింది. ఈసారి రూ.1600-రూ.1800మించడం లేదు. ఇంత తక్కువ ధరకు విక్రయిస్తే అప్పులు తీర్చడం కష్టమే. ధర వచ్చే వరకూ నిల్వ ఉంచుకోవడం కష్టంగా ఉంది.

- దేవన్న, రైతు, రాంపూర్, వనపర్తి జిల్లా

ఆర్ఎన్ఆర్ కొంటున్నారు

ఏటా ఖరీఫ్‌లో బీపీటీ సన్నరకం ధాన్యాన్ని సాగు చేస్తున్నాం. నిరుటి వరకు ధర బాగానే వచ్చింది. ప్రస్తుతం ధర లేకపోవడంతో ధాన్యాన్ని విక్రయించలేకపోతున్నాం. వ్యాపారులు ఈసారి బీపీటీ కాకుండా ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. పంట చేతికి వచ్చినప్పటి నుంచి ఇంటి దగ్గరే ధాన్యం నిల్వ ఉంచాం. గిట్టుబాటు ధర కల్పించి, సన్నరకాలనూ కొనుగోలు చేయాలి.

- భారతమ్మ, మహిళా రైతు, వనపర్తి జిల్లా

లోకం తీరు



చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	19.3	33.4
నల్లగొండ	19.4	30.4
ఖమ్మం	20.0	33.0
ఆదిలాబాద్	21.5	31.3
నిజామాబాద్	22.0	33.7



ప్రతి మగాడి పతనం వెనుక ఒక ఆడది

ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని అంటారు. అలాగే, ప్రతి మగాడి పతనం వెనుక కూడా ఒక ఆడది ఉంటుంది. అలాగని మీటూ ఉద్యమాన్ని నేనేదో ఎగతాళి చేస్తున్నానని కాదు. దీన్ని సరదాగా తీసుకోవాలంతే!

- నటుడు, ఎంపీ శత్రుఘ్న సిన్హా



పార్టీలకు విరాళాలు వద్దు

పార్టీ, కుటుంబ సభ్యులు మినహా ఇతరుల నుంచి విరాళాలు స్వీకరించకుండా రాజకీయ పార్టీలను నిరోధించాలి. దేశంలో జాతీయ ఎన్నికల నిధిని ఏర్పాటు చేయాలి. ఆయా వ్యక్తులు, కంపెనీలు తమ విరాళాలను పార్టీలకు ఇచ్చే బదులు, వాటిని జాతీయ ఎన్నికల నిధికి సమర్పించాలి.

- మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్ టీఎస్ కృష్ణమూర్తి

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.74.73	పాత ధర 71.28
కొత్త ధర రూ.74.67	కొత్త ధర 71.28
తగ్గుదల 6 పైసలు	మార్పు లేదు



విటమిన్-డితో టీబీకి చికిత్స!

లండన్, ఫిబ్రవరి 7: ప్రాణాంతక క్షయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 1.5 లక్షల మంది ప్రాణాలను బలితీసుకుంటోంది. మల్టి డ్రగ్ రెసిస్టెంట్ (ఎండీఆర్) టీబీ అనేది బ్యాక్టీరియా కారణంగా వ్యాపిస్తుంది. దీన్ని నివారించడానికి పవర్‌ఫుల్ యాంటిబయాటిక్ అవసరం. అయితే యాంటిబయాటిక్స్‌తోపాటు విటమిన్-డి మందులు కూడా ఎక్కువగా తీసుకుంటే అది ఎండీఆర్ టీబీ బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడుతుందని బ్రిటన్‌లోని క్వీన్ మేరీ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో గుర్తించారు.

మాంసం వినియోగంతో అంతరిస్తున్న జాతులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 7: ప్రపంచవ్యాప్తంగా మాంసాహార వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. మనిషి మాంసం తినే అలవాటు కారణంగా ఈ భూప్రపంచంపై ఉన్న అతిపెద్ద జంతువుల్లో సుమారు 150 జాతులు కనుమరుగయ్యే ప్రమాదంలో పడ్డాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. దాదాపు 300 జాతులపై అధ్యయనం చేయగా.. వాటిలో 59 శాతం జాతులు అంతరించి పోయే ప్రమాదంలో ఉన్నాయని గుర్తించామని అమెరికాలోని ఒరెజాన్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విలియం రిపిల్ తెలిపారు.

యవ్వనంలో అతిగా తాగితే మెదడుకు చేటు!

వాషింగ్టన్, ఫిబ్రవరి 7: యవ్వనంలో విపరీతంగా మద్యం తాగితే అది మెదడుపై శాశ్వత ప్రభావం చూపుతుందని, తద్వారా మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని అమెరికాలోని ఇలియన్స్ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు. మెదడు శాశ్వత మార్పుల వలన నాడీవ్యవస్థ దెబ్బతిని భావవ్యక్తీకరణ సమస్యలతోపాటు ఒత్తిడి, ఆందోళన కలుగుతాయని వారు తెలిపారు. కౌమార దశలోనే అతిగా మద్యం తాగిన వారి మెదడులో శాశ్వత మార్పులు సంభవించడాన్ని గమనించామని భారత సంతతి శాస్త్రవేత్త, ఇలియన్స్ వర్సిటీ ప్రొఫెసర్ సుభాష్ పాండే తెలిపారు.

సర్పంచ్ అయినా సా'పాట్లు'!

▸▸ ఉదయం విధులు.. మధ్యాహ్నం నుంచి పనులు

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 7: ఆయన ఓ గ్రామానికి సర్పంచ్.. అయినా తన వృత్తిని మాత్రం వీడలేదు. ఉదయం సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ.. మధ్యాహ్నం నుంచి గ్యాస్ వెల్డింగ్ పనులు చేసుకుంటూ నిరాడంబరతకు, కష్టే ఫలి సూక్తికి నిదర్శనంగా నిలుస్తున్నాడు. ఆయనే కాదు.. ఆయన భార్య కూడా కూలి పనులకు వెళ్తూ భర్త బాటలోనే కొనసాగుతుండడం విశేషం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం మర్రిగూడెం సర్పంచ్‌గా గల్లా సైదులు ఎన్నికయ్యారు. ఆయన వృత్తిరీత్యా గ్యాస్ వెల్డింగ్ షాపు నిర్వాహకుడు. ఇరవై ఏళ్లుగా వెల్డింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి గ్రామంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఊరి పనులు చక్క బెడుతూ, మధ్యాహ్నం నుంచి వెల్డింగ్ షాప్‌లో తన సొంత పని చేసుకుంటున్నాడు. సర్పంచ్ ఎన్నికల్లో మర్రిగూడెం ఎస్సీ రిజర్వేషన్ కాగా టీఆర్‌ఎస్ మద్దతుతో సైదులు సర్పంచ్ అయ్యారు.


మధ్యాహ్నం వెల్డింగ్ పనుల్లో.. ఉదయం సర్పంచ్ విధుల్లో సైదులు

మేడారానికి పోటెత్తిన భక్తజనం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క-సారలమ్మ దర్శనానికి గురువారం భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తుల రాకతో మేడారం పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. త్వరలోనే మినీ మేడారం జాతర జరగనుండటంతో భక్తులు దర్శనానికి బారులు తీరారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించి గద్దెల వద్దకు చేరుకొని పసుపు కుంకుమ, బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర వ్యాప్త భక్తులతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భారీ ఎత్తున తరలివచ్చారు.

- మేడారం



ప్రధానమంత్రి సమ్మేళనానికి కిష్టాపూర్ సర్పంచ్


శైలజ

లోకేశ్వరం, ఫిబ్రవరి 7: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ కోతుల్‌గాం శైలజకు ఈ నెల 12న ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో జరిగే సమ్మేళనంలో పాల్గొనేందుకు పిలుపు వచ్చింది. హరియాణాలోని కురుక్షేత్రంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో శైలజ పాల్గొననున్నట్లు ఎంపీడీవో గంగాధర్ ప్రకటించారు. గ్రామంలో స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు వంద శాతం పూర్తికావడంతో ఆమెకు ఈ పిలుపు వచ్చింది. తమ సర్పంచ్‌కు ఈ అవకాశం రావడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణలో 4 ఏఐఆర్ రిలే స్టేషన్లు: కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఆల్ ఇండియా రేడియో ఆధ్వర్యంలో 4 ఎఫ్‌ఎం రిలే స్టేషన్లు ఏర్పాటు చేయడానికి ప్రసార భారతి ఆమోదం తెలిపిందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ వెల్లడించారు. ఈ మేరకు లోక్‌సభలో గురువారం టీఆర్‌ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 100 వాట్ల ఎఫ్‌ఎం ట్రాన్స్మిటర్ సామర్థ్యంతో దేవరకొండ, నల్లగొండ, నిర్మల్, రామగుండంలలో రిలే స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తెలంగాణలో 11 ట్రాన్స్మిటర్లు ఉన్నాయని, డీడీ యాదగిరి పేరిట దూరదర్శన్ టీవీ చానల్ కూడా ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్-యాద్గిర్ జాతీయ రహదారి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నుంచి కర్ణాటక సరిహద్దు యాద్గిర్ దగ్గర్లోని జాతీయ రహదారి-150వ జంక్షన్ వరకు ఉన్న రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించడానికి సూత్రప్రాయంగా ఆమోదించామని కేంద్ర రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రి మన్సుక్ ఎల్. మాండవీయ వెల్లడించారు. గురువారం లోక్‌సభలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ రహదారిలో భాగంగా హైదరాబాద్ - మొయినాబాద్ - చేవెళ్ల - మన్నెగూడ - కొడంగల్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక సరిహద్దులోని రావులపల్లి వరకు జాతీయ రహదారి 163గా ప్రకటించామని, అక్కడి నుంచి మిగతా రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించడానికి కర్ణాటక ప్రభుత్వం డీపీఆర్‌లను రూపొందిస్తోందని ఆయన వివరించారు.

నేటి నుంచి భక్తరామదాసు వాగ్గేయకారోత్సవాలు

భద్రాచలం/నేలకొండపల్లి, ఫిబ్రవరి 7: భక్తరామదాసుగా ప్రసిద్ధిగాంచిన కంచర్ల గోపన్న 386వ జయంత్యుత్సవాలను శుక్రవారం నుంచి భద్రాచలంలో నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలు ఐదు రోజుల పాటు భక్తులను అలరింపచేయనున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలకు చెందిన సంగీత విద్వాంసులు, ఔత్సాహికులైన పలువురు యువ కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లిలోని శ్రీభక్తరామదాస ధ్యాన మందిరంలో కూడా 3రోజుల పాటు జయంతి ఉత్సవాలు జరగనున్నాయి.

స్కీంలు కేంద్రానివి, స్కాంలు రాష్ట్రానివి: విష్ణువర్ధన్‌రెడ్డి

మట్టెవాడ, ఫిబ్రవరి 7: సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నెహ్రూ యువ కేంద్ర జాతీయ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ చేపట్టకుండా ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ అవమానపర్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద రాష్ట్రానికి నిధులు పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దుర్వినియోగం చేస్తున్నాదన్నారు.

'నకిలీ' కొలువులు

తప్పుడు సర్టిఫికెట్లతో పాలమూరు జడ్పీలో ఉద్యోగం

▸▸ 31 మంది టైపిస్టులను విచారిస్తున్న సీఐడీ

▸▸ హైదరాబాద్, కర్నూలు నుంచి సర్టిఫికెట్ల సరఫరా

▸▸ జడ్పీ ఉద్యోగులు, రాజకీయ నేతల అండతో దందా


మహబూబ్‌నగర్ జడ్పీ కార్యాలయం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ కార్యాలయం నకిలీ సర్టిఫికెట్ల దందాకు అడ్డాగా మారింది. ఈ వ్యవహారం వరంగల్, కరీంనగర్ జిల్లా పరిషత్‌లకూ పాకినట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్ జడ్పీలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాల్లో కొనసాగుతున్న విషయమై సీబీసీఐడీ జరుపుతున్న విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్‌లో 31మంది టైపిస్టులు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాల్లో కొనసాగుతున్నారనే ఫిర్యాదుతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారించింది. ఇప్పుడు సీబీసీఐడీ విచారిస్తోంది. 2002-2014 మధ్య కాలంలో జరిపిన నియామకాల్లో ఈ అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఉన్నత స్థాయి అధికారులు, రాజకీయ నాయకుల అండతో నకిలీ దందాను జిల్లా పరిషత్‌లో చక్రం తిప్పే నలుగురు ఉద్యోగులు నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీషు టైపింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ నిర్వహించే పరీక్షలు రాయకుండానే నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి 31 మంది టైపిస్టులుగా చేస్తున్నారని ఫిర్యాదు అందింది. వీళ్లంతా జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాల ద్వారా అటెండర్, జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులై ప్రమోషన్ పొందారు. వీరికి నకిలీ సర్టిఫికెట్లను జడ్పీలోనే పనిచేస్తున్న ఉద్యోగులు హైదరాబాద్ పాతబస్తీతో పాటు కర్నూలు నుంచి తెప్పించారు. మ్యాపింగ్ ద్వారా నకిలీ సర్టిఫికెట్‌లను రూపొందించారని సీఐడీకి ఆధారాలు అందాయి. సర్టిఫికెట్లు ఇప్పించేందుకు, పరిశీలన కోసం సాంకేతిక శాఖకు పంపకుండా ఉండేందుకు అధికారులకు, రాజకీయ ప్రతినిధులకు ఒక్కో అభ్యర్థి నుంచి రూ.2.5లక్షల వరకు వసూలు చేశారు. ఈదందాపై మూడేళ్ల క్రితమే విజిలెన్స్ విచారణ జరిపినా నివేదిక బయటకు రాకుండా రాజకీయ ఒత్తిళ్లు పని చేశాయి. సీబీసీఐడీ రంగంలోకి దిగడంతో బాగోతం బయటకు వస్తోంది.

నమ్మి మోసపోయాం

డబ్బులిస్తే సర్టిఫికెట్లు ఇప్పించి ప్రమోషన్ ఇప్పిస్తామంటే నమ్మి మోసపోయామని, తమను కాపాడాలంటూ ఉద్యోగులు అధికారులను కన్నీటితో వేడుకున్నారని సమాచారం. వారిని అప్రూవర్లుగా మార్చి దోషులను పట్టుకోవాలని సీఐడీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

యువత చేతుల్లోనే భవిత: ప్రొ.సాయన్న



కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 7: దేశ ఉజ్వల భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్.. ప్రొఫెసర్ ఆర్.సాయన్న పేర్కొన్నారు. గురువారం వరంగల్ అర్బన్ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో భారత ప్రభుత్వం, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కేయూ ఎన్‌ఎస్‌ఎస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడిన సాయన్న.. ప్రజాస్వామ్య పరిరక్షణ విధాన నిర్ణయాలలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం జాతీయ వైస్ చైర్మన్ ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ యూత్ పార్లమెంట్ ద్వారా యువతను సంక్షేమ పథకాలల్లో భాగస్వామ్యం కల్పించడంతో పాటు అనేక రుగ్మతలను తొలిగించవచ్చన్నారు. రాష్ట్ర కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. రాబోయే ఐదేళ్లలో భారత్.. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందన్నారు.

తల్లిదండ్రుల కలలు నెరవేర్చండి

▸▸ విద్యార్థులకు సీఎల్పీ నేత భట్టి సూచన


బాలికలతో మాట్లాడుతున్న భట్టి

కొణిజర్ల, ఫిబ్రవరి 7: 'బాగా చదువుకోండి. ఉన్నతశిఖరాలను అధిరోహించండి. తల్లిదండ్రుల కలలను నిజం చేయండి' అని సీఎల్పీ నేత, ఖమ్మం జిల్లా మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క విద్యార్థులకు సూచించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలోని మైనార్టీ గురుకుల ప్రతిభ పాఠశాలతో పాటు గిరిజన గురుకుల బాలికల, బాలుర ప్రతిభ పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి... విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పరీక్షించిన ఆయన... బోధన ఏ విధంగా అందుతుంది..? వసతుల కల్ప ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందుతున్న ఆరోగ్యసేవలు, హెల్త్‌కార్డుల సేవలు ఎలా ఉన్నాయనే దానిపై ఆరా తీశారు.

యువతి వివాహానికి కేటీఆర్ చేయూత

▸▸ రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేత

సిరిసిల్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): చిన్నప్పుడే తల్లిదండ్రులను పోగొట్టుకుని నానమ్మ వద్ద పెరిగిన యువతి వివాహానికి టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాసటగా నిలిచారు. ఆమె పెళ్లికి రూ.50 వేలు ఆర్థిక సాయం చేసి తన పెద్ద మనసు చాటుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లికి చెందిన మౌనిక తల్లిదండ్రులు ఆమె పదో సంవత్సరంలోనే చనిపోయారు. అనంతరం నానమ్మ రాజవ్వ వద్ద పెరిగింది. ఇటీవల పెళ్లి నిశ్చయమైంది. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న రాజవ్వ.. పెళ్లి ఖర్చుల కోసం వెతుకుతోంది. ఇదే సమయంలో సిరిసిల్ల పర్యటనకు కేటీఆర్ వచ్చారని ఆమెకు తెలిసింది. దీంతో వెంటనే ఆయనను కలిసి తన దీనస్థితిని వివరించింది. ఆమె పరిస్థితిని నాయకుల ద్వారా తెలుసుకున్న కేటీఆర్.. గురువారం జరిగిన మౌనిక వివాహానికి రూ.50 వేలను పార్టీ నాయకుల ద్వారా పంపించారు. పెళ్లి మండపంలో మౌనికకు నగదును అందజేశారు.

ప్రేమ వేధింపులు.. డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య


హర్షిత (ఫైల్)

కథలాపూర్, ఫిబ్రవరి 7: జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని దుంపెటకు చెందిన డిగ్రీ విద్యార్థిని తోట హర్షిత (18) ప్రేమ వేధింపులు భరించలేక గురువారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కథలాపూర్‌కు చెందిన ఓ యువకుడు ప్రేమించాలని హర్షితను వేధిస్తున్నాడు. దీంతో హర్షిత మనస్తాపం చెంది ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. హర్షిత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

మహాముత్తారం, ఫిబ్రవరి 7: అప్పుల బాధతో గురువారం ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం గాజరాంపల్లి చెందిన రైతు సతీశ్ (26) ఏటా పంట దిగుబడులు సరిగా రాక, అప్పుల పాలయ్యాడు. మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుప్టి గ్రామానికి చెందిన రైతు రాజేశ్వర్ యాదవ్ (35) పంటలు సాగు చేయగా భారీ వర్షాలతో పంట నష్టం జరిగింది. దీంతో అప్పులు తీర్చే మార్గం లేక ఉరేసుకున్నాడు.

ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ డీఈ

సిరిసిల్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పంచాయతీరాజ్ శాఖ డీఈ నాగిరెడ్డి మహేందర్‌రెడ్డి రూ.60 వేల లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారులకు చిక్కారు. తడగొండ గ్రామానికి చెందిన లచ్చయ్య గ్రామ పంచాయతీ భవన నిర్మాణ బిల్లుకోసం ఐదు మాసాలుగా లచ్చయ్య తిరుగుతున్నాడు. రూ.70 వేలు ఇవ్వాలని డీఈ డిమాండ్ చేయగా, అప్పటికే రూ.10వేలు ఇచ్చిన లచ్చయ్య చివరికి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. డబ్బులు తీసుకుంటుండగా మహేందర్‌రెడ్డిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, అరెస్ట్ చేశారు.

కదం తొక్కిన కర్షకులు

▸▸ ఎర్రజొన్నలు, పసుపును ప్రభుత్వమే కొనాలంటూ ధర్నా


మామిడిపల్లి చౌరస్తా వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఆర్మూర్/ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 7: ఎర్రజొన్నలు, పసుపును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కర్షకులు కదం తొక్కారు. రోడ్డుపై బైఠాయించారు. గురువారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. మామిడిపల్లి చౌరస్తా వద్ద బైఠాయించి, నినాదాలు చేశారు. ఆందోళన విరమించాలని పోలీసులు కోరగా, కలెక్టర్ వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేదిలేదని రైతులు స్పష్టం చేశారు. తమకు కచ్చితమైన హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. తాము కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు చెప్పారు. నిబంధనల మేరకు ఫౌండేషన్ విత్తనం ఇచ్చిన వారే కొనుగోలు చేయాల్సి ఉంటుందని, మెడలు వంచి వ్యాపారులచే కొనుగోలు చేయిస్తామని హామీ ఇచ్చారు. సాంగ్లీలో క్వింటాకు రూ.8వేల వరకు ధర లభిస్తే, నిజామాబాద్‌లో రూ.4వేల నుంచి 5వేలకు మించి లభించడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారులు రైతులను దగా చేస్తున్నారన్నారు. ఈ-నామ్ వల్ల రైతులకు ఏ మాత్రం ప్రయోజనం లభించడం లేదన్నారు. ఈనెల 11లోగా ప్రభుత్వం అనుకూల ప్రకటన చేయాలని, లేకుంటే 12న మహాధర్నా చేయాలని నిర్ణయించారు.

ఆర్డీవో కార్యాలయ సామగ్రి జప్తు


సామగ్రితో బాధిత రైతులు

▸▸ కలెక్టర్ జోక్యంతో వెనక్కు

కలెక్టరేట్, ఫిబ్రవరి 7: రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యం వహించినందుకు ఆర్డీవో కార్యాలయ సామగ్రి జప్తునకు కోర్టు ఆదేశించింది. సామగ్రిని స్వాధీనం చేసుకునేందుకు రైతులు వెళ్లడంతో గందరగోళం నెలకొన్న ఘటన వరంగల్ అర్బన్ జిల్లా ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం చేసుకుంది. 1990లో జఫర్‌గడ్ మండలం రఘునాథపల్లిలో చెక్‌డ్యాం నిర్మించడం కోసం గోపు వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, యాదవరెడ్డిలకు చెందిన 5.5 ఎకరాలను ప్రభుత్వం తీసుకుంది. దీనికి నష్టపరిహారం రూ. 27.81 లక్షలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. దీంతో రైతులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పలుమార్లు అధికారులకు సూచించినా వారు పట్టించుకోకపోవడంతో ఆర్డీవో కార్యాలయంలో ఉన్న సామగ్రిని జప్తు చేయాలని ఆదేశించింది. దీంతో గురువారం ఉదయం రైతులు ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని, అక్కడి కంప్యూటర్, ఫర్నిచర్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నించారు. ఆర్డీవో వెంకారెడ్డి పలుమార్లు రైతులకు నచ్చజెప్పినా వారు వినలేదు. కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ కల్పించుకుని వారంలో కొంత నష్టపరిహారం.. నెల రోజుల్లో మొత్తం నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో బాధితులు వెనక్కి తగ్గారు. సామగ్రిని ఆర్డీవో కార్యాలయంలో ఉన్న సిబ్బందికి అప్పగించి వెళ్ళిపోయారు.

శారదాపీఠంలో అష్టబంధన మహాకుంభాభిషేకం

▸▸ 10 నుంచి 14వ తేదీ వరకూ నిర్వహణ

▸▸ 14న యూపీ, తెలంగాణ సీఎంలు రాక

పెందుర్తి (విశాఖపట్నం), ఫిబ్రవరి 7: ప్రజా సంక్షేమం ఆకాంక్షిస్తూ ఈనెల 10వతేదీ నుంచి 14వ తేదీ వరకు అష్టబంధన మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్టు శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి తెలిపారు. అష్టాబంధన మహాకుంభాభిషేకం ప్రాశస్త్యం, నిర్వహణ విశేషాలను గురువారం ఆయన వివరించారు. దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఘనాపాఠి వేద పండితులు 150 మంది ఈనెల 10న గణపతి పూజతో ఈ మహా క్రతువు ప్రారంభిస్తారన్నారు. 12న షణ్ముఖ యాగం, సుబ్రహ్మణ్యస్వామి రథోత్సవం, శ్రీవల్లి కల్యాణం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 14న విశిష్ట అతిథులుగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్నట్టు పీఠాధిపతి తెలిపారు. అష్టబంధన మహాకుంభాభిషేక పత్రికను ఈ సందర్భంగా పీఠాధిపతి ఆవిష్కరించారు.


పత్రికను ఆవిష్కరిస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

గో రాజకీయం!

దేశ చరిత్రలోనే తొలిసారిగా కేంద్ర బడ్జెట్‌లో మోదీ ప్రభుత్వం గోవులకు 750కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని కేటాయించింది. గో సంరక్షణ, వృద్ధి నిమిత్తం 'రాష్ట్రీయ కామధేను ఆయోగ్' కూడా ఏర్పడింది. బడ్జెట్‌లో గోయల్ చేసిన ఈ ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదముద్ర వేయడంతో, ఆవుల రక్షణ, సంతానవృద్ధి సహా సమస్త అంశాలను పర్యవేక్షించేందుకు ఒక కమిషన్ ఏర్పడినట్టయింది. ఈ కమిషన్ ద్వారా దేశీజాతుల పశుసంపద అమితంగా వృద్ధి చెంది, చిన్న సన్నకారు రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ అంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కూడా గురువారం రాష్ట్ర బడ్జెట్‌లో గోశాలల నిర్మాణం, ఆధునికీకరణ నిమిత్తం 450కోట్లు కేటాయించింది. వారం క్రితమే యోగి ప్రభుత్వం తాత్కాలిక గోశాలల నిర్మాణం కోసం అధికమొత్తం కేటాయిస్తూ, ప్రజలమీద గో సంరక్షణ సెస్ సైతం విధించింది. నాలుగున్నరేళ్ళుగా బీజేపీ రాజకీయమంతా గోమాత చుట్టూ తిరుగుతున్నందున మోదీ, యోగి నిర్ణయాలు ఆశ్చర్యమేమీ కలిగించవు. కానీ, ఇటీవలి ఎన్నికల్లో బీజేపీని ఓడించి అధికారంలోకి వచ్చిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమాత్రం స్వతంత్రంగా వ్యవహరించకుండా బీజేపీ బాటలోనే నడవడం విశేషం.

మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో గోహత్యకు పాల్పడ్డారన్న ఆరోపణ ఎదుర్కొంటున్న ముగ్గురు ముస్లిం యువకులపై కమలనాథ్ ప్రభుత్వం జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) ప్రయోగించింది. ఈయనకు ముందు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వం గోహంతకులన్న ఆరోపణపై 22మందిని ఇదే చట్టం కింద నిర్బంధిస్తే, కమల్‌నాథ్ మరో ముగ్గురు మైనారిటీలను వారితో చేర్చారు. గో రక్షణకు తమ ప్రభుత్వం అమిత ప్రాధాన్యం ఇస్తుందనీ, ప్రతి పంచాయితీకి గోశాల ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో తాము చెప్పామని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి గుర్తుచేస్తున్నారు. కొత్త ప్రభుత్వం తన కంటూ ప్రత్యేకత లేకుండా చచ్చినట్టు తన దారికే వచ్చినందుకు బీజేపీ బహుశా సంతోషించవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి గట్టెక్కిన కమల్‌నాథ్ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఈ పనిచేశారన్నది వాస్తవం. ఆవుకు పవిత్రతో పాటు ఓట్లు కొల్లగొట్టే శక్తి కూడా ఉన్నదని కమల్‌నాథ్ నమ్మితే అభ్యంతరమేమీ లేదు కానీ, అనుమానితులపై ఆయన కూడా దేశభద్రతా చట్టాన్నే ప్రయోగించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. శాంతిభద్రతలకు, దేశభద్రతకు ముప్పుతెచ్చిపెట్టే వ్యక్తులపైన మాత్రమే ప్రయోగించాల్సిన ఈ చట్టాన్ని గత పాలకులు తమ గో రాజకీయాలకోసం దుర్వినియోగం చేస్తే, కమల్‌నాథ్ కూడా అదే చేస్తున్నారు. ఈ ముగ్గురు మైనారిటీ యువకుల వల్ల దేశభద్రతకు వచ్చిన ముప్పేమీ లేదు. వారిని అరెస్టు చేయకపోతే బజరంగ్ దళ్ ఇత్యాది సంస్థలు రంగంలోకి దిగి శాంతిభద్రతలను మంటగలిపే ప్రమాదం మాత్రం ఉన్నది. ఈ ముగ్గురి చర్యవల్ల వేరెవ్వరో రోడ్లమీదకొచ్చి నిప్పురాజేస్తారు కనుక వీరిపై ఎన్ఎస్ఎను ప్రయోగించారు. ఈ చట్టాన్ని ప్రయోగిస్తే దీర్ఘకాలం వీరు జైలుగోడలు దాటి బయటకు రారు. పాలకులు కోరుకున్నంత కాలం వారిని కటకటాల వెనుక ఉంచవచ్చు. ఇటీవల దేశప్రధానిని హత్య చేయడానికి కుట్రపన్నారన్న ఆరోపణలు ఎదుర్కొన్నవారిని కూడా ఈ చట్టం కింద కాక యుఎపిఎ కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని హత్యకు కుట్రపన్నడమన్నది కేవలం అక్రమం, చట్టవ్యతిరేకం మాత్రమే అయితే, ఆవును చంపడం మాత్రం దేశభద్రతకు, శాంతిభద్రతలకు ముప్పు తెచ్చిపెట్టే ఒక భయానక అంశంగా మారిపోయింది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం లగ్జరీ కార్లపై పన్ను విధించి గోశాలలు కట్టాలని నిర్ణయించుకుంది. రాజస్థాన్ ప్రభుత్వం సైతం ఇటువంటి ప్రణాళికలతో, గోపాలనాశాఖతో ఆవులపట్ల తన గౌరవాభిమానాలను చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నది. ఆవుల సంరక్షణ, దత్తతకు సంబంధించిన వివిధ పథకాలను ప్రకటిస్తున్నది. గోహంతకుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి కమల్‌నాథ్ దగ్గర శక్తిమంతమైన 'గోవధ నిషేధ చట్టం' ఉంది. తాను అధికారంలోకి రాకముందే ఏర్పడిన ఈ చట్టాన్ని బీజేపీ పలు సవరణలతో మరింత బలంగా తీర్చిదిద్దింది. ఆవును చంపితే ఏడేళ్ళ జైలు శిక్షతో పాటు, నిర్దోషినని నిరూపించుకోవాల్సిన బాధ్యత కూడా నిందితుడిమీదే ఉంటుంది. గో రక్షణకంటూ ఒక ప్రత్యేక చట్టం ఉన్న తరువాత కూడా కమల్‌నాథ్ ఎన్ఎస్ఏనే ఎంచుకోవడమంటే తాను గతపాలకులకు ధీటైన గోరక్షకుడినని రుజువు చేసుకోవడమే. ఆవులపట్ల కాంగ్రెస్‌కు పుట్టుకొచ్చిన ఈ అర్థంలేని కొత్త ప్రేమ దానికి ఓట్ల రాజకీయంలో ఏమాత్రం మేలు చేయకపోగా, బీజేపీ బాటలోనే నడుస్తున్నందుకు మరింత నష్టం చేసే ప్రమాదం ఉన్నది.

అశాంతి అంచున జాతి భవిత

ఈ దశాబ్దంలో, మరీ ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మన ఆర్థిక వ్యవస్థ ఎన్ని కొత్త ఉద్యోగాలను సృష్టించింది? ఇప్పటికే ఉన్న ఉద్యోగాలలో ఎన్నిటిని నష్టపోయింది? ఇవి వివాదాస్పద ప్రశ్నలు. ఈ అంశాలపై కొత్త గణాంకాలు ఉత్సాహకరంగా లేవు. 2018లో దేశ ఆర్థిక వ్యవస్థ 1.1 కోట్ల ఉద్యోగాలను కోల్పోయిందని, నిరుద్యోగిత రేటు 7.38 శాతానికి చేరిందని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' (సిఎమ్ఐఇ) సర్వే అంచనా వేసింది. అనధికారికంగా వెల్లడయిన నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్' (ఎన్ఎస్ఎస్ఓ) నివేదిక ఒకటి నిరుద్యోగిత రేటు 6.1 శాతమని పేర్కొంది. గత నాలుగు దశాబ్దాలలో దేశంలో నిరుద్యోగిత రేటు ఇంత అత్యధిక స్థాయిలో ఉండడం ఇదే మొదటిసారి. ఏమైనా ప్రగతిశీలంగా, స్ఫూర్తిదాయకంగా లేని ఆర్థిక వ్యవస్థ గణాంకాలను విడుదల చేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరాకరిస్తోంది. ఎందుకు నిరాకరిస్తోంది? మన ఆర్థిక వ్యవస్థ సజావుగా ఉందని, సమస్యేమీ లేదని ప్రభుత్వ సమర్థకులు వాదిస్తుండగా మిగతావారు ఆర్థికవ్యవస్థ వాస్తవాలు చాలా నిరుత్సాహకరంగా ఉండివుండవచ్చని విశ్వసిస్తున్నారు.

2018 సంవత్సరాంతంలో సిఎమ్ఐఇ సర్వే గణాంకాలు వెల్లడయినప్పుడు దేశ ఆర్థిక వ్యవహారాల నిశిత విశ్లేషకుడు అయిన నా మిత్రుడు ఒకరు ఇలా వాదించారు: '1.1 కోట్ల ఉద్యోగాల నష్టం నిజం కాకపోవచ్చును. వాస్తవంగా అంత పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు రద్దయివుంటే మన వీధుల్లో నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగసివుండేవి కావా?' నిజమే. నా మిత్రుని వాదన సబబైనదే. ఇంకా చాలా మంది నుంచి కూడా ఇలాంటి వాదనలనే విన్నాను. ఇటువంటి వాదనలు చేసిన వారందరూ మోదీ ప్రభుత్వ మద్దతుదారులు కారని నేను చెప్పి తీరాలి. అంతెందుకు, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సైతం ఏమన్నారో చూడండి: 'గత ఐదు సంవత్సరాలుగా దేశ ఆర్థిక వ్యవస్థ 12 శాతం వార్షిక వృద్ధిరేటుతో పెరిగిందనుకుందాం. 12 శాతం వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధిక వృద్ధిరేటు అవుతుంది. మరి మన ఆర్థిక వ్యవస్థ పురోగతి ఇంత ఘనంగా ఉన్నా కొత్త ఉద్యోగాల సృష్టికి దోహదం చేయనే లేదు. ఉద్యోగాల సృష్టికి దోహదం చేయని ఆర్థికాభివృద్ధి ఎలాంటి అభివృద్ధి? ఉద్యోగ కల్పన లేనప్పుడు సామాజిక అశాంతి తప్పక ప్రబలుతుంది. గత ఐదు సంవత్సరాలు శాంతి పూర్తిగా విలసిల్లిన కాలం. పెద్ద ఎత్తున సామాజిక అలజడి ఏదీ జరగలేదు'.

నిరుద్యోగం పెచ్చరిల్లుతున్నా సామాజిక అశాంతి ఎందుకు నెలకొనలేదు? వాస్తవంగా అది ఎక్కడ ఉన్నది? గత కొద్ది సంవత్సరాలుగా మనం వివిధ రకాల ఆందోళనా కార్యకలాపాలను చూస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో గో రక్షణ పేరిట చెలరేగిపోతున్న గోరక్షణ నిఘాకారులు, రాజకీయ మురాల స్వైర విహారం, రిజర్వేషన్లకై జాట్లు, పాటీదారులు, కాపులు, మరాఠాలు మొదలైన సామాజిక వర్గాల వారి ఉద్యమాలు, కనీస మద్దతు ధరలు మొదలైన మనుగడ అనివార్యతలకై రైతుల పోరాటాలు మొదలైనవి. ఈ ఆందోళనకర కార్యకలాపాలలో పాల్గొంటున్న వారిలో అత్యధికులు పనీ పాటూ చేయగల వయస్సులో ఉన్నవారు కావడం గమనార్హం. వీరందరూ తమకు ఉద్యోగాలు ఇవ్వాలని నేరుగా డిమాండ్ చేయడం లేదు. కొంత మంది మాత్రమే ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో పరోక్షంగా ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ ఆందోళనకారుల్లో అత్యధికులు రోజులు, వారాల తరబడి నిరసన ప్రదర్శనలలో పాల్గొనడం గమనార్హమైన విషయం. ఇంతమంది ఇన్ని రోజుల పాటు ఉద్యమాలలో పాల్గొంటున్నారంటే వారు తప్పకుండా నిరుద్యోగులు లేదా పాక్షిక నిరుద్యోగులు అయివుండాలి. ఏదైనా ఉద్యోగం లేదా ఉపాధి ఉన్నట్టయితే పనీపాటూ చేయగల వయస్సులో వున్నవారు ఇలా రోజుల తరబడి ఉద్యమాలలో పాల్గొనడం ఎలా సాధ్యమవుతుంది?

సరే, 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇటువంటి నిరసన ఉద్యమాలు, ఆందోళనలు బాగా ముమ్మరమయ్యాయా? ఇది పూర్తిగా ఒక రాజకీయ ప్రశ్న అనేది స్పష్టం. సమాధానాలు సహజంగానే పక్షపాత వైఖరితో ఉంటాయి. అందునా ఇది సార్వత్రిక ఎన్నికల సంవత్సరం. కనుక ఆ ప్రశ్నలోని నిజానిజాలను సమగ్ర బహిరంగ చర్చ ద్వారానే నిగ్గు తేల్చాల్సివున్నది. రాజకీయ విశ్వాసాలు ఏవైనప్పటికీ వివేచనా పరుడైన ఏ వ్యక్తికూడా, పనీ పాటూ చేయగల వయస్సులో ఉన్న లక్షలాది ప్రజలు అలా సామాజిక నిరసనోద్యమాలలో పాల్గొనడం జాతి శ్రేయస్సుకు హానికరం కాదని వాదించడు. వాదించలేడు. అటువంటి ఆందోళనల్లో



నిరంతర వ్యవసాయ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి, జనాభా సంబంధ విపత్తును నివారించడానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను సృష్టించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అదే సమయంలో ప్రజలను మరిన్ని ఇబ్బందులకు గురిచేయని ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించాలి; ప్రాంతీయ వాదాలకు ప్రాధాన్యమివ్వకూడదు; మొదట స్థానికులకే అన్న వైఖరిని నిరుత్సాహపరచాలి; సమస్యల పరిష్కారానికి అన్ని ప్రజాస్వామిక మార్గాలను ఉపయోగించుకోవాలి. మరి మన రాజకీయవేత్తలు తమ ఈ విధ్యుక్త ధర్మాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారా?

పాల్గొంటున్న వారిలో పలువురికి మంచి ఉద్యోగం, లాభకరమైన ఉపాధి ఉన్నట్టయితే ఆ ఉద్యమాల, నిరసనల తీవ్రత చాలా తక్కువగా ఉంటుందని, అవి పదేపదే జరిగే అవకాశం కూడా ఉండబోదనే వాదనతో హేతుబద్ధంగా ఆలోచించేవారందరూ తప్పక ఏకీభవిస్తారు. చెప్పవచ్చినదేమిటంటే పాక్షిక నిరుద్యోగులే కారకులు కాకపోయినప్పటికీ మన సమాజంలో సామాజిక అలజడి ఉన్నది. ఆ అవాంఛనీయ పరిస్థితి అసలే లేదని ఏమాత్రం చెప్పలేము. అదృష్టవశాత్తు ఆ అలజడి ప్రభుత్వాన్ని నిర్దిష్ట రాజకీయ, ఆర్థిక డిమాండ్లు చేయడానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఆ డిమాండ్లు నెరవేరకపోయినా అది తీవ్రమవడం లేదు. ప్రజాస్వామ్య లక్ష్మణ రేఖను ఉల్లంఘించి, రాజ్య వ్యవస్థ అధికారాన్నే సవాల్ చేసే ప్రమాదకర ధోరణిగా ఆ సామాజిక అశాంతి పరిణమించడం లేదు.

ఉద్యోగాలు లేకపోవడం, సామాజిక అశాంతి మధ్య సంబంధం సూటిగా ఉండదని బ్రిటిష్ సామాజిక శాస్త్రవేత్త క్రిస్టోఫర్ క్రేమెర్ అంటున్నారు. అంతే కాదు, ఆ రెండు సామాజిక పరిణామాల మధ్య ఉండే లేదా ఉండగల సంబంధం ఖచ్చితమైనది కూడా కాదని ఆయన అభిప్రాయపడుతున్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: 'పెచ్చరిల్లిన నిరుద్యోగం, అధికమైన పాక్షిక నిరుద్యోగం లేదా అల్ప ఉత్పత్తిని మాత్రమే సాధ్యం చేస్తున్న ఉద్యోగితకు, సామాజిక హింసాకాండ ప్రబలడానికి, యుద్ధం ప్రజ్వరిల్లడానికి మధ్య పటిష్ఠ స్వతసిద్ధ సంబంధమున్నదనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఈ వాదన నిదర్శనపూర్వకమైనది కాదు. సామాజిక శాస్త్ర అధ్యయనాలలో నిర్ధారితమైన వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడమే మంచిది'. మరింత స్పష్టంగా చెప్పాలంటే సమాజంలో అత్యధికులకు ఉద్యోగాలు లేని పరిస్థితి దానికదే విధిగా హింసాకాండకు దారితీయదు. నిరుద్యోగం సామాజిక అశాంతికి కారణమవుతుందనేది పూర్తి నిజం కాదు. మరికొంతమంది యూరోపియన్ సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయాలను కూడా మనం పరిశీలించవలసి వున్నది. ఒక సమాజంలో 15 నుంచి 29 సంవత్సరాల వయస్సులోపు యువజనులు, ఆ సమాజ జనాభాలో 30 శాతం కంటే అధికంగా ఉంటే ఆ సమాజంలో హింసాకాండ ప్రజ్వరిల్లే అవకాశం అధికంగా ఉంటుందని స్వీడిష్ సమాజ శాస్త్రవేత్త గున్నార్ హెయిన్సోహన్ అన్నారు. నిరుద్యోగం పెరుగుతున్న కొద్దీ హింసాకాండ తీవ్రత కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 21వ శతాబ్ది ప్రథమార్థంలో సాయుధ ఘర్షణలు తీవ్ర స్థాయిలో చోటుచేసుకోగల ప్రమాదం అధికంగా ఉన్న దేశాలలో భారత్ ఒకటని నార్వేజియన్ సామాజిక శాస్త్రవేత్త హెన్రిక్ ఉర్డాల్ 'డెమోగ్రాఫిక్ ఎనాలిసిస్' అనే తన పరిశోధనా గ్రంథంలో పేర్కొన్నారు.

ఈ ఇరువురు స్కాండినేవియన్ సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరించినట్టు సంభావ్య హింసాత్మక పరిణామాల ప్రమాదాన్ని అర్థం చేసుకున్నామా? ఇది, ప్రజలు ఎందుకు అలజడి చేస్తారనే విషయమై మన అవగాహన మేరకు ఆధారపడివున్నది. ప్రజలు తమ హక్కుగా భావించిన దానికి, తమ వాస్తవ పరిస్థితికి మధ్య ఉన్న అంతరం పట్ల అమిత అసంతృప్తికి లోనయినప్పుడు తీవ్ర అశాంతికి లోనవుతారని, హింసాత్మకంగా ప్రవర్తించడానికి సైతం వారు వెనుదీయరని టెడ్ గర్ర్ అనే సామాజిక శాస్త్రవేత్త తన సుప్రసిద్ధ అధ్యయనం 'వై మెన్ రెబెల్'లో అభిప్రాయపడ్డారు.

వ్యక్తుల ఆశలకు, సమాజ వాస్తవాలకు మధ్య అంతరం రాజకీయవేత్తల ప్రభావంలో మరింతగా పెరిగిపోయే అవకాశం ఎంతైనా వున్నది. వివిధ కారణాల వల్ల వ్యక్తులలో గూడుకట్టుకున్న అసంతృప్తిని వ్యక్తం చేసేందుకు తగు సామాజికఆర్థిక, రాజకీయ మార్గాలు లేకపోతే అనివార్యంగా నిరసనలు ప్రజ్వరిల్లుతాయి.

సామాజిక అసంతృప్తి రాజకీయ అస్థిరతకు ఎలా దారితీస్తుందో అమెరికన్ రాజనీతి శాస్త్రవేత్త శామ్యూల్ హంటింగ్టన్ తమ 'పొలిటికల్ ఆర్డర్ ఇన్ ఛేంజింగ్ సొసైటీస్'లో వివరించారు. ఆర్థికాభివృద్ధి, సామాజికంగా ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశాలు, రాజకీయ వ్యవస్థలు సామాజిక సమీకరణకు అనుగుణంగా ఉన్నప్పుడు సమాజంలో అశాంతి పరిస్థితులను అదుపులో ఉంచవచ్చని హంటింగ్టన్ అభిప్రాయపడ్డారు. దీన్ని బట్టి భారతీయ ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగాల సృష్టి అవసరాలకు అనుగుణంగా లేకపోయినప్పటికీ సామాజిక అలజడి ఎందుకులేదో అర్థం చేసుకోవచ్చు. మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోంది, దేశ సిరిసంపదలు విస్తరిస్తున్నాయి; మెరుగైన జీవన స్థితిగతుల కోసం బౌద్ధిక శ్రమ చేసేవారితో పాటు భౌతిక శ్రమచేసే వారు కూడా మంచి అవకాశాలను వెతుక్కుంటూ వలసపోతున్నారు; అలా వలస పోతున్నవారెవ్వరూ ప్రజాస్వామిక ప్రక్రియల నుంచి మినహాయింపబడక పోవడం మొదలైనవి వర్తమాన భారతదేశంలో ప్రస్తుత దశలో సామాజిక అలజడి లేకపోవడానికి కారణాలుగా చెప్పవచ్చు. మరింత స్పష్టంగా చెప్పాలంటే సామాజిక అశాంతి పెద్ద ఎత్తున సంభవించేందుకు గల అవకాశాలను ఆర్థికాభివృద్ధి, వలసలు, ప్రజాస్వామ్యం పరిమితం చేస్తున్నాయి.

నిరుద్యోగ భారతంలో సామాజిక అలజడి లేకపోవడం పట్ల సంతృప్తిగా ఉండిపోవడం ఎంతమాత్రం తగదు. ఎందుకని? నిరంతర వ్యవసాయ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి, జనాభా సంబంధ విపత్తును నివారించడానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను సృష్టించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అదే సమయంలో ప్రజలను మరిన్ని ఇబ్బందులకు గురిచేయని ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించాలి; ప్రాంతీయ వాదాలకు ప్రాధాన్యమివ్వకూడదు; మొదట స్థానికులకే అన్న వైఖరిని నిరుత్సాహపరచాలి; సమస్యల పరిష్కారానికి అన్ని ప్రజాస్వామిక మార్గాలను ఉపయోగించుకోవాలి. మరి మన రాజకీయవేత్తలు తమ ఈ విధ్యుక్త ధర్మాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారా?

■ నితిన్ పాయ్
తక్షశిల ఇన్‌స్టిట్యూషన్ (బెంగళూరు) డైరెక్టర్

(ది ప్రింట్)

సిబిఐ ఫెడరల్ సమస్యగా మారిందా?

జోస్యం చెప్పే బల్లే కుడితిలో పడ్డట్లయింది ప్రస్తుతం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పరిస్థితి. తాము సమన్లు ఇస్తే పోలీసు వారే ఖాతరు చేయటం లేదు. నిందితులను అట్టహాసంగా అరెస్టు చేసి ఎలక్ట్రానిక్ మీడియా వారి ముందు దర్పంగా నడిచే సిబిఐ అధికారులే పోలీసు వ్యాన్లలోకి ఎక్కాల్సిన పరిస్థితి ఎవరూ ఊహించలేదు. అతి జటిలమైన వెస్ట్ బెంగాల్ సమస్యను సుప్రీంకోర్టు ప్రస్తుతానికి సున్నితంగా పరిష్కరించటం శుభ పరిణామం.

అంతర్గత పోరు సిబిఐ పనితనం వన్నె తగ్గించింది. ప్రజల్లో వ్యవస్థను పలచన చేసింది. కోల్‌కతా పరిణామాలపై సుప్రీం కోర్టు స్పందించిన విధంగా, కేంద్ర ప్రభుత్వం సిబిఐలో ఏర్పడిన సమస్యను సున్నితంగా పరిష్కరించినట్లయితే కేంద్ర ప్రభుత్వ విలువ పెరగటమే గాకుండా, సిబిఐ అస్తిత్వానికి అంత బాహాటమైన మచ్చ ఏర్పడకుండా వుండేది. పక్షపాత ధోరణి ఎవరికీ పనికిరాదు. మీదు మిక్కిలి ప్రభుత్వాలకు అసలే వుండగూడదు!

బెంగాల్ ఘటనల మరుసటి రోజు లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం తరఫున మాట్లాడిన హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ సమస్య సిబిఐకి, రాజీవ్ కుమార్‌కు ఏర్పడిన సమస్యగా చెప్పి, సుప్రీం కోర్టు తీర్పును పరిష్కారంగా భావిద్దాం అన్నట్లయితే, కేంద్రం పెద్ద మనిషి తరహాలో బయట పడేది. శాంతి భద్రతల సమస్యగా చిత్రీకరించి, గవర్నర్ దగ్గర్నుంచి రిపోర్టు అడిగాం అనటం ద్వారా రాష్ట్రపతి పాలనకు సిద్ధపడిందా కేంద్రం అన్న అనవసరపు సందేహాలకు బిజెపీ నాయకులు దారి చూపటంతో రాజకీయం రణరంగంగా మారింది. కేంద్ర హోం సెక్రటరీ లాంటి అత్యున్నత అధికారిని రాష్ట్రానికి పంపి రాష్ట్ర అధికారులతో సంప్రదింపులు జరిపినట్లయితే సమస్యకు సామరస్య పరిష్కారం కేంద్రం యివ్వటానికి ప్రయత్నించింది అన్న భావన చాలా మందికి ఏర్పడి వుండేది. అన్ని పార్టీలకు చెందిన ప్రస్తుత నాయకులు విజ్ఞతతో వ్యవహరించే స్టేట్స్‌మెన్‌గా ఎదగలేకపోవటం విచారించదగ్గ విషయం. పోలీసులకు సంబంధించిన వ్యవహారాల్లో కానీ, ప్రోటోకాల్‌కు సంబంధించిన వ్యవహారాల్లో కానీ అప్పటి నాయకులు అధికారంలో వున్నప్పుడు ఏ విధంగా మార్గదర్శకంగా వుండేవారో యిక్కడ చెప్పటం అప్రస్తుతం కాదు. సెన్సేషనల్‌గా మారిన ఒక డబుల్ మర్డర్ కేసులో అప్పట్లో అధికారంలో వున్న వెంగళరావు సంబంధిత పోలీసు అధికారితో నిందితులను అనవసరంగా కేసులో ఇరికించారేమో అన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. అందుకు ఆ అధికారి అప్పటిదాకా సేకరించిన సాక్ష్యాలను బహిర్గత పరిచారు. దీంతో ముఖ్యమంత్రి మరో మాట చెప్పకుండా నిందితులందర్నీ ఆ పోలీసు అధికారి ముందు ప్రవేశపెట్టే విధంగా చొరవ తీసుకున్నారు.



ప్రజాస్వామ్యంలో ప్రజలు రాజకీయంగా యిచ్చే అధికారం వారి సమస్యలను తీర్చటానికి, అభివృద్ధిని సాధించటానికి! ప్రభుత్వాల స్థాయిని గ్రామాల్లోని ఫ్యాక్షన్ స్థాయికి తీసుకొని రాకుండా వుంటే ప్రజలు సంతోషిస్తారు. అంతేగాని కోర్టుల్లోనే, ఫ్యాక్షనిస్టుల మాదిరి సమస్యలను పరిష్కరించుకుంటామంటే ప్రజలు కీలెరిగి వాత పెడ్తారు. ఆ విజ్ఞత వారికి వుంది.

అదే విధంగా కేంద్ర, రాష్ట్ర రాజకీయాలు అతి సున్నితంగా మారిన దశలో, ఎన్.టి.ఆర్ ఎలక్షన్ల రీత్యా ప్రచార సభల్లో పాల్గొంటున్న సమయంలో అప్పటి ప్రధాన మంత్రి రాష్ట్రానికి అధికార పర్యటన కోసం వస్తున్నట్లుగా సమాచారం వచ్చింది. ఎన్.టి.ఆర్ చుట్టూ వున్న నాయకులు ప్రధానిని రిసీవ్ చేసుకోటానికి ప్రచార సభ మానుకొని పోవాల్సిన అవసరం లేదని సలహా ఇవ్వగానే, దగ్గర్లో వున్న ఇంటలిజెన్సు ఆఫీసర్‌ను 'ప్రోటోకాల్ ఏమని చెప్తున్నది బ్రదర్' అని అడిగారు. 'ప్రధాని అధికార పర్యటనకు వస్తున్నప్పుడు సి.ఎం వెళ్ళి రిసీవ్ చేసుకోవాలి సార్' అని చెప్పగానే, 'అలాగే మనం వెళ్తున్నాం. ఏర్పాట్లు చేయమనండి' అని చెప్పటంలోని ఔచిత్యాన్ని గమనించక తప్పదు.

ఈ మొత్తం ఉదంతంలో నేర్చుకోవాల్సిన గుణపాఠాలు కొన్ని వున్నాయి. సిబిఐ రాత్రికి రాత్రే వచ్చి ఒక ఉన్నత పోలీసు అధికారిని (సి.పి. రాజీవ్ కుమార్) ప్రశ్నించాల్సిన అగత్యం (ఎన్నో ఏళ్ళ నుంచి దర్యాప్తులో వున్న శారదా చిట్ కేసు) వుందా? మరుసటి రోజు సిబిఐ కొత్త డైరెక్టర్ చార్జి తీసుకుంటున్న పరిస్థితుల్లో అంతటి తక్షణ కర్తవ్యం అవసరమా? కొత్త డైరెక్టర్‌తో సంప్రదించి తదుపరి చర్యలు తీసుకోవచ్చన్న కనీసపు ఆలోచన నిర్ణయం తీసుకున్న వారికి తట్టలేదా? రాజీవ్ కుమార్ 'సిట్' అధిపతిగా సిబిఐ ఈ కేసును తీసుకోక పూర్వం, దర్యాప్తు చేస్తున్న అధికారి కాబట్టి ఆ మాత్రపు గౌరవానికి అతడు అర్హుడు కాడా? నిజంగా సాక్షాలు తారుమారు చేసే వాడిగా అతన్ని భావిస్తే – ఇన్ని రోజులు సిబిఐ ఏం చేస్తున్నట్లు? రాజీవ్ కుమార్ అలసత్వం, క్రిమినల్ తత్వం, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి సిబిఐ తీసుకొనివచ్చి సహకారం కోరిందా? ఇన్ని సందేహాలు రావటం వల్లనే, ఈ ఉదంతంలో రాజకీయాలు చోటు చేసుకున్నాయన్న అనుమానం చాలా మందికి వచ్చింది. సిబిఐ అధికారులను అరెస్టు చేసే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టటం సరియైనది కాదు. నిజానికి రాష్ట్ర డిజిపి జోక్యం చేసుకొని పరిస్థితిని సర్దుబాటు చేసే చొరవ ఎందుకు తీసుకోలేదో అర్థం కావటం లేదు. రాజకీయం వేరు. అధికారిక చర్యల తీరు తెన్నులు వేరు. రాష్ట్ర పోలీసు శాఖ అధిపతిగా డిజిపి, పరిపాలనాధిపతిగా చీఫ్ సెక్రటరీ ఈ విషయంలో ముఖ్యమంత్రికి సలహా తగు రీతిలో యిచ్చి పరిపాలనా పరంగా మరో రకమైన నిర్ణయం తీసుకొంటే ఎంతో బాగుండేది. కచ్చితంగా రాజీవ్ కుమార్ సిబిఐ ముందు హాజరు అవుతారు కానీ అరెస్టు లాంటి చర్యలు తలపెట్టగూడదు అనే దిద్దుబాటు చర్యకు వారిద్దరు పూనుకున్నట్లయితే ఈ సమస్యలో సుప్రీం జోక్యం అవసరమే వుండేది కాదు. అవసరమనుకుంటే ధర్నా మార్గం ముఖ్యమంత్రికి ఎలాగూ వుండనే వుంది. ఆమె రాజకీయం ఆ పరిస్థితుల్లో మరింత పదునుగా వుండేది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల మధ్య గూడా నాగార్జున సాగర్ నీటి విషయంలో సమస్య తెగేంత వరకూ వెళ్ళింది కానీ, విజ్ఞులయిన ముఖ్యమంత్రులవటం వల్ల సమస్యను అంత దూరం తీసుకొని వెళ్ళలేదు. అధికారం అనేది బెదిరించటానికి కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు రాజకీయంగా యిచ్చే అధికారం వారి సమస్యలను తీర్చటానికి, అభివృద్ధిని సాధించటానికి! ప్రభుత్వాల స్థాయిని గ్రామాల్లోని ఫ్యాక్షన్ స్థాయికి తీసుకొని రాకుండా వుంటే ప్రజలు సంతోషిస్తారు. అంతేగాని కోర్టుల్లోనే, ఫ్యాక్షనిస్టుల మాదిరి సమస్యలను పరిష్కరించుకుంటామంటే ప్రజలు కీలెరిగి వాత పెడ్తారు. ఆ విజ్ఞత వారికి వుంది.

■ రావులపాటి సీతారాంరావు

కరపత్రం


నల్లగొండలో విరసం సాహిత్య పాఠశాల

మానవ జాతి చరిత్ర అభివృద్ధి క్రమాన్ని వివరించేందుకు చారిత్రక భౌతికవాదమే శాస్త్రీయమైన సిద్ధాంతం. మార్క్సిజం యూరప్ సమాజాలను మాత్రమే వివరిస్తుందనే వాళ్లు మన దగ్గర ఉన్నారు. అది విదేశీయమనే సంఘ్ పరివార్‌కూ వీళ్లకూ పెద్ద తేడా లేదు. చారిత్రక భౌతికవాదం మానవ జాతిచరిత్రను వివరించే స్థూల సిద్ధాంతం మాత్రమే కాదు. అన్ని సమాజాలను వాటిదైన ప్రత్యేకతల్లోంచి, విదేశీయ వికాస క్రమాల్లోంచి వివరించగల సిద్ధాంతం. చరిత్రలో భాగమైన వర్గాన్నే కాదు, మిగతా అన్ని సామాజిక విషయాలను వివరించగల సిద్ధాంతం. అయితే ఇక్కడ ఉన్న కుల వ్యవస్థను నిర్దిష్టంగా అర్థం చేసుకొని, దాని నిర్మూలనకు దేశీ కార్యాచరణకు ప్రయత్నించిన పూలే, అంబేద్కర్ ఆలోచనల్లోని శాస్త్రీయ అంశాలను వర్గపోరాటంలో విస్మరించలేం. మార్క్స్ ద్విశత జయంతి సందర్భంగా మార్క్సిజం లెనినిజం మావోయిజంలోని శాస్త్రీయతను ఈ కోణంలో మార్క్సిస్టులు మళ్లీ మళ్లీ రుజువు చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా దేశీ సాహిత్య, సామాజిక చరిత్రల అధ్యయనం కోసమే ఈ పాఠశాల. నల్లగొండ రామగిరి రోడ్‌లోని ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 9, 10 తేదీలలో 'విరసం సాహిత్య పాఠశాల' జరుగుతుంది. తొలి రోజు ప్రారంభ సమావేశంలో కీనోట్ ప్రసంగాన్ని పాణి వెలువరిస్తారు. మధ్యాహ్నం సమావేశంలో 'భీమాకోరేగావ్ – బ్రాహ్మణీయ వ్యతిరేక పోరాట ప్రతీక' అంశంపై వరలక్ష్మి ప్రసంగిస్తారు. రెండవ రోజు ఉదయం సమావేశంలో 'దేశీయ సాహిత్య చరిత్ర– మార్క్సిస్టు దృక్పథం' అంశంపై కాశీం; 'వర్తమాన సామాజిక ఆవరణలో విప్లవ సాహిత్యం' అంశంపై అరసవెల్లి కృష్ణ ప్రసంగిస్తారు. 'అంటరాని ప్రేమలు – పితృస్వామ్య భావజాలం' అంశంపై జగన్ ప్రసంగిస్తారు.

– విరసం

కాపీలు, కపటాలు

■ తెలకపల్లి రవి



గమనం

కేంద్రం లోనూ, ఆంధ్ర ప్రదేశ్ లోనూ ఓటాన్ అకౌంట్ అనే ఓట్ల బడ్జెట్లు వచ్చేశాయి. ఎన్నికల ప్రకటన కొద్ది రోజుల్లోనే వుంది గనక ఈ స్వల్పవ్యవధిలో అద్భుతాలేవో ఆశించేంత అమాయకత్వంలో ప్రజలు లేరు. 'అందరికీ అన్నీ తెలుసు, అదే మన అజ్ఞానం' అని శ్రీశ్రీ అన్నట్టు ఎవరికి ఎంత తెలిసినా ఆశ చెడ్డదని అధినేతలకు మరింత బాగా తెలుసు. కనుకనే ఆఖరి ఘట్టంలోనూ ఆశలపల్లకీలు చూపిస్తుంటారు. ప్రతిపక్షీయులూ తమవంతు ఆర్భాటం చేస్తుంటారు. 2009లో వైఎస్‌ఆర్ మా వాగ్దానాలను కాపీ కొట్టాడని టిడిపి దాడి చేసింది. టిఆర్‌ఎస్ మా పథకాలు కాపీ కొట్టిందని తెలంగాణలో కాంగ్రెస్ చెప్పడం విన్నాం. మోదీ సర్కారు మా వాగ్దానాలు అనుకరించిందని రాహుల్‌గాంధీ గొప్పలు పోయారు. ఇప్పుడు మా నవరత్నాలు చంద్రబాబు సర్కారు దొంగిలించిందని వైసీపీ అధినేత జగన్ ఆరోపిస్తున్నారు. ఆరోపణతో ఆగక మరింత మెరుగు పెట్టే ప్రయత్నంలో రెండు వేలకు పెంచుతామన్న పెన్షన్‌ను మూడు వేలుగా చేస్తానంటున్నారు. ముందే పెంపుదల ప్రకటించిన చంద్రబాబు ప్రభుత్వం నాలుగైదు రోజుల్లో లక్షల మందికి పెన్షన్ ఇచ్చేశామని ప్రకటించింది. తాత్కాలిక బడ్జెట్‌లో నిరుద్యోగ భృతిని కూడా రెట్టింపు చేస్తున్నట్టు ప్రకటించి అయిదో వంతు నిధులు చూపించింది. పల్లెలు పట్టణాలలో రాజకీయ పార్టీలకు కేంద్ర బిందువులుగా మారిన డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ అంటూ మరికొన్ని నిధులు చూపించింది. ఆత్మహత్యలు ఆర్థిక సుడిగుండాలలో చిక్కిన రైతులకు అన్నదాతా సుఖీభవ పేరిట మరో పథకం తీసుకొచ్చి విధి విధానాలు తర్వాత చెబుతానన్నది. కేంద్రంలోనూ పీయూష్ గోయెల్ ప్రవేశపెట్టిన తాత్కాలిక పద్దులో రైతులకు ఏడాదికి ఆరువేలు అదీ మూడు విడతలుగా ఇస్తామన్నారు. దానికి ముందు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ కనీస ఆదాయ హామీ (మినిమం ఇన్‌కం గ్యారంటీ) అమలు చేస్తామని చెబితే బిజెపి అంతకు ముందే తాము ప్రస్తావించిన సార్వత్రిక కనీస ఆదాయం (యూనివర్సల్ బేసిక్ ఇన్‌కం) గురించి ప్రచారంలో పెట్టింది.

2009 ఎన్నికల్లోనూ నగదు బదిలీ పథకం గురించి ఏపీలో టిడిపి, కేంద్రంలో కాంగ్రెస్ కూడా మాట్లాడిన సందర్భాలున్నాయి. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు ఫార్ములాలే. ప్రజలకు సబ్సిడీలు చౌక ధరలకు సరఫరాలు, వ్యవసాయానికి తోడ్పాటు, ప్రభుత్వ విద్య వైద్యం రవాణా మార్కెటింగ్ వంటివన్నీ ఎత్తిపారేసి ఇంత సొమ్ము చేతిలో పెట్టాలన్నది ఇక్కడ ఆలోచన. ఈ వాదనకు మద్దతుగా ప్రపంచ బ్యాంకు మేధావులు అనేక తర్కాలు తీసుకొచ్చారు గాని పేదలకు పరిమితంగా షరతులతో నగదు ఇవ్వడం కన్నా ప్రభుత్వ సంస్థాగత సహాయం ఎక్కువ లాభమని అనుభవం చెబుతున్నది. నగదు బదిలీ జరుగుతున్న ఒకటి రెండు దేశాల్లోనూ అనుభవాలు ప్రోత్సాహకరంగా లేవు. అయినా సరే సబ్సిడీలు సహాయాల భారం వదిలించాలని, ప్రభుత్వ సంస్థలకు మూతవేసి ప్రైవేటు మార్కెట్‌కు సర్వం అప్పగించాలని వువ్విళ్లూరే ప్రపంచ బ్యాంకు ఆలోచనలు మారింది లేదు. పైగా ప్రైవేటు రంగం పెరిగిపోయింది గనక ఉద్యోగాలు కల్పించడం సాధ్యమే కాదని వీరు సమర్థించుకుంటున్నారు. ఏతావాతా తారకమంత్రం ఏమిటంటే నగదు బదిలీ (డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ – డిఎంటి). ఈ రకరకాల రాగాల సారం అదే. ఒకటిరెండు దేశాల్లో మాత్రమే జయప్రదమైన ఈ పథకం అనేక చోట్ల విఫలమైంది. ఆలోచనల్లోనే ఆగిపోయింది. కాని ఈ దేశంలో పేదల అవసరాలు ఆశలను అవకాశంగా తీసుకుని అధికార వర్గాలు ఎరలు వేస్తూనే వుంటాయి. యుపిఎ – 1 హయాంలో వామపక్షాల ఒత్తిడి ఫలితంగా తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి పథకం బకాయిలే వేల కోట్లు పడి వుంది. నిరుద్యోగం ఆకాశమంటుతుంటే నియామకాలు నిల్చిపోతున్నాయి. ప్రపంచంలోనే సగం యువశక్తిని కలిగి వున్న ఈ దేశంలో ఉత్పత్తి ఉపాధి భూమి పంపిణీ వంటివి లేకుండా నగదు ఇచ్చినంత మాత్రాన జీవితాలు మారవని చెప్పడం అవసరం. అయితే కుబేర కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్నారు గనక పేదలకు ఏ విధమైన సహాయం అందినా మంచిదేనని మనం స్వాగతిస్తుంటాం.



నమూనాలు ఒకటి గనకనే ఒకరినొకరు సులభంగా కాపీ కొట్టగలుగుతున్నారు. అయితే ఓటరు మహాశయులు మాత్రం అసలుకూ నకిలీకి తేడా చూడగలుగుతారు. విభిన్న విధానాలతో కూడిన వినూత్న శక్తులను కూడా ఆహ్వానిస్తారని ఎన్నో సార్లు రుజువైంది. ఎటూ కాంగ్రెస్ తికమక, బిజెపి తిరస్కరణ తథ్యమని కొత్తగా చెప్పనవసరం లేదు. టిడిపి, వైసీపీ, మధ్యలో జనసేన – లెఫ్ట్ కూటమి సవాలు కారణంగా జరిగే త్రిముఖ పోటీ ఏపీ రాజకీయాలలో కొత్త మలుపు అవుతుంది.

ఆ మౌలిక సమస్యలు పక్కన పెట్టి మళ్లీ ప్రస్తుతానికి వస్తే– ఏపీ తాజా తాత్కాలిక బడ్జెట్ రెండు మూడు మాసాలకే గనక పెద్దగా చర్చించే అవసరం లేదు. అందులో కొత్త పథకాలు పాత వాటి పెంపుదలలు కూడా పాక్షిక కేటాయింపులే వున్నాయి. తాత్కాలికం గనక అలా చేశామనే సమాధానం వుండనే వుంది. కేంద్రం నుంచి ఇప్పటి వరకూ రాలేదని అంటూనే రాబోయే గ్రాంట్లను తరలింపులను ఆ పైన అప్పులనూ అధికంగా చూపి పథకాలను అమలు చేస్తామన్నారు. అప్పుల మధ్య కూడా అభివృద్ధి రేటుకు ఆనందించమన్నారు. సహజంగానే ప్రతిపక్షాలు ఈ బడ్జెట్‌పై పెదవి విరవడమే గాక విరుచుకుపడ్డాయి కూడా. అయితే వాటన్నిటిలో వైసీపీది వింత పోకడ. బడ్జెట్ లోపభూయిష్టమంటూనే తాము చెప్పిన వాటిని కాపీ కొట్టారని వారంటారు. ఎందుకంటే 'నవరత్నాలు' ఇచ్చే మొత్తాలు చెబుతున్నాయే గాని తెచ్చే మొత్తాలు, వచ్చే అవకాశాలు చెప్పడం లేదు. టిడిపికి భిన్నమైన ప్రత్యామ్నాయ వనరుల సమీకరణ మార్గం సూచించింది లేదు. ఈ ప్రభుత్వంపై అవినీతి అసమర్థత ఆరోపణలు చేయొచ్చు గాని దానికి ప్రత్యామ్నాయాలు కూడా చెప్పాలి కదా? ఎన్నికల కోసమే టిడిపి ఇవన్నీ చేసిందనుకున్నా పథకాలు ప్రజల కోసమైనప్పుడు ఏ విధంగానైనా ముందే తమ పథకాలు అమలు చేస్తే ఆనందించవచ్చు కదా. కాని ఇక్కడ వారిదీ అందుకు భిన్నమైన దృష్టి కాదు గనక తమ పథకాలను ప్రయోగించి ప్రభుత్వం మార్కులు అంటే ఓట్లు కొట్టేస్తుందేమోనన్న ఆందోళన అగుపిస్తుంది. ఇద్దరి విధానాలలో పెద్ద తేడా లేదు గనక ఈ ప్రభుత్వం వాటిని అనుసరించడం కూడా సులభమే అవుతుంది. ఎన్టీఆర్ రెండు రూపాయల బియ్యం పథకానికి పోటీగా విజయభాస్కరరెడ్డి ముందే రూ. 1.90 ఇచ్చినా ఓటమి తప్పలేదని చెప్పిన జగన్ తను మాత్రం రెండు వేలను మరో వెయ్యి పెంచేందుకు ఎందుకు సిద్ధమైనారు? ఈ పరస్పర పోటీని వేలం పాటగా అభివర్ణిస్తే ఆగ్రహం రావచ్చు గాని అది నిజం. ఇంగ్లీషోడి సామెతలా గూట్లో వున్న రెండు పిట్టలను కొట్టడం కోసం పరిగెత్తడం కన్నా చేతిలో వున్న ఒక్క పిట్టను కాపాడుకోవడం మంచిదని ప్రజలు భావిస్తే పరిస్థితి ఏమిటని వైసీపీ ఆలోచించలేదా? తమ విశ్వసనీయత గురించి తాము ఎంతైనా విశ్వసించవచ్చు గాని అదే అందరిలో వుందనుకుంటే అతిశయోక్తి. ఆ మాటకొస్తే వచ్చే ఎన్నికలలో అప్పుడే గెలిచిపోయినట్టు ఆ పార్టీకి చెందిన మిత్రులు చాలా మంది అంటుంటే ఆశ్చర్యం కలుగుతుంది. సాపేక్షంగా టిడిపి వారిలో వున్న ముందుజాగ్రత్త కూడా లేకపోవడం చూస్తే 2014 నాటి అతి విశ్వాసపర్వం కళ్లలో మెదులు తుంది.

గతసారి తాముకేవలం 2 శాతం ఓటింగు 5 లక్షల పైచిలుకు ఓట్ల తేడాతోనే ఓడిపోయామని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. మన ఓటింగు విధానంలో ఓట్ల శాతాలు, సంఖ్యల కన్నా సీట్లవారీ పరిస్థితి ముఖ్యం. గత ఎన్నికల్లో వైసీపీ 26 నియోజక వర్గాల్లో వెయ్యి నుంచి 5 వేల ఓట్లలోపు తేడాతో గెలిచింది. 12 ఓట్లతో గెలిచిన ఆళ్ల రామకృష్ణారెడ్డి కూడా వున్నారు. జగన్ ముఖ్యమంత్రి కాబోతున్నారని కెసిఆర్ ఎన్నికల తర్వాత కూడా ప్రకటించి దెబ్బతిన్నారు. కనుక ఈ సారైనా అతివిశ్వాసాలు అతిశయోక్తి అంచనాలకు గురి కాకుంటే మంచిది. టిడిపి విధానాలను ఫక్తు అనుసరించేట్టయితే ప్రజలెందుకు ఇటు తిరగాలి? 25 కిలోల బియ్యం కాదు, 25 ఏళ్ల జీవితం గురించి మాట్లాడాలనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో కలసి ఇచ్చిన ప్రకటనలోని ఆరు అంశాల్లోనూ అనేక విభిన్న విధానాలున్నాయి. మతతత్వంపై పోరాటం, ప్రత్యేక హోదా నిధులు ఇవ్వని కేంద్రంపై సమరం వంటి విషయాలూవున్నాయి. రాష్ట్రంతో పాటు జాతీయంగానూ సమగ్ర చర్చ లేకుండా, ప్రస్తుత పాలనా నమూనా మార్చకుండా ఎన్ని మాట్లాడితే ఏం లాభం? నమూనాలు ఒకటి గనకనే ఒకరినొకరు సులభంగా కాపీ కొట్టగలుగుతున్నారు. అయితే ఓటరు మహాశయులు మాత్రం అసలుకూ నకిలీకి తేడా చూడగలుగుతారు. విభిన్న విధానాలతో కూడిన వినూత్న శక్తులను కూడా ఆహ్వానిస్తారని ఎన్నో సార్లు రుజువైంది. ఎటూ కాంగ్రెస్ తికమక, బిజెపి తిరస్కరణ తథ్యమని కొత్తగా చెప్పనవసరం లేదు. టిడిపి, వైసీపీ, మధ్యలో జనసేన – లెఫ్ట్ కూటమి సవాలు కారణంగా జరిగే త్రిముఖ పోటీ ఏపీ రాజకీయాలలో కొత్త మలుపు అవుతుంది. ■

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం



ఎదురులేని ఎత్నిక్ వేర్!







సొగసు

'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా కనిపించాలంటే సంప్రదాయం ఉట్టిపడే 'ఎత్నిక్ వేర్' ఎంచుకోవాలి. కలిసి హాజరయ్యే వేడుకల్లో 'సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్'గా వెలిగిపోవాలనుకునే జంటల కోసమే ఈ ఎత్నిక్ వేర్ కలెక్షన్!

రంగులు కలవాలి
ఇద్దరి దుస్తుల రంగులు అచ్చుగుద్దినట్టు ఒకేలా ఉండకపోయినా, ఇంచుమించు ఒకేలా కనిపించేలా ఉండాలి. ఇందుకోసం ఒక కామన్ కలర్ ఎంచుకోవాలి.

మెరుపులు వెదజల్లాలి
జంటలో ఒకరు జరీ, సెక్విన్ వర్క్ ఉన్న దుస్తులు ధరించినప్పుడు, మరొకరి దుస్తుల్లో కూడా ఆ వర్క్ కొద్దివరకైనా ఉండి తీరాలి. లేదంటే జంట దుస్తుల్లో పొందిక కుదరదు.

సంప్రదాయం ప్రతిబింబించాలి
ఇద్దరూ సంప్రదాయ దుస్తుల్లో వెలిగిపోవాలనుకుంటే ఆ తీరు స్పష్టంగా ప్రతిబింబించే దుస్తులే ఎంచుకోవాలి. ఆధునికంగా కనిపించాలనుకున్నా అదే స్టయిల్ ఇద్దరూ ఫాలో కావాలి.

స్టయిల్

ఉంగరం... వేలును బట్టి!

ఉంగరాలు పెట్టుకుంటే వేళ్ల అందం రెట్టింపు అవుతుంది. అయితే వేలి పొడవు, తీరును బట్టి ఉంగరాలు ఎంచుకోవాలని మీకు తెలుసా?

పొడవాటి వేళ్లు: ఈ వేళ్లకు అన్ని రకాల ఉంగరాలు నప్పుతాయి. జాతిరాళ్లను పోలిన ఫ్యాన్సీ రింగ్స్ పెట్టుకోవాలనుకుంటే 'కుషన్, ఓవల్, యాషర్' షేప్‌లో ఉండే రాళ్ల ఉంగరాలను ఎంచుకోవాలి.

సన్నగా, పొడవుగా ఉన్న వేళ్లు: ఈ వేళ్లకు స్టేట్‌మెంట్ రింగ్స్ బాగుంటాయి. పెద్ద రాళ్ల ఉంగరాలు, రాళ్లతో పొదిగిన వెడల్పాటి ఉంగరాలు నప్పుతాయి.

లావుపాటి వేళ్లు: చిన్న అరచేతులు, లావుగా ఉండే వేళ్లకు డైమండ్ షేప్ రాళ్ల ఉంగరాలు బాగుంటాయి. ఎమరాల్డ్ షేప్‌లూ నప్పుతాయి. ప్రిన్సెస్, ఓవల్, పియర్ షేప్స్ సూటవుతాయి.

చిట్టిపొట్టి వేళ్లు: ఇలాంటి వేళ్లకు చిన్న రాళ్లు దగ్గరగా పొదిగిన డిజైన్స్ బాగుంటాయి. గుండ్రటి రాయి చుట్టూ ఫోర్ క్లా సెట్టింగ్ ఉన్న ఉంగరాలు బెస్ట్ ఆప్షన్.



డ్రెస్సింగ్ టిప్స్

శారీలో సన్నగా కనిపించాలంటే..?



కొన్ని చీరలు కట్టుకుంటే, మన ఒంటి మీద కంటే షాపులో ఉన్న బొమ్మ మీదే బాగుంటాయని అనిపిస్తుంది. కానీ చీర కట్టులో కొన్ని చిట్కాలు పాటిస్తే ఆ బొమ్మను తలదన్నేంత నాజూకుగా కనిపించవచ్చు. ఆ చిట్కాలు ఏవంటే....

- చీర కుచ్చిళ్లు సరిగ్గా నాభి దగ్గరే దోపుకోవాలి. కాస్త అటూ ఇటూ అయినా లావుగా కనిపించడం ఖాయం.
- సాధ్యమైనన్ని తక్కువ కుచ్చిళ్లు పోసుకోవాలి. కుచ్చిళ్లు ఎక్కువైతే నడుము కింద నుంచి లావుగా కనిపిస్తారు. పొట్ట దగ్గర కూడా ఎత్తుగా కనిపిస్తుంది.
- సన్నగా కనిపించాలంటే సాధ్యమైనంత బిగుతుగా చీర కట్టాలి. ఏ ప్రదేశంలోనైనా చీర వదులుగా వేలాడినా, మీరు లావుగా కనిపిస్తారు.
- పవిటను వదులుగా వదిలేయాలి. అవసరమైతే జారిపోతున్న పవిటను చేత్తో సరిచేసుకుంటూ ఉండాలి. లేదా నడుము చుట్టూ తిప్పి పట్టుకోవాలి. అలాకాకుండా... పవిటను మడిచి, భుజం మీద పిన్ను పెడితే నడుము, పొట్ట ఎబ్బెట్టుగా కనిపిస్తాయి.
- పెద్ద ప్రింట్లు, వెడల్పాటి బార్డర్లు మానేయాలి. చిన్న ప్రింట్లు, బార్డర్లు లేని లేదా సన్న బార్డరు ఉన్న చీరలనే ఎంచుకోవాలి.
- బోల్డ్ కలర్స్‌కు బదులుగా నలుపు, పేస్టెల్ వయొలెట్ రంగులు బెటర్.
- సౌత్ కాటన్, సౌత్ సిల్క్ లాంటి గాలి చొరబడే చీరల్లో మరింత లావుగా కనిపిస్తాం. కాబట్టి జార్జెట్, క్రేప్, షిఫాన్, శాటిన్ లాంటి తేలికైన చీరలు ఎంచుకోవాలి.
- పొట్టి చేతుల బ్లౌజ్‌లకు గుడ్ బై చెప్పి, మోచేతికి కొద్దిగా పైవరకూ హ్యాండ్స్ ఉన్న బ్లౌజ్‌లు వేసుకోవాలి.

నగధగ

ముద్దొచ్చే మీనాకారి!

నలుగురినీ ఆకర్షించాలంటే అలంకరణలో ప్రత్యేకత ప్రదర్శించాలి. ఇందుకోసం సంప్రదాయ నగల స్థానంలో చారిత్రక ప్రాసస్థ్యం కలిగిన నగలు ధరించాలి. వాటిలో చెప్పుకోదగినవి రాజస్థాన్‌కు చెందిన 'మీనాకారి' నగలు!



ముదురు రంగులను ఇష్టపడేవారికి రంగుల హరివిల్లులా కనిపించే మీనాకారి నగలు బెస్ట్ ఆప్షన్! రంగురంగుల జాతిరాళ్లను, ఎరుపు, పసుపు, నీలం, తెలుపు, ఆకుపచ్చ రంగుల ఎనామిల్‌లో అమర్చడం ఈ నగల ప్రత్యేకత. నెమళ్లు, పూలు, చేపలు... ఇలా ఎనామిల్‌తో తయారయ్యే మీనాకారి నగల్లో రకరకాల ముచ్చటైన రూపాలను చూడవచ్చు. కుందన్ నగల అడుగున మీనాకారి పనితనం ఉపయోగిస్తే, వాటిని రెండు వైపులా తిరగేసి వాడే వీలుంటుంది.

మూడు రకాల మీనాకారి

ఏక్‌రంగ్ ఖులామీనా: ఒకే ఒక రంగుని మాత్రమే వాడి తయారయ్యే మీనాకారి రకం నగలివి. వీటిలో కేవలం నగ అంచుల్లోనే బంగారం సింగిల్ ఔట్‌లైన్‌లా కనిపిస్తుంది.

పంచ్ రంగి మీనా: ఈ నగల తయారీలో ఆకుపచ్చ, లేత నీలం, ముదురు నీలం, తెలుపు, ఎరుపు రంగులు మాత్రమే వాడతారు.

గులాబి మీనా: గులాబీ రంగులో మెరిసిపోయే నగలివి. ఈ పనితనానికి వారణాసి ప్రసిద్ధి.





• **మంజులా రావు**
మంజుల జ్యువెల్స్,
హైదరాబాద్


రంగురంగుల జాతిరాళ్లను, ఎరుపు, పసుపు, నీలం, తెలుపు, ఆకుపచ్చ రంగుల ఎనామిల్‌లో అమర్చడం 'మీనాకారి' నగల ప్రత్యేకత. నెమళ్లు, పూలు, చేపలు... ఇలా ఎనామిల్‌తో తయారయ్యే ఈ నగల్లో ముచ్చటైన రూపాలను చూడవచ్చు.

ప్రత్యేకం

ఈ నెల 12న రథసప్తమి

ఆదిత్యుడు ప్రతిరోజూ ఉదయిస్తాడు. లోకయాత్ర సాగిస్తాడు. జగత్తుకు వెలుగును ప్రసాదిస్తూ, సమస్త జీవరాశినీ కర్మలకు ప్రేరేపిస్తూ, తాను సాక్షిగా ఉన్నాడు. అందుకే ఆయనను 'కర్మసాక్షి' అంటారు. జగత్తుకే నేత్రంగా ఉండడం వల్ల ఆయన జగచ్చక్షువు. లోక బాంధవుడు. ప్రత్యక్ష దైవం. సృష్టికి పూర్వం నుంచి ఉండడం వల్ల ఆదిదేవుడు. సూర్యునికి ఎన్నో నామాలు ఉన్నాయి. ఈ భావన చేస్తే ప్రతిరోజూ ఉత్తరాయణ పుణ్యకాలమే! ఆదిత్యారాధనకు అనుకూలమే. అందుకే ప్రతి దినం సంధ్యావందనం విధిగా చేయాలన్నారు. సంధ్యావందనమే ఆదిత్యుణ్ణి ఉపాసించే రథసప్తమీ వ్రతం.

ఆదిదేవ నమస్తుభ్యం!



మాసానికో నామం

సూర్యుడి చుట్టూ భూమి తిరిగే కాలాన్ని ఒక సంవత్సరంగా ఖగోళ శాస్త్రజ్ఞులు పరిగణించారు. ఆ పరిభ్రమణంలో భూమిపై సూర్యశక్తి ప్రభావం ఒక్కొక్క మాసంలో ఒక్కొక్క విధంగా ఉంటుంది. ఆయా మాసాలలో భూమిపై ఉన్న శక్తిని ఆదిత్యునిగా భావిస్తూ ద్వాదశాదిత్యులని పన్నెండు పేర్లు పెట్టి, మంత్రపూర్వకంగా ఆరాధించాలని పెద్దలు చెప్పారు. చైత్ర మాసం నుంచి ఫాల్గుణ మాసం వరకు ఆదిత్యుని నామాలు- ధాత, అర్యమా, మిత్ర, వరుణ, ఇంద్ర, వివస్వాన్, పూషా, పర్జన్య, అంశుమాన్, భగ, త్వష్టా, విష్ణు.

సూర్యుడి పాదాలపై తొలి కిరణం



దేశంలోనే విశిష్టమైన సూర్యదేవాలయం ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో ఉంది. దేవేంద్రుడు ఇక్కడ సూర్యుణ్ణి ప్రతిష్ఠించి, ఆరాధించాడని భవిష్య, భవిష్యోత్తర పురాణాలు చెబుతున్నాయి. విశ్వకర్మ అరుణ శిలతో ఆదిత్యుడి విగ్రహాన్ని మలిచాడని స్థలపురాణం పేర్కొంటోంది. కాలగతిలో కనుమరుగైన ఈ దేవాలయాన్ని ఏడవ శతాబ్దిలో కళింగ రాజైన దేవేంద్రవర్మ ఉత్కళ శిల్ప శైలితో పునర్నిర్మించాడు. వెయ్యేళ్ళపాటు వర్ధిల్లిన ఈ ఆలయం పద్దెనిమిదో శతాబ్దంలో మరో సారి పునర్నిర్మాణానికి ఇది నోచుకుంది. ఇప్పుడు అశేష భక్తుల పూజలతో అలరారుతూ, నిత్య కల్యాణం, పచ్చ తోరణంగా వర్ధిల్లుతోంది. పురాణాలలో 'హర్షవల్లి'గా పేర్కొన్న ఈ ప్రాంతాన్ని ఇప్పుడు 'అరసవల్లి'గా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ సూర్య విగ్రహం అయిదున్నర అడుగుల ఎత్తు ఉంటుంది. దేవేరులైన ఉష, ఛాయ, పద్మినులతో సప్తాశ్వ రథారూఢుడై, అనూరుడు రథసారథిగా స్వామి దర్శనమిస్తారు. సాధారణ రోజుల్లో గర్భగుడిలోని విగ్రహాలు అలంకారాలతో నిండి ఉంటాయి. రథసప్తమి రోజున స్వామి నిజరూపం ప్రదర్శితమవుతుంది. ఆ రోజు ఉషోదయంలో ఆదిత్యుడి తొలి కిరణం గర్భగుడిలోని సూర్యనారాయణుని పాదాలను స్పృశించడం అద్భుతమైన విశేషం. ఆ దృశ్యాన్ని దర్శించడానికి లక్షలాది భక్తులు వస్తారు.



మోక్షప్రదం క్షీరాభిషేక దర్శనం

రథసప్తమి రోజున అరసవల్లి సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకోవడం వల్ల సర్వ రోగాల నుంచి విముక్తి కలుగుతుందన్న నమ్మకం ఉంది. ఆ రోజు తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక సేవలూ, పూజలూ ప్రారంభం అవుతాయి. రథసప్తమి నాడు స్వామి వారికి నిర్వహించే క్షీరాభిషేకాన్ని కనులారా వీక్షిస్తే రోగ. శోక, మోహాల నుంచి విముక్తి కలుగుతుందనీ, మోక్షం సిద్ధిస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఆ రోజున సమీపంలోని నది లేదా చెరువులో... తొలి సంధ్య వేళలో తలపై జిల్లేడు ఆకు, దానిలో రేగు పళ్ళు పెట్టి తూర్పు దిశగా నిలబడి స్నానం చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఇలా చేయడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పెద్దల మాట.

• **ఆంధ్రజ్యోతి,** అరసవల్లి

సూర్యుడి రథానికి ఒకటే గుర్రం!



'ఏకో అశ్వో సప్తమాన'- సూర్యుని రథాశ్వం ఒక్కటేననీ, అదే 'సప్త' అనే పేరు పొందిందనీ చెబుతూ ఆ ఏకకాంతిని సప్తవర్ణాలుగా విశ్లేషించి, సప్తాశ్వాలుగా ఋషులు దర్శించారు. 'అరుణ కేతుకం' ప్రకారం సూర్యునికి 'సప్త' అనే (ఒకే వేగవంతమైన) అశ్వం ఉంది. 'సప్త' అనేది సూర్య రథానికి పేరు. అదే అశ్వం. అంతే కాని ఏడు అశ్వాలు లేవన్నది ఒక అభిప్రాయం. ఆ సప్తకు ఒకే చక్రం! అది సంవత్సరానికి సంకేతం. ఆ చక్రానికి ఉన్న ఆరు ఆకులు... ఆరు ఋతువులకు చిహ్నాలు. సూర్యుని కిరణాలలోంచీ ప్రధానంగా ఏడు కిరణాలు వెలువడతాయి. అవి- సుషుమ్నం, హరికేశం, విశ్వవ్యచ, సంపద్వసు, అర్వాస్యం, విశ్వస్రవ, సర్వాద్వసు. సప్త ఛందస్సులు, సప్త వర్ణాలు, సప్త లోకాలు... ఇలా అనేకమైనవీ, 'సప్త' అనే రథం లేదా అశ్వం వల్ల ప్రభావితం అవుతున్నాయని వేదమంత్రం చెబుతోంది. 'సప్తయుంజంతి రథమేక చక్రం ఏకో అశ్వో వహతి సప్తనామా' అంటోంది ఋగ్వేదం.

ఉత్తర దిశగా సూర్య రథం

సూర్యుణ్ణి నిత్యం అర్ఘ్యం ఇచ్చి పూజిస్తున్నప్పటికీ, మకర సంక్రాంతి, రథసప్తమి రోజుల్లో చేసే ఆరాధనలు ప్రధానమైనవని శాస్త్ర వచనం. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధను రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. అయితే, వాస్తవంగా సూర్యుడు ఉత్తర దిశకు పయనించే రోజు మాఘ శుద్ధ సప్తమి. అందుకే దీన్ని 'రథ సప్తమి'గా పేర్కొంటారు. సూర్యుడికి 'సప్తమి' అనే పేరుంది. 'హిరణ్యయేన సవితా రథేన! ఆదేవోయాతి భువనాపివశ్యన్' అని శ్రుతి వాక్యం. ఆ రథం ఉత్తర దిశగా పయనించే రోజు కనుక 'రథ సప్తమి' అని పేర్కొన్నారు. ఈ విషయాన్ని 'శతపథ బ్రాహ్మణం' ఇలా వివరించింది: 'అసేవా ఆదిత్య ఏషోశ్వః'. ఆదిత్యుడే అశ్వమనీ, ఆదిత్య మండలమే రథమనీ భావం. ఆదిత్య మండలమే వేద మండలమనీ, అది భూమండలానికి వెలుగును ఇస్తున్నదనీ కూడా అది చెప్పింది.

బ్రహ్మ స్వరూపముదయే మధ్యాహ్నేతు మహేశ్వరః
సాయం ధ్యాయే మహా విష్ణుం, త్రయీ మూర్త దివాకరః



సూర్యుడు త్రిమూర్తి స్వరూపుడు. సూర్యుడి జన్మతిథి మాఘ శుద్ధ సప్తమి. దీన్నే 'రథ సప్తమి' అని వ్యవహరిస్తారు. ఏడాదిలోని అన్ని సప్తముల కన్నా రథ సప్తమి అతి విశిష్టమైనది.

అదితికి జన్మించడం వల్ల 'ఆదిత్యుడ'నీ, కశ్యప మహర్షి కుమారుడు కాబట్టి 'కాశ్యపేయుడ'నీ సూర్యుడికి పేర్లు. 'సూర్య' అనే పదానికి 'సువతి ప్రేరయతి వ్యాపారేష్వితి సూర్యః' అని వ్యుత్పత్తి. అంటే 'అందరినీ వారి వారి కర్మలు చేయడానికి ప్రేరేపించేవాడు' అని అర్థం. 'రవి' అని మరో పేరు. 'స్తుతింపబడేవాడు' అని భావం. జగత్తుకు చైతన్యస్ఫూర్తిని కలిగించేవాడు సూర్యనారాయణుడు. ఆయన జగదారాధ్యుడు.

'ఆదిత్యశ్చ నమస్కారం యే కుర్వంతి దినే దినే/ జన్మాంతర సహస్రేషు దారిద్ర్యం నోపజాయతే' అని ఋషి వాణి. ఆదిత్యునికి నమస్కరిస్తే జన్మ జన్మాల పాపాలు పటాపంచలవుతాయన్నారు. 'చక్షో సూర్యో అజాయతే' అని మరో వాక్యం. 'సాధారణ చక్షువులతో ఇతరులు చూడడానికి వీలుకానివాడ'ని అర్థం. భగవద్గీతలోని విభూతి యోగంలో 'ఆదిత్యానాం మహా విష్ణుః' అనీ, 'జ్యోతిషాం రవి రంశుమాన్' అనీ శ్రీకృష్ణుడు చెప్పుకున్నాడు. సూర్యుడు సాక్షాత్ నారాయణుడనీ, ప్రకాశించేవారందరిలో ప్రధానుడనీ ఆదిత్యుడి మహిమను తెలిపాడు. 'ఆదిత్యం, అంబికాం, విష్ణు, గణనాథం చ, ఈశ్వరం' అని శంకర భగవత్పాదులు 'పంచాయతన' అర్చనా విధానాన్ని ఏర్పరచి, ప్రభాకరుణ్ణి ప్రధానదైవంగా పేర్కొన్నారు.

ఇతిహాసాలూ, పురాణాలూ ఉపనిషత్తులూ, ప్రధానంగా యజుర్వేదంలోని అక్ష్యుపనిషత్తు, సౌర, అరుణ మంత్రాలు ఆదిత్యుని మహిమను బహువిధాలుగా ప్రశంసించాయి. జగన్నియామక ఏకశక్తి సూర్యుడేనన్నారు ప్రాచీన ఋషులు. ఆ సూర్య శక్తిని తమ తపఃశక్తితో దర్శించిన ఋషులు యజ్ఞాగ్నిని సౌరశక్తిగా అభివర్ణించారు..

• **ఏ. సీతారామారావు**

సందేశం

స్వర్గం, నరకం శాశ్వతం!

మనం చేసిన కర్మల విచారణ ముగిసిన తరువాత, 'మరణం' అనేది శాశ్వతంగా తెరమరుగు అవుతుంది. అదే మరణానికి మరణం. దీంతో స్వర్గ, నరకవాసులు ఆయా లోకాల్లో శాశ్వతంగా ఉండిపోతారు. వారికి మరణం అనేది రాదు. ఈ విషయాన్ని అంతిమ దివ్య ఖుర్ఆన్ ఇలా పేర్కొంటోంది.

"మా సూక్తులు తిరస్కరించి, అవిశ్వాసులైన వారు నరకవాసులవుతారు. నరకంలోనే వారు (నానా యాతనలూ అనుభవిస్తూ) ఎల్లకాలం పడి ఉంటారు." (64:10)

"సత్యాన్ని విశ్వసించి, సత్కర్మలు ఆచరించిన వారు ఆ స్వర్గ వనాలలో శాశ్వతంగా ఉంటారు."



(అంతిమ దివ్య ఖుర్ఆన్ 2:25)

అవిశ్వాసులు ఒకసారి నరకంలో పడిపోతే, ఇక అందులో నుంచి బయటపడే ప్రసక్తే లేదు. విశ్వాసుల్లో మాత్రం పాపాత్ములైనవారు కొంతకాలం నరకంలో శిక్షలు అనుభవించిన తరువాత స్వర్గానికి వెళ్తారు. మొత్తం మీద ఎవరికీ మరణం ఉండదు.

దైవ ప్రవక్త ఇలా తెలిపారు: "స్వర్గానికి పోవలసిన వారు స్వర్గానికీ, నరకానికి వెళ్ళాల్సిన వారు నరకానికీ చేరుకున్న తరువాత... నల్ల మచ్చలు ఉండే తెల్ల పొట్టేలు రూపంలో మృత్యువును దేవదూతలు తీసుకువచ్చి, స్వర్గనరకాల మధ్య ఉండే గోడ మీద నిలబెడతారు. అప్పుడు ఒక ప్రకటనకర్త ముందుకు వచ్చి 'స్వర్గవాసులారా!' అనీ, 'నరకవాసులారా!' అని కేకలు పెడతాడు. వారు తల పైకెత్తి చూస్తారు. "దీన్ని మీరు గుర్తించారా?" అని స్వర్గవాసుల్ని దేవదూతలు అడుగుతారు. "ఆc! ఇది మృత్యువు!" అని వారు చెబుతారు. అప్పుడు దేవదూతలు ఆ పొట్టేలును పడుక్కోబెట్టి, నరికి చంపుతారు. స్వర్గవాసులతో "మీరు ఇక స్వర్గంలోనే శాశ్వత జీవితం గడుపుతారు. మీకు మరణం అనేది రాదు" అని చెబుతారు. ఆ తరువాత నరకవాసుల వైపు తిరిగి, "మీరు ఇక నుంచి నరకంలోనే శాశ్వతంగా పడి ఉండి, దుర్భర యాతనలు అనుభవిస్తూ ఉంటారు. మీకు ఇక చావు అనేదే రాదు" అని అంటారు. ఆ ప్రకటన వినగానే స్వర్గవాసులు ఎంతో సంతోషిస్తారు. నరకవాసులు మరింత దుఃఖంతో రోదిస్తారు. (హదీస్ గ్రంథం : బుఖారి, ముస్లిం, తిర్మిజి)

స్వర్గ జీవితం శాశ్వతమని తెలిసిన స్వర్గవాసి ఆనందం వర్ణనాతీతం. "ఆ మొదటి చావే తప్ప మనకిక చావు లేదు (అనేది నిజమేనా?). మనకు ఇక శిక్ష కూడా పడదట కదా! (ఇదీ నిజమేనా?)" అని సహవాసులతో స్వర్గవాసి అంటాడు. (అంతిమ దివ్య ఖుర్ఆన్ 37:59)

అలాగే నరకం శాశ్వతమని తెలిసిన తరువాత నరకవాసి తీవ్రంగా ఆందోళన చెందుతాడు. ఎంత కఠినమైన యాతనకు గురైనా అతనికి చావు రాదు.

• **మహమ్మద్ వహీదుద్దీన్**

నవ జీవనవేదం

జగమంతా సౌందర్య లీల!

కాళిదాసు రచించిన 'శ్యామలా దండకం' అర్థాన్ని జీవితానికి ఉపయోగపడే విధంగా చెప్పుకుంటున్నాం. ఇప్పుడు మరికొన్ని శ్లోకాల అర్థం తెలుసుకుందాం.

వికసితనవకింశుకాతామ్రదివ్యాంశుకచ్ఛన్న చారూరుశోభాపరాభూతసిందూరశోణాయమానేంద్రమాతంగ హస్తార్గలే వైభవానర్గలే శ్యామలే

ఇక్కడ అమ్మవారి ఊరువుల్ని వర్ణిస్తున్నాడు. 'వికసిత'...వికసించిన, 'నవకింశుక'..కొత్తగా వికసించిన మోదుగ పువ్వు మాదిరిగా ఉంది అని అర్థం. 'తామ్ర'..ఎర్రగా ఉన్న, 'దివ్యాంశుక'.. దివ్యమైన అంబరము. ఇక్కడ దేవతలకు సంబంధించిన ప్రతి అంశము దివ్యమైనదే. 'దివ్యాంశుకచ్ఛన్న'..ఆ దివ్యమైన వస్త్రంతో కప్పి ఉన్న...'చారూరుశోభ'... అందమైన శోభతో.. 'పరాభూత'.. పరాభవితమవుతున్న...'సిందూర శోణాయమాన'.. ఎరుపు రంగులో మచ్చలు కలిగిన..'ఇంద్రమాతంగ హస్తార్గలే'....'ఐరావతం తొండంలా ఉన్నాయి' అని అర్థం. ఏనుగు తొండాలతో ఊరువులను పోల్చడం పూర్వం నుంచి ఉంది. 'వైభవానర్గలే'.. అర్గలే అంటే అర్థఘడియ. కానీ ఇక్కడ అమ్మవారి వైభవం అనర్గళం. ఆ జగన్మాతకు వందనం.

కోమలస్నిగ్ధ నీలోత్పలోత్పాదితానంగతూణీరశంకాకరోదార
జంఘాలతే చారులీలాగతే

ఇక్కడ కవి మోకాళ్లను వర్ణిస్తున్నాడు. 'కోమల'..కోమలంగా ఉన్నాయి. 'స్నిగ్ధ'... మనోహరంగా, అందంగా మెరిసిపోతున్నాయి. 'నీలోత్పలోత్పాదితా'... అమ్మవారు నలుపు రంగులో ఉంటారు కదా ఎలా మెరిసిపోతున్నాయి అంటే నల్లకలువ పూలలా మెరిసిపోతున్నాయి. 'అనంగతూణీర'... తూణీరము అంటే 'అమ్ములపొది' అని అర్థం. మోకాళ్ల నుంచి కింద వరకు పిక్కలు అమ్ములపొది ఆకారంలో ఉంటాయి. అమ్మవారిని మామూలు అమ్ములపొదితో పోల్చితే ఎలా? అందుకే 'అనంగతూణీర'.. అంటే మన్మథుని అమ్ములపొదిలా ఉన్నాయి అని, 'శంక'... అనుమానం వస్తుంది అని అర్థం. 'జంఘాలతే'.. తీగలా సన్నగా ఉందమ్మా! 'చారులీలాగతే'... 'ఒక సౌందర్య లీల ఈ సృష్టి అంతటా ప్రకటిస్తున్నావమ్మా!' అని అర్థం.



• **డా. గరికిపాటి నరసింహారావు**

దైవమార్గం

విజయానికి తొలిమెట్టు

విశ్వాసి దేవునిపై సంపూర్ణంగా ఆధారపడినప్పుడు పొందే అద్భుతమైన విజయానికి బెరాకా లోయలో యెహోషాపాతు సాధించిన గెలుపే ఒక గొప్ప ఉదాహరణ. యెహోషాపాతు యూదా దేశానికి రాజు. దేవుడు తనకు ఘనతను, ఐశ్వర్యాన్ని అధికంగా అనుగ్రహించిన తర్వాత... దేవుని పట్ల మరింత భయభక్తులు కలిగి ఉండవలసింది పోయి, రాజులందరిలోకి పరమ దుర్మార్గుడుగా అపఖ్యాతి పాలైన ఆహాబుతో ఇశ్రాయేలు స్నేహం చేశాడు. అతనితో వియ్యం అందుకున్నాడు. దీంతో అహాబు శత్రువులంతా యెహోషాపాతుకు శత్రువులయ్యారు. అహాబుకు బద్ధ శత్రువులైన మోయాబీయులు, అమ్మోనీయులు, మెయోనీయులు, సిరియనులు మూకుమ్మడిగా యూదా దేశం మీదికి నలువైపుల నుండి దండెత్తి వచ్చారు. శత్రువులు లక్షల్లో, యూదా సైనికులు కేవలం వందల్లో ఉన్నారు. నాలుగు దిక్కుల్నీ శత్రువులు దిగ్బంధం చేసినా, లోకంలో ఏ శత్రువూ ఆక్రమించలేని, మూయలేని ఐదవ దిక్కును... అంటే దేవుడు ఉండే పరలోకపు ఆకాశపు దిక్కును యెహోషాపాతు ఆశ్రయించాడు. 'నీవే మాకు దిక్కు' అంటూ తన ప్రజలతో సహా దేవుని సన్నిధిలో యెహోషాపాతు మొరపెట్టుకున్నాడు. ఫలితంగా యూదా వారు ఒక బాణాన్ని కూడా వెయ్యనవసరం లేకపోయింది. యుద్ధరంగంలో వాళ్ళు పాటలు పాడుతూ దేవుని కీర్తిస్తూ ఉండగా, దేవుడే సైన్యాధిపతిగా, దేవదూతలే సైన్యంగా శత్రువుల్లో వ్యూహాత్మకంగా కలవరం సృష్టించి యూదా ప్రజలకు బెరాకా లోయలో గొప్ప విజయాన్ని ప్రసాదించారు (2 దిన 18, 19, 20 అధ్యాయాలు).



యెహోషాపాతుకు ఎదురైన పరిస్థితి మనకు ఎదురైతే, 'నువ్వు తప్పులు చేశావు కాబట్టే దేవుడు నీకు శిక్షగా ఇలాంటి పరిస్థితిని కల్పించాడం'టూ లోకం దెప్పుతుంది. కానీ అలా ఆలోచించడానికి ఆయన మానవుడు కాదు. దేవుడు నీతిమంతులను విడువడని దేవుని వాక్యం చెబుతోంది. నీతిమంతుడంటే అంతరార్థం ఎన్నడూ తప్పులు, పాపాలు చెయ్యనివాడని కాదు. అలాంటివాళ్ళు ప్రపంచంలోనే ఎవరూ లేరని కూడా బైబిల్ చెబుతోంది (రోమా 3:23). తన పాపాలకు పశ్చాత్తాపం చెంది, యేసుప్రభువును ఆశ్రయించి ఆయన కృపతో ఒక వినూత్న సృష్టిగా రూపాంతరం చెందినవాడూ, దేవునికి మహిమకరంగా, లోకానికి ప్రయోజనకరంగా, ఆత్మలో ఫలభరితంగా జీవించేవాడే ఆయన దృష్టిలో నీతిమంతుడు. యెహోషాపాతు దిక్కు తోచని స్థితిలో 'నీవే నాకు దిక్కు' అంటూ చేసిన 'నిస్సహాయ ప్రార్థన' నిండా అతని పశ్చాత్తప్తమైన హృదయమే కనిపిస్తుంది. అదే అతనికి విజయాన్నిచ్చింది. ప్రభువు ఇచ్చే ప్రతి విజయానికి పశ్చాత్తాపమే ప్రథమ సోపానం. పశ్చాత్తాపం, మారుమనస్సు లేనివాడికి ఎన్ని తెలివితేటలు, ఎంత వాక్య జ్ఞానం, ఎంత భక్తి శ్రద్ధలూ ఉన్నా అదంతా నిష్ప్రయోజనమే!!

• **సుశీల్ సందేశ్**

డైలీ సుడోకు - 446

			3			9	8	
					9			
			5	2		4		
6	2							3
7			9	5	6			2
8							4	6
		5		4	3			
			2					
	1	4			5			

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 445 సమాధానం

4	6	2	3	8	7	5	1	9
3	8	5	2	9	1	6	7	4
1	9	7	6	4	5	3	2	8
6	7	9	1	2	8	4	3	5
8	2	3	7	5	4	1	9	6
5	4	1	9	3	6	2	8	7
7	5	6	8	1	3	9	4	2
9	3	8	4	6	2	7	5	1
2	1	4	5	7	9	8	6	3

విశేషం

వందే వాగ్దేవతాం!

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా।

సరస్వతి పుట్టిన రోజైన మాఘ శుద్ధ పంచమిని శ్రీపంచమి అంటారు. ఇది ఎంతో ప్రశస్తమైనది. విద్య, బుద్ధి, జ్ఞానాలకు అధిష్ఠాన దేవతగా పరాశక్తి సరస్వతీ రూపంలో ఆవిర్భవించిన రోజు ఇది.

ఈ నెల 10న శ్రీపంచమి



బ్రహ్మవైవర్త పురాణంలో ఈ తిథి మహిమ వర్ణితమై ఉంది. ఈ రోజున సరస్వతీ దేవిని పుస్తకాది రూపాల్లో, విగ్రహాల్లో ఆవాహన చేసి పూజిస్తే, కోరికలు నెరవేరుతాయనీ, మేధాశక్తి, ధారణ, స్ఫురణ, ప్రజ్ఞ, వాక్కు తదితర శక్తులు వృద్ధి చెందుతాయనీ చెబుతారు. విద్యార్థినీ విద్యార్థులందరూ సరస్వతిని తప్పనిసరిగా ఆరాధించాలి. బుద్ధి సరిగ్గా పని చేస్తేనే ఎవరైనా, ఏదైనా సాధించగలరు. ఆ బుద్ధి సక్రమంగా ఉండేలా చేసేది శారదాంబ. తెల్లని పూలతో పూజించి, క్షీరాన్నం, నారికేళం, అరటిపండ్లు నివేదించి, స్తోత్రం చేసి, ధ్యానిస్తే ఆ తల్లి అనుగ్రహం లభిస్తుందన్నది పెద్దల మాట.

మహిమాన్వితం సరస్వతీ కవచం

దేవీ భాగవతంలోని నవమ స్కంధంలో సరస్వతీ దేవి చరిత వర్ణితమయింది. జగన్మాత శారదాదేవి గురించి నారాయణుడు వివరిస్తూ, సరస్వతీ మూల మంత్రాన్నీ, కవచాన్నీ, పూజా విధినీ తెలిపాడనీ, ఆచరించిన వారికి సకల శుభాలూ లభిస్తాయని చెప్పాడనీ ఆ గ్రంథం పేర్కొంటోంది. అభీష్టాలను సిద్ధింపజేసే 'సరస్వతీ కవచం' విశిష్టతను బ్రహ్మ స్వయంగా ప్రస్తుతించాడట! మంత్రాల్లో ఈ కవచం పరమ పవిత్రమైనది. ఇది వేద ప్రతిపాదితం. శుక్రాచార్యుడు దీన్ని ధారణ చేసి, రాక్షసులందరికీ పూజనీయుడయ్యాడనీ, వాల్మీకి మహర్షి ఈ కవచాన్ని పఠించి, సరస్వతిని ధ్యానించి మహా కవి అయ్యాడనీ, వ్యాస మహర్షి వేదాలను విభజించి, సకల పురాణాలనూ విభజించాడనీ, దీని ప్రభావం వల్ల స్వాయంభువ మనువు అందరితో పూజలు అందుకున్నాడనీ, మునులలో ప్రసిద్ధులైన గౌతముడు, కణ్వుడు, కణాదుడు, పాణిని, దక్షుడు, కాత్యాయనుడు గ్రంథ రచనల్లో సఫలీకృతులయ్యారనీ వివిధ గ్రంథాలు చెబుతున్నాయి.

ఈ కవచానికి ఋషి ప్రజాపతి. ఛందస్సు స్వయంగా బృహస్పతి. శారదా మాత అధిష్ఠాన దేవత. ఈ వాగ్దేవీ ఆరాధన వల్ల అందరూ సురక్షితులవుతారు.

ఓంకర స్వరూపిణి భారతీదేవి వాగ్దేవిగా పూజలందుకుంటోంది. వీణాపాణిగా, సామగాన రూపిణిగా విరాజిల్లుతోంది. సకల శాస్త్రాల్లో, పద్య, గద్య, సంగీతాల్లో, పుస్తకాల్లో నివసిస్తోంది.

యా కుందేందు తుషార హార ధవళా,
యా శుభ్ర వస్త్రాన్వితా
యా వీణా వరదండ మండిత కరా,
యా శ్వేత పద్మాసనా।
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిః
దేవైః సదా పూజితా।
సా మాం పాతు సరస్వతీ భగవతీ
నిశ్శేషజాడ్యాపహా।


• **పి.వి. సీతారామమూర్తి**

అక్షర శ్రీకారం



తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లాలోని బాసరలో ప్రాచీనమైన జ్ఞాన సరస్వతీ దేవాలయం ఉంది. ప్రతి నిత్యం వందలాది మంది చిన్నారుల అక్షరాభ్యాస పూజలలో సరస్వతీ అమ్మవారి నిలయం కళకళలాడుతుంది. పవిత్ర గోదావరి నదీ తీరంలో ఎత్తైన కొండల నడుమ, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఆలయం అలరారుతూ ఉంటుంది. తెలుగు ప్రాంతాలతో పాటు, ఇతర రాష్ట్రాల వారూ, ప్రవాస భారతీయులూ తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించేందుకు ఇక్కడికి వస్తూ ఉంటారు. అమ్మవారి జన్మదినమైన శ్రీ పంచమి వేడుకలు బాసర క్షేత్రంలో అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పెద్ద సంఖ్యలో అక్షర శ్రీకార కార్యక్రమాలు జరుగుతాయి. ఈ రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తే విద్యాబుద్ధులు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.

- **ఆంధ్రజ్యోతి,** బాసర


SHIVA MEKA
PRESENTS
70mm
ENTERTAINMENTS
నేడే విడుదల
యాత్ర
PRODUCED BY VIJAY CHILLA & SHASHI DEVIREDDY
WRITTEN & DIRECTED BY MAHI V RAGHAV
DOP SATHYAN SOORYAN MUSIC K EDITOR SREEKAR PRASAD LYRICS SIRIVENNELA SEETHARAMA SASTRY
PRODUCTION DESIGN RAMAKRISHNA - MONIKA SOUND DESIGN SYNC CINEMA
CHOREOGRAPHER BRINDA SOUND MIXING KANNAN GANPAT
#YatraTheMovie /70mmEntertainments /70mmEntertains
Paytm CASHBACK


VYSHNAVEE FILMS PRESENTS
నేడే విడుదల
నేనే ముఖ్యమంత్రి


LAKSHMI PENDYALA PRESENTS
SAI KRISHNA FILMS
సీమరాజ
నేడే విడుదల
WRITTEN AND DIRECTED BY PONRAM
PRODUCED BY SAI KRISHNA PENDYALA



కల్పనా చిత్ర
SOUTHERN STAR
నేడే విడుదల
విచారణ
THE CRIME
BASED ON A TRUE STORY
కోనేరు కల్పన
NOMINATED FOR 2016 OSCAR
NATIONAL AWARD FOR 2016 BEST FILM


FROM THE DIRECTOR OF 1920 EVIL RETURNS, RAGINI MMS 2 & ALONE
WORLD WIDE RELEASING TODAY
VIIKING MEDIA AND ENTERTAINMENT PVT LTD PRESENTS
అమావాస్య
DIRECTED BY BHUSHAN PATEL
PRODUCED BY RAINA SACHIIN JOSHI, DIPEN AMIN


B. MADHU PRESENTS
LIGHTHOUSE MOVIE MAKERS LLP
RELIANCE
FEB 14TH RELEASE
KARTHI IN & AS
దేవ్
WRITTEN AND DIRECTED BY RAJATH RAVISHANKAR
PRODUCED BY S.LAKSHMAN KUMAR
#DEV


SVCC
SRI VENKATESWARA CINE CHITRA LLP
Mr. మజ్ను
BVSN PRASAD VENKY ATLURI
3 RD WEEK
U/A
Boys will be boys


THE WORLD IS WAITING FOR ALITA !
CAN'T WAIT TO SEE
I WANT TO BE LIKE ALITA, THAT WAS SO COOL
A VISUAL SPECTACLE
IT WILL LEAVE EVERYONE IN AWE
INCREDIBLE
TAKES FILMMAKING TO A WHOLE NEW LEVEL
అలిటా
బ్యాటిల్ ఏంజెల్
IN 3D IN TELUGU
ALITA BATTLE ANGEL IN ENGLISH & HINDI
IN CINEMAS TODAY
FOR ANDHRA & CEEDED CONTACT VISWACHITRA : 9849064165 / 0866 - 2578270


THIS THURSDAY 14TH FEB
EXCEL ENTERTAINMENT AND TIGER BABY PRESENT AN EXCEL ENTERTAINMENT PRODUCTION
GULLY BOY
APNA TIME AAYEGA
DIRECTED BY ZOYA AKHTAR
PRODUCED BY RITESH SIDHWANI, ZOYA AKHTAR & FARHAN AKHTAR
AN AA FILMS NATIONWIDE RELEASE
ADVANCE BOOKING OPENS TOMORROW

వడ్డీ రేటు తగ్గించిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

ముంబై: ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నిధుల సమీకరణ వ్యయ ఆధారిత వడ్డీ రేటు (ఎంసీఎల్‌ఆర్)ను 0.05 శాతం తగ్గించింది. ఆరు నెలల కాలపరిమితి కలిగిన రుణాలకు ఇది వర్తిస్తుంది. మిగతా కాలపరిమితి రుణాలపై వడ్డీ రేటును యథాతథంగా ఉంచింది. సవరించిన వడ్డీ రేటు గురువారం నుంచే అమల్లోకి వచ్చినట్టు బ్యాంకు తెలిపింది.

రిజర్వు బ్యాంకు కొత్త గవర్నరు శక్తికాంత దాస్ తన తొలి పరపతి విధాన ప్రకటనలోనే అటు ప్రభుత్వాన్ని, ఇటు పారిశ్రామిక వర్గాలను సంతృప్తి పరిచారు. కీలకమైన రెపో రేటును పావు శాతం తగ్గించి సంభ్రమాశ్చర్యపర్చారు. రెపో రేటును తగ్గించడమేగాక ద్రవ్యోల్బణం అదుపులో ఉంటే.. భవిష్యత్తులో మరింతగా తగ్గించడానికి రిజర్వు బ్యాంకు సిద్ధంగా ఉందన్న సంకేతాలు కూడా ఇచ్చారు. ప్రభుత్వం కోరుకున్నట్లు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు (ఎన్‌బీఎఫ్‌సీ) మద్దతు చర్యలు ప్రకటించారు. ఎన్నికల వేళ రైతులను ఆకర్షించడానికి హామీలేని రుణ పరిమితిని రూ.60 వేల మేరకు పెంచి రూ.1.60 లక్షలు చేశారు. రెపో రేటు తగ్గింపు మధ్య తరగతికి కూడా ఊరట కలిగించనుంది. గృహ, వాహన రుణాలపై వడ్డీ రేటు స్వల్పంగా తగ్గడానికి మార్గం సగమం అయింది. కీలక రేటును తగ్గించాలని పారిశ్రామిక వర్గాలు కోరుతున్నప్పటికీ.. శక్తికాంత దాస్ తొలి పరపతి విధానంలోనే తగ్గిస్తారని అధిక శాతం మంది ఊహించలేదు. అటు వంటి వారికి రిజర్వు బ్యాంకు గవర్నర్ ఆశ్చర్యాన్ని కలిగించారు. రెపో రేటు తగ్గింపు వల్ల బ్యాంకుల వద్ద నిధులు పెరగడానికి అవకాశం ఉంటుంది. బ్యాంకులిచ్చే రుణాలు పెరుగుతాయి. అది ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమవుతుంది.


డిప్యూటీ గవర్నర్లతో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

ముఖ్యాంశాలు

- రెపో రేటు 0.25 శాతం తగ్గింపు. 6.5% నుంచి 6.25%కి చేరిక
- రివర్స్ రెపో 6.25% నుంచి 6%కి తగ్గింపు
- సీఆర్‌ఆర్, ఎస్‌ఎల్‌ఆర్ యథాతథం
- మార్చి త్రైమాసికానికి ద్రవ్యోల్బణం 2.8%
- వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రథమార్థానికి 3.2-3.4%, ఆపై త్రైమాసికానికి 3.9%గా అంచనా
- 2018-19లో జీడీపీ వృద్ధి 7.2 శాతం
- వచ్చే ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 7.4 శాతం
- కార్పొరేట్ బాండ్ మార్కెట్లో ఎఫ్‌పీఐల పెట్టుబడులపై పరిమితి ఎత్తివేత
- పేమెంట్ గేట్‌వే సర్వీస్ ప్రొవైడర్స్, పేమెంట్ అగ్రిగేటర్స్‌పై త్వరలో చర్చాపత్రం
- ఏప్రిల్ 2-4 తేదీల్లో తదుపరి సమీక్ష

తొలిసారే మెప్పించారు!

రెపో రేటు పావు శాతం తగ్గింపు.. ఏడాదిన్నర తర్వాత కీలక నిర్ణయం

మున్ముందు మరింత తగ్గించే అవకాశం.. గృహ, వాహన రుణాల వడ్డీ భారం తగ్గే వీలు

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆరో ద్వైమాసిక ద్రవ్యపరపతి సమీక్షలో రిజర్వు బ్యాంకు కీలక వడ్డీ రేట్లను పావు (0.25) శాతం తగ్గించింది. దాంతో బ్యాంకులకు వర్తించే స్వల్పకాలిక వడ్డీ (రెపో) రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. అలాగే, బ్యాంకుల నుంచి తీసుకునే నిధులపై ఆర్‌బీఐ చెల్లించే వడ్డీ (రివర్స్ రెపో) రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్), చట్టబద్ధ ద్రవ్య నిష్పత్తి (ఎస్ఎల్ఆర్)లను మాత్రం యథాతథంగా కొనసాగించింది. ప్రస్తుతం సీఆర్ఆర్ 4 శాతం, ఎస్ఎల్ఆర్ 19.25 శాతంగా ఉన్నాయి. ఆర్‌బీఐ రెపో రేట్లను తగ్గించడం 18 నెలల (2017 ఆగస్టు) తర్వాత మళ్లీ ఇదే మొదటిసారి. వరుసగా గత మూడు సమీక్షల్లో రెపో రేటును యథాతథంగా కొనసాగించిన ఆర్‌బీఐ.. అంతక్రితం రెండు సమీక్షల్లో పావు శాతం చొప్పున మొత్తం అరశాతం పెంచింది. తాజా సమీక్షలో ఆర్‌బీఐ వడ్డీ రేట్ల భవిష్యత్ వైఖరిని సైతం 'ఆచి తూచి పెంపు' నుంచి 'తటస్థం' స్థాయికి సవరించింది. తాజా సమీక్షలో రెపో రేట్ల తగ్గింపుతో బ్యాంకులు, ఇతర ఆర్థిక సేవల సంస్థలు సైతం గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలున్నాయి. చౌక రుణాలు బ్యాంకింగ్ రంగంలో రుణాల వృద్ధితోపాటు జీడీపీకి సైతం ఊతమివ్వనున్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

ద్రవ్యోల్బణం దిగివస్తోంది..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికాని(జనవరి-మార్చి)కి రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణం అంచనాను 2.8 శాతానికి సవరించింది ఆర్‌బీఐ. అంతేకాదు, వచ్చే ఆర్థిక సంవత్సరం(2019-20) ప్రథమార్ధాని(ఏప్రిల్-సెప్టెంబరు)కి సైతం అంచనాను 3.2-3.4 శాతానికి సవరించింది. ఆపై త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో 3.9శాతంగా ఉండవచ్చని అంటోంది. "ద్రవ్యోల్బణ సూచీ గమనాన్ని పలు అంశాలు ప్రభావితం చేయనున్నాయి. ఆహార ధరల ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గుతూ వస్తోంది. పలు ఆహారోత్పత్తులు ప్రతి ద్రవ్యోల్బణ బాటపట్టాయి. చిరుధాన్యాల ధరలు కూడా గణనీయంగా తగ్గాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా పలు ఆహార ధాన్యాల సరఫరా డిమాండ్‌కు మించిపోతోంది" అని సమీక్ష నివేదికలో ఆర్‌బీఐ పేర్కొంది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి (2 శాతం అటు, ఇటుగా) కట్టడి చేయాలని ఆర్‌బీఐకి కేంద్రం లక్ష్యాన్ని నిర్దేశించింది.

వచ్చేసారి 7.4 శాతం వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని(2018-19)కి జీడీపీ వృద్ధి అంచనాను ఆర్‌బీఐ 7.4 శాతం నుంచి 7.2 శాతానికి తగ్గించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం(2019-20)లో 7.4 శాతానికి ఎగబాకవచ్చని అంటోంది. 2019-20 ప్రథమార్ధం(ఏప్రిల్-సెప్టెంబరు)లో వృద్ధి రేటు 7.5 శాతంగా నమోదు కావచ్చని అంచనా వేసింది. బ్యాంకుల రుణ వృద్ధి, ఇతర రంగాల్లోకి నిధుల ప్రవాహం జీడీపీ వృద్ధికి తోడ్పడనున్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లో మందగిస్తున్న డిమాండ్ ప్రతికూలంగా పరిణమించవచ్చని ఆర్‌బీఐ పేర్కొంది.



"ధరలు తగ్గుముఖం పట్టడంతో ఈసారి సమీక్షలో వడ్డీ రేట్ల తగ్గింపునకు వెసులుబాటు లభించింది. ద్రవ్యోల్బణం అంచనాల మేరకే పరిమితమైతే భవిష్యత్‌లో వడ్డీ రేట్లను మరింత తగ్గించేందుకు అవకాశం లభిస్తుంది. వచ్చే ఏడాది కాలంలో రిటైల్ ధరల సూచీ 3.9-4 శాతం దిగువకు పరిమితమైతే గనుక వడ్డీ రేట్లను తగ్గిస్తాం.

- శక్తికాంత దాస్, ఆర్‌బీఐ గవర్నర్





రిజర్వు బ్యాంకు బల్క్ డిపాజిట్లను రూ.ఒక కోటి నుంచి రూ.2 కోట్లకు పెంచడంతోపాటు ఎలాంటి హామీ అవసరం లేకుండా రైతులకు ఇచ్చే రుణ పరిమినిఇ రూ.1 లక్ష నుంచి రూ.1.60 లక్షలకు పెంచింది. ఈ రెండూ చాలా ముఖ్యమైన నిర్ణయాలు.

- దినేష్ ఖరా, ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్

ఇంటి రుణ భారం తగ్గుతుంది!

బ్యాంకుల నుంచి గృహ రుణం తీసుకున్న వారికి శుభవార్త. రానున్న కాలంలో గృహ రుణంపై మీరు చెల్లించే నెలవారీ వాయిదా (ఈఎంఐ) భారం తగ్గే అవకాశం ఉంది. రిజర్వు బ్యాంకు రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించడమే ఇందుకు కారణం. ఇదే స్థాయిలో బ్యాంకులు కూడా తమ గృహ రుణంపై ఫ్లోటింగ్ వడ్డీ రేటును తగ్గిస్తే ఆ మేరకు ఈఎంఐ భారం తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గినప్పుడు బ్యాంకులు కూడా నిధుల సేకరణ వ్యయ ఆధారిత వడ్డీ రేటు (ఎంసీఎల్ఆర్-కనీస వడ్డీ రేటు)ను తగ్గిస్తుంటాయి. దీని ఫలితంగా ఎంసీఎల్ఆర్‌తో సంబంధం ఉన్న రుణగ్రహీతలపై వడ్డీ భారం తగ్గుతుంది. నిత్యావసర సరుకుల ధరలు మండిపోవడం, ఇతర వ్యయాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈఎంఐలు చెల్లించడం కూడా చాలా మందికి భారంగా మారుతోంది. ఈ వడ్డీ భారాన్ని దృష్టిలో ఉంచుకునే చాలా మంది కొత్త ఇంటిని కొనుగోలు చేసేందుకు వెనుకాడుతున్నారని రియల్టీ వర్గాలు చెబుతున్నాయి. ఫలితంగా గృహాల కొనుగోళ్లు మందగించాయంటున్నారు. గత ఏడాది కాలంలో రెపో రేటును ఆర్‌బీఐ 0.50 శాతం మేర పెంచడంతో గృహ రుణగ్రస్తులపై ఈఎంఐ భారం మరింతగా పెరిగింది. ఇప్పుడు రెపో రేటు తగ్గడం మూలంగా బ్యాంకులు వడ్డీ రేటును తగ్గిస్తే వీరికి కాస్త ఉపశమనం లభించనుంది. రానున్న కాలంలోనూ వడ్డీ రేట్లు మరింతగా తగ్గుతాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగానికి బడ్జెట్‌లో మంచి ప్రోత్సాహకాలు లభించాయి. ఇప్పుడు వడ్డీ రేట్లు తగ్గుతున్నాయి. ఇవన్నీ వినియోగదారుల్లో సెంటిమెంట్ సానుకూలంగా మారడానికి దోహదపడతాయని సీబీఆర్ఈ చైర్మన్, సీఈఓ (భారత్, ఆగ్నేయాసియా, పశ్చిమాసియా, ఆఫ్రికా) అన్షుమన్ మేగజైన్ తెలిపారు.

రుణ మొత్తం	రూ.30,00,000
రుణ కాలపరిమితి	20 ఏళ్లు
ప్రస్తుత వడ్డీ రేటు	8.80 శాతం
ప్రస్తుత ఈఎంఐ	రూ.26,607.10
కొత్త వడ్డీ రేటు	8.55 శాతం
కొత్త ఈఎంఐ	రూ.26,129.71
తగ్గే ఈఎంఐ	రూ.477.39

ఎన్‌బీఎఫ్‌సీ విభాగాల విలీనం

ఎన్‌బీఎఫ్‌సీ రంగ సమన్వయ ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆర్‌బీఐ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్‌బీఎఫ్‌సీ రంగంలోని ప్రధాన విభాగాలైన అసెట్ ఫైనాన్స్ కంపెనీలు (ఏఎఫ్‌సీ), రుణ కంపెనీలు, పెట్టుబడి కంపెనీలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనుకుంటోంది. ఇందుకు సంబంధించి నెలాఖరుకల్లా మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. అలాగే కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలు (సీఐసీ) మినహాయించి మిగతా ఎన్‌బీఎఫ్‌సీలన్నింటికీ రేటింగ్ ఏజెన్సీలిచ్చే రిస్క్ వెయిటేజీ ఆధారంగా బ్యాంకులు రుణాలివ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు సైతం ఈనెల చివరికల్లా విడుదల కానున్నాయి.

రైతులకు మరింత ఊరట

చిన్న, సన్నకారు రైతులకు లబ్ధి చేకూర్చేలా తనఖా అవసరం లేని పంట రుణాల పరిమితిని రూ.లక్ష నుంచి రూ.1.60 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ద్రవ్యోల్బణంతోపాటు పెరిగిన సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ పేర్కొంది. ఇందుకు సంబంధించి సర్క్యులర్‌ను త్వరలోనే విడుదల చేయనుంది. దేశంలో వ్యవసాయ రుణాలను సమీక్షించడంతోపాటు వ్యవహారిక విధాన పరిష్కారాన్ని కనుగొనేందుకు ఇంటర్నల్ వర్కింగ్ గ్రూప్ (ఐడబ్ల్యూజీ)ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది.

దివాలా సంస్థల బిడ్డర్లకు మరో వెసులుబాటు

దివాలా కంపెనీల కొనుగోలుకు ప్రయత్నించే వారు ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ (ఈసీబీ) ద్వారా నిధులు సేకరించేందుకు అనుమతించాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

బల్క్ డిపాజిట్ పరిమితి రూ.2 కోట్లకు పెంపు

బ్యాంకులకు నిధుల సేకరణలో మరింత వెసులుబాటు కల్పించేందుకు వీలుగా బల్క్ డిపాజిట్‌గా పరిగణించే పరిమితిని రూ.కోటి నుంచి రూ.2 కోట్లకు పెంచింది ఆర్‌బీఐ. ప్రస్తుతం బ్యాంకులు బల్క్ డిపాజిట్లపై చిన్న మొత్తాల్లో, స్వల్పకాలిక డిపాజిట్ల కంటే అధిక వడ్డీ రేటు ఆఫర్ చేస్తుంటాయి. ఇక అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌ల కోసం అంబ్రెల్లా ఆర్గనైజేషన్(యూఓ)ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ లిమిటెడ్ (ఎన్ఏఎఫ్‌సీయూబీ) ఈ ప్రతిపాదన చేసింది. చెల్లింపుల వ్యవస్థలోని ఇంటర్మీడియెట్ సంస్థలైన పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్లు, పేమెంట్ అగ్రిగేటర్లకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలపైన త్వరలోనే చర్చా పత్రం విడుదల చేయనున్నట్లు నియంత్రణ మండలి వెల్లడించింది.

ద్రవ్య కొరత లేకుండా చూస్తాం..

ఏ రంగంలోనూ ద్రవ్య కొరత లేకుండా చూస్తామని ఆర్‌బీఐ హామీ ఇచ్చింది. "మార్కెట్లో ద్రవ్య లభ్యతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ఏ రంగంలోనూ ద్రవ్య కొరత సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాం" అని శక్తికాంత దాస్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌తో ఇప్పటివరకు ఆర్‌బీఐ రూ.2.36 లక్షల కోట్లు సమకూర్చింది.

కొచ్చర్ కేసు.. చట్టం చూసుకుంటుంది

క్విడ్ ప్రోకో (నీకిది, నాకది) ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈఓ, ఎండీ చందా కొచ్చర్ కేసును చట్టం చూసుకుంటుందని ఆర్‌బీఐ పేర్కొంది. ప్రభుత్వ దర్యాప్తు ఏజెన్సీలే తగిన చర్యలు తీసుకుంటాయంది. తమ నిబంధనలు అతిక్రమించిన సందర్భాల్లోనే ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటుందని గవర్నర్ అన్నారు.

గృహాలకు గిరాకీ

నగదు లభ్యతను పెంచాలి: రియల్టర్లు

ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో గృహాలకు గిరాకీ పెరిగే అవకాశం ఉందని రియల్టర్లు, కన్సల్టెంట్లు అంటున్నారు. అయితే నగదు లభ్యత సమస్యగా ఉందని, ఎన్‌బీఎఫ్‌సీలు, హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీల వద్ద నగదు లభ్యతను పెంచే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రెపో రేటును తగ్గిస్తూ ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ జాక్సే షా స్వాగతించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గడం వల్ల గృహాలకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. గత బడ్జెట్‌లో రియల్ ఎస్టేట్‌కు ప్రోత్సాహకాలు లభించాయని, ఇప్పుడు రెపో రేటు తగ్గింపు వల్ల ఈ రంగానికి మేలు జరుగుతుందని అనరాక్ చైర్మన్ అనుజ్ పూరి తెలిపారు. రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ప్రాపర్టీ కొనుగోలుదారుల్లో సెంటిమెంట్ మరింత మెరుగుపడుతుందన్నారు. ఆర్‌బీఐ రెపో రేటును 0.50 శాతం పెంచడం వల్ల గత ఏడాది కాలంలో గృహ రుణ వడ్డీ రేట్లు 5-7 శాతం పెరిగాయన్నారు. ఎన్‌బీఎఫ్‌సీల్లో నగదు సంక్షోభం కారణంగా రియల్టీ రంగం ఆందోళన చెందుతోందని చెప్పారు. రేట్ల తగ్గింపుతో మొత్తం సెంటిమెంట్ మెరుగుపడుతుందని, రికవరీ బాటలో ఉన్న గృహ మార్కెట్‌కు మరింత ఊతం లభిస్తుందని జేఎల్ఎల్ ఇండియా సీఈఓ రమేష్ నాయర్ తెలిపారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో గృహ రుణాలు మరింత చవకగా మారుతాయని, డెవలపర్లు గృహ నిర్మాణాల కోసం ముందడుగు వేసే అవకాశం ఉంటుందని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఇండియా కంట్రీ హెడ్, ఎండీ అన్షుల్ జైన్ తెలిపారు. రెపో రేటు తగ్గింపు వల్ల రియల్ ఎస్టేట్ రంగానికి కచ్చితంగా ప్రయోజనం కలుగుతుందని టాటా రియల్టీ ఎండీ, సీఈఓ సంజయ్ దత్ తెలిపారు. ఎన్‌బీఎఫ్‌సీ రం గంలో నగదు సంక్షోభ పరిస్థితులను తక్షణమే పరిష్కరించాలన్నారు. బ్యాంకులు రెపో రేటు తగ్గింపు ప్రయోజనాన్ని గృహ కొనుగోలుదారులకు అందిస్తాయని భావిస్తున్నామని, ఇది జరిగితే రియల్టీ రంగ వృద్ధికి దోహదపడుతుందని సెంచురీ రియల్ ఎస్టేట్ ఎండీ రవీంద్ర పాయ్ తెలిపారు. ఎన్‌సీఆర్ రీజియన్‌లో రెండు లక్షలకు పైగా అమ్ముడుపోని ఇళ్లు ఉన్నట్టు రియల్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించడం వల్ల గృహ రుణాలు చవకగా మారితే కొనుగోలుదారుల సంఖ్య పెరుగుతుందని ఈ ప్రాంతంలోని రియల్టీ సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు.



లంబోర్ఘినీ హురాకాన్ ఎవో విడుదల

ప్రపంచంలోనే ముందుగా భారత్‌లోకి.. ధర రూ.3.73 కోట్లు

న్యూఢిల్లీ : ఇటలీకి చెందిన సూపర్ స్పోర్ట్స్ కార్ల కంపెనీ లంబోర్ఘినీ.. హురాకాన్ ఎవో కారును భారత మార్కెట్‌లోకి తెచ్చింది. ఈ కారును మార్కెట్‌లో ప్రవేశపెట్టిన తొలి దేశం భారత్. దేశంలో దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.3.73 కోట్లు. గత ఏడాది ఉరుస్ కారును భారత మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ కొత్తతరం కస్టమర్లను చేరువ చేస్తుందని భావిస్తున్నట్టు కంపెనీ తెలిపింది. బహ్రెయిన్‌లో హురాకాన్ ఎవో కారును తొలిసారిగా సందర్శకుల కోసం ఆవిష్కరించిన తర్వాత ప్రపంచంలో వాణిజ్య పరంగా విడుదల చేసిన తొలి దేశం భారత్ అని, ఈ మార్కెట్‌కు తాము ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని లంబోర్ఘినీ సీఈఓ (ఏపీఏసీ) మాటియో ఆర్టెంజీ తెలిపారు. భారత మార్కెట్‌పై కంపెనీ ఎంతో బుల్లిష్‌గా ఉందని లంబోర్ఘినీ ఇండియా అధిపతి శరద్ అగర్వాల్ చెప్పారు. ఇలాంటి కార్లకు డిమాండు మెట్రోలతో పాటు ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించిందని, తొలితరం పారిశ్రామికవేత్తలు తమ కస్టమర్లలో అధికంగా ఉన్నారని తెలిపారు. భారత మార్కెట్‌లో ఈ ఏడాది అమ్మకాలు 60 శాతం పెరుగుతాయని, వచ్చే నాలుగైదేళ్ల కాలంలో 15 అగ్రగామి మార్కెట్లలో భారత్ ఒకటవుతుందన్నారు.

ప్రీక్లాంప్సియా నిర్ధారణకు 'లుమెల్లా'

హైదరాబాద్ సిటీ (ఆంధ్రజ్యోతి): ఒకే ఒక రక్తం చుక్కతో ప్రీక్లాంప్సియాను గుర్తించే ఆధునిక పరికరం అందుబాటులోకి వచ్చింది. ప్రీక్లాంప్సియాను నిర్ధారించే 'లుమెల్లా' కిట్‌ను డయాబెటోమిక్స్ సంస్థ చెర్మన్ వరప్రసాద్‌రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ పరీక్ష ద్వారా గర్భిణుల్లో అధిక రక్తపోటు కారణంగా వచ్చే ప్రీక్లాంప్సియా జబ్బును నిర్ధారించి పుట్టబోయే బిడ్డలను ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ ప్రతిభ తెలిపారు. ప్రీక్లాంప్సియా జబ్బు వల్ల పుట్టబోయే పిల్లలకు ఎదుగుదలలో అవరోధం ఏర్పడుతుందని వారు చెప్పారు. ఈ జబ్బు వల్ల గర్భం విచ్చినం కావడం, పిల్లల అవయవాలు ఎదుగుదల లేకపోవడం, నెలలు నిండకుండా శిశు జననం, తక్కువ బరువుతో పుట్టడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. కొన్ని సార్లు శిశువు చనిపోయే ముప్పు ఉంటుందన్నారు. ఈ జబ్బును లుమెల్లా కిట్ ద్వారా ముందే గుర్తించి తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యం అందించే వీలుంటుందన్నారు. ఈ పరికరంతో గర్భిణికి 16, 20, 28 వారాల్లో పరీక్ష చేయవచ్చునని, ఈ పరీక్షకు ప్రస్తుతం రూ.1,200 నుంచి రూ.1,400 వరకు ఖర్చవుతుందని అంటున్నారు.

హోండా స్పెషల్ ఎడిషన్ కార్లు

హోండా కార్స్ ఇండియా అత్యంత ఆదరణ పొందిన అమేజ్, జాజ్, డబ్ల్యూఆర్-వీ స్పెషల్ ఎడిషన్ కార్లు మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ మూడు కార్లు మరింత ఆకర్షణీయంగా ఉండే వెలుపలి భాగంతో పాటుగా సరికొత్త లోపలి యుటిలిటీ ఫీచర్లతో మార్కెట్‌లోకి వచ్చాయి. అందులో అమేజ్ కారు పెట్రోల్ వెర్షన్ ధర రూ.7.86 లక్షలు కాగా, డీజిల్ వెర్షన్ ధర 8.96 లక్షలు. అలాగే డబ్ల్యూఆర్-వి ధర రూ.9.35 లక్షలు (పెట్రోల్), రూ.10.48 లక్షలు (డీజిల్) ఉన్నాయి. జాజ్ పెట్రోల్ సీవీటీ పవర్ ట్రెయిన్ ధర రూ.9.22 లక్షలు.

ఆర్సెలార్ మిట్టల్ ఆదాయంలో 16% వృద్ధి



లండన్: ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ డిసెంబరు త్రైమాసికంలో నికరాదాయంలో 15.53 శాతం వృద్ధిని ప్రకటించింది. అమ్మకాలు పెరగడంతో కంపెనీ 119 కోట్ల డాలర్ల ఆదాయం పొందినట్టు తెలిపింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 103 కోట్ల డాలర్లుంది. జనవరి-డిసెంబరు ఆర్థిక సంవత్సరం పాటించే ఈ కంపెనీ డిసెంబరు 31వ తేదీతో ముగిసిన ఏడాది కాలంలో 12.7 శాతం వృద్ధితో 510 కోట్ల నికరాదాయం ప్రకటించింది. కాగా డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ 1832 కోట్ల అమ్మకాలు సాధించింది. 2018 తమకు వ్యవహారికంగాను, ఆర్థిక వ్యూహపరంగాను సానుకూల సంవత్సరమని, కంపెనీ చైర్మన్ లక్ష్మీనివాస్ మిట్టల్ తెలిపారు. కీలక మార్కెట్లన్నింటిలోనూ కంపెనీ అగ్రస్థానానికి చేరిందని ఆయన చెప్పారు. ఎస్సార్ స్టీల్ కొనుగోలు భారత మార్కెట్‌లో త్వరితగతిన విస్తరించేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. అలాగే బ్రెజిల్‌కు చెందిన వోటోరాంటిమ్, ఇటలీకి చెందిన ఇల్వాల కొనుగోలు 2018లోనే పూర్తి చేయగలిగామని, అవి కూడా తమ వృద్ధికి దోహదపడతాయని మిట్టల్ తెలిపారు.

బెంగాల్‌లో రిలయన్స్ రూ. 10 వేల కోట్ల పెట్టుబడి



కోల్‌కతా: కార్పొరేట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ పశ్చిమ బెంగాల్‌లో మరో రూ.10 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నట్టు ప్రకటించింది. బెంగాల్ గ్లోబల్ వ్యాపార సదస్సులో మాట్లాడిన కంపెనీ చైర్మన్ ముకేశ్ అంబానీ ఈ విషయం తెలిపారు. ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే తమ పెట్టుబడులు రూ.28 వేల కోట్ల మేరకు ఉన్నాయని, మరో రూ.10 వేల కోట్ల పెట్టుబడి ప్రణాళిక విషయంలో తాము దృఢంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ పెట్టుబడిలో అధిక శాతం రిలయన్స్ జియో నెట్‌వర్క్‌లో పెట్టనున్నామని, దాంతో తాము రాష్ట్ర జనాభాలో నూరు శాతానికి సేవలు విస్తరించ గలుగుతామని తెలిపారు. 2016 సంవత్సరంలో తాము రూ.4500 కోట్లు ఇన్వెస్ట్ చేశామని, దాంతో ఇప్పుడు బెంగాల్‌లో తమ పెట్టుబడుల విలువ రూ.28 వేల కోట్లకు చేరిందని ఆయన చెప్పారు. తమ మొత్తం పెట్టుబడుల్లో బెంగాల్ వాటా పదో వంతుకి చేరిందని ముకేశ్ అన్నారు. బెంగాల్‌లో ప్రస్తుతం తమ సంస్థ 500 రిలయన్స్ రిటైల్ స్టోర్స్, 46 పెట్రో పంపులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం గల గిడ్డంగి వసతులు కలిగి ఉన్నదన్నారు. కోల్‌కతాలోని నికోన్ వ్యాలీలో అత్యాధునిక డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ ఏడాది చివరి కల్లా జియో పాయింట్ల సంఖ్య 350 నుంచి 1000కి పెంచనున్నట్టు తెలిపారు. దీంతో దేశంలోని తమ కవరేజ్ కలిగి ఉన్న గ్రామాలన్నింటికి డిజిటల్ అనుసంధానం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

టాటా మోటార్స్ నష్టం రూ. 26,961 కోట్లు



ఒక త్రైమాసికంలో అత్యధిక నష్టం

న్యూఢిల్లీ: ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ 2018-19 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.26,960.80 కోట్ల భారీ నష్టం ప్రకటించింది. కంపెనీ చరిత్రలో ఒక త్రైమాసికంలో ఇంత భారీ నష్టం ప్రకటించడం ఇదే ప్రథమం. టాటా మోటార్స్ వరుసగా మూడు త్రైమాసికాలుగా నష్టాలు ప్రకటిస్తూనే ఉంది. గత ఏడాది అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ రూ.1,214.60 కోట్ల లాభం ఆర్జించింది. బ్రిటన్‌కు చెందిన అనుబంధ సంస్థ జాగ్వార్ లాండ్‌రోవర్ (జేఎల్ఆర్) ఆర్థిక కష్టాలు తమ లాభదాయకతను దెబ్బ తీశాయని కంపెనీ ప్రకటించింది. జేఎల్ఆర్‌కు చెందిన ఆస్తుల సద్వినియోగం కారణంగా ఈ నష్టం భరించాల్సివచ్చినట్టు తెలిపింది. జేఎల్ఆర్ చెందిన 310 కోట్ల డాలర్ల (రూ.27,838 కోట్లు) భారాన్ని ఒక అసాధారణ పద్దు కింద తాము భరించాల్సివచ్చిందని తెలిపింది. మొత్తం మీద జేఎల్ఆర్ పన్ను చెల్లింపుల ముందు నష్టం 340 కోట్ల పౌండ్లుగా నమోదైనట్టు పేర్కొంది. జేఎల్ఆర్ ఆదాయాలు ఒక శాతం తగ్గి 620 కోట్ల పౌండ్లుగా నమోదయ్యాయి. అయితే టాటా మోటార్స్ ఆదాయం మాత్రం మూడో త్రైమాసికంలో 4.36 శాతం పెరిగి రూ.77,582.71 కోట్లకు చేరింది. కంపెనీ స్టాండ్ అలోన్ ఆదాయం రూ.16,186.15 కోట్లు కాగా నికరలాభం రూ.617.62 కోట్లు. కంపెనీ దేశీయ అమ్మకాలు బలంగా ఉన్నాయని, మార్కెట్ వాటా పెంచుకోవడంతోపాటు లాభదాయకమైన వృద్ధిని నమోదు చేయగలిగామని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ చెప్పారు. తాము అమలుపరుస్తున్న టర్న్ అరౌండ్ 2.0 వ్యూహం మంచి ఫలితాలనిస్తున్నదని, వరుసగా కొత్త వాహనాలు మార్కెట్‌లో విడుదల చేయగలుగుతున్నామని ఆయన అన్నారు. అయితే జేఎల్ఆర్ మార్కెట్ పరిస్థితులు ప్రత్యేకించి చైనా మార్కెట్ పెను సవాలుగానే ఉన్నట్టు చెప్పారు.

బీఎస్ఈలో గురువారం కంపెనీ షేరు 2.64 శాతం వృద్ధితో రూ.182.90 వద్ద ముగిసింది.

దెబ్బతీసిన లాభాల స్వీకారం

పైకెగిసి పడి 4 పాయింట్ల నష్టంతో ముగిసిన సెన్సెక్స్



ముంబై: ఆర్‌బీఐ అందరినీ ఆశ్చర్యపరుస్తూ రెపో రేటును 0.25 శాతం తగ్గించడంతో స్టాక్ మార్కెట్ లాభాలబాట నడుమ ఊగిసలాడింది. గరిష్ఠ స్థాయిల్లో లాభాల స్వీకరణకు మదుపరులు పరుగులు తీయడం మార్కెట్‌ను తిరోగమనంలోకి నెట్టింది. ప్రధానంగా వడ్డీ రేట్ల ప్రభావానికి గురయ్యే కంపెనీల షేర్లు ఆర్‌బీఐ పాలసీ అనంతరం లాభాలు నష్టాల మధ్య భారీగా ఊగిసలాడాయి. వడ్డీ రేట్ల తగ్గింపును మార్కెట్ ఇప్పటికే డిస్కౌంట్ చేసినందు వల్ల ఇటువంటి ఊగిసలాట చోటు చేసుకున్నట్టు మార్కెట్‌వర్గాలు చెబుతున్నాయి. రియల్టీ ఇండెక్స్ 0.02 శాతం నష్టపోగా బ్యాంకెక్స్ 0.04 శాతం, ఆటో ఇండెక్స్ 1.77 శాతం లాభంతో ముగిశాయి. ఉదయం సుమారు 200 పాయింట్లు పైకి దూసుకుపోయిన సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 4.14 పాయింట్ల నష్టంతో 36971.09 పాయింట్ల వద్ద క్లోజయింది. నిఫ్టీ ఇందుకు భిన్నంగా 6.95 పాయింట్ల లాభంతో 11069.40 వద్ద ముగిసింది. మార్కెట్ కీలక మానసిక అవధులకు సమీపంలో ఉన్న వాతావరణంలో లాభాల స్వీకరణ చేయడానికి అందరూ ప్రాధాన్యం ఇచ్చారని క్యాపిటల్ ఎయిమ్ ప్రిన్సిపల్ విభాగం అధిపతి దేబబ్రత భట్టాచార్య అన్నారు. అయితే ఆర్‌బీఐ పాలసీ మార్కెట్లకు సానుకూలమేనని, కాని రానున్న సార్వత్రిక ఎన్నికల కారణంగా కూడా మార్కెట్లో అప్రమత్త వైఖరి నెలకొన్నదని ఎపిక్ రీసెర్చ్ సీఈఓ ముస్తఫా నదీమ్ అన్నారు.

➡ రేట్ల ప్రభావానికి లోనయ్యే షేర్లలో అశోక్ లేలాండ్ (6.18 శాతం), అపోలో టైర్స్ (4.27 శాతం), ఐషర్ మోటార్స్ (3.35 శాతం), మదర్సన్ సుమి (3.09 శాతం), బజాజ్ ఆటో (3.03 శాతం), టీవీఎస్ మోటార్ (2.64 శాతం), టాటా మోటార్స్ (2.64 శాతం) లాభపడ్డాయి. భారత్ ఫోర్జ్, హీరో మోటో కార్ప్, మారుతీ సుజుకీ, మహీంద్రా కూడా లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ విభాగంలోని ఇండస్ ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా నష్టాల్లో ముగిశాయి.

➡ రియల్టీ షేర్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. సన్‌టెక్ రియాల్టీ, మహీంద్రా లైఫ్ స్పేస్ డెవలపర్స్, ఫినిక్స్ మిల్స్, గోద్రెజ్ ప్రాపర్టీస్ షేర్లు ఒక మోస్తరు లాభాల్లో ముగియగా ఇండియా బుల్స్ రియల్ ఎస్టేట్ (3.66 శాతం), శోభా లిమిటెడ్ నష్టాల్లో ముగిసింది.

ఆగని ఆర్‌కామ్ పతనం

దివాలా ప్రకటనకు వెళ్లాలన్న నిర్ణయం కారణంగా అనిల్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీల షేర్లన్నీ భారీ నష్టాలు చవిచూశాయి. ఈ గ్రూప్ షేర్లు వరుస నష్టాల బారి నుంచి బయటపడలేదు. రిలయన్స్ ఇన్‌ఫ్రా 28.05 శాతం, రిలయన్స్ పవర్ (21.96 శాతం), రిలయన్స్ క్యాపిటల్ (19.17 శాతం) భారీగా నష్టపోగా రిలయన్స్ నేవల్ అండ్ ఇంజనీరింగ్ 5.35 శాతం నష్టపోయింది. ఆర్‌కామ్ బుధవారం మినహా దిగజారుతూనే ఉంది. బీఎస్ఈలో ఒక దశలో 10.40 శాతం నష్టపోయి రూ.4.91కి దిగజారిన ఈ షేరు చివరికి 5.29 శాతం నష్టంతో రూ.5.19 వద్ద ముగిసింది. గ్రూప్ కంపెనీలన్నింటి షేర్లలోనూ భారీ నష్టాలు నమోదయ్యాయి.

మైనర్ అప్రమత్తత, నిరోధం 11100

టెక్ వ్యూ

నిఫ్టీ అప్‌ట్రెండ్‌లో ప్రారంభమై 11100 వరకు వెళ్లినా ఇంట్రాడే రియాక్షన్‌లో పడి అనిశ్చిత ధోరణిని ప్రదర్శించింది. డే గరిష్ఠ, కనిష్ఠ స్థాయిలకు నడుమన ముగియడం మరింత కన్సాలిడేషన్ ఉండవచ్చుననేందుకు సంకేతం. ఆరు రోజుల ర్యాలీలో పతాక స్థాయిగా మానసిక అవధి 11000ని దాటినందు వల్ల ఏర్పడిన స్వల్ప పుల్‌బ్యాక్ రియాక్షన్ ఇది. వచ్చే వారంలో కూడా అప్‌ట్రెండ్ కొనసాగాలంటే ఈ స్థాయి కన్నా పైన పటిష్ఠంగా క్లోజ్ కావడం అవసరం.

శుక్రవారం స్థాయిలివే...

నిరోధం : 11100 **మద్దతు : 11000**

- ప్రధాన మద్దతు స్థాయి 11000కన్నా దిగజారితే స్వల్పకాలిక బలహీనత ప్రదర్శిస్తుంది. మరో ప్రధాన మద్దతు స్థాయి 10900. అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్ ముప్పు ఎదుర్కొంటుంది.
- ప్రధాన నిరోధం 11100. మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమించాలంటే ఈ స్థాయికన్నా పైన పటిష్ఠంగా క్లోజ్ కావాలి.

■ వి.సుందర్ రాజా

మిడ్‌సెషన్ నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి: మాఘ శుక్ల చవితి **నక్షత్రం:** పూర్వాభాద్ర/ఉత్తరాభాద్ర

అశ్విని, మఖ, మూల/భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్ర జాతకులు, మేష, సింహ రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 11069.40 (+6.95)

ట్రెండ్ మార్పు వేళలు : 2.57 గంటలు

ధోరణి : నిఫ్టీ ఫ్యూచర్స్ నిస్తేజంగా ప్రారంభమై 9.30 నుంచి 11.15 వరకు మెరుగ్గా ట్రేడ్ కావచ్చు. అదే ధోరణిలో ట్రేడవుతూ తదుపరి 1.45 వరకు, తిరిగి చివరిలోను మెరుగ్గా ట్రేడ్ కావచ్చు. ఆ తర్వాత 11.08 నుంచి 1.05 వరకు నిస్తేజంగా ఉండి చివరిలో మరోసారి మెరుగ్గా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం : నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 11.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 11.30 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ఒంటిగంట సమయంలో క్లోజ్ చేసుకోవాలి. ఆ తర్వాత తిరిగి ఎటిపికన్నా పైన ఉంటే మరిన్ని లాంగ్ పొజిషన్లు తీసుకుని 3 గంటల సమయంలో క్లోజ్ చేసుకోవలసి ఉంటుంది.

నిరోధం : 11110, 11145

మద్దతు స్థాయిలు : 11030, 10995

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

అరబిందో ఫార్మా లాభం రూ. 712 కోట్లు

» ఒక్కో షేరుపై 125 శాతం డివిడెండ్

హైదరాబాద్: అరబిందో ఫార్మా మూడో త్రైమాసిక (అక్టోబరు-డిసెంబరు) లాభం 19.69 శాతం పెరిగి రూ.712.2 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఔషధ విక్రయాలు పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. అంతక్రితం ఏడాది ఇదే కాలానికి రూ.595 కోట్ల లాభం ప్రకటించింది. సమీక్షాకాలానికి అరబిందో ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.4,336.11 కోట్ల నుంచి రూ.5,269.67 కోట్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి షేర్ హోల్డర్లకు రూపాయి ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.1.25 (125 శాతం) మధ్యంతర డివిడెండ్ చెల్లించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అన్ని సెగ్మెంట్లు, మార్కెట్లలో విక్రయాలు పుంజుకోవడంతో కంపెనీ మూడో త్రైమాసికం ఆదాయం 22 శాతం వృద్ధి నమోదు చేసుకోగలిగిందని అరబిందో ఫార్మా ఎండీ ఎన్ గోవింద రాజన్ అన్నారు. గురువారం బీఎస్ఈలో ట్రేడింగ్ నిలిచిపోయేసరికి అరబిందో ఫార్మా షేర్ల ధర 2.38 శాతం పెరిగి రూ.778.75కు చేరుకుంది.

సినర్జీ రెమెడీస్‌లో రూ.15 కోట్ల పెట్టుబడి

ఈక్విటీ షేర్ల సబ్‌స్క్రిప్షన్ ద్వారా సినర్జీ రెమెడీస్‌లో రూ.15 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు కంపెనీ విడిగా సమాచారం అందించింది.



బిగ్'సి' సీఎండీ ఎం బాలు చౌదరి, సిబ్బందితో హెచ్‌సీ హాంగ్

సామ్‌సంగ్ మొబైల్స్ అమ్మకాల్లో బిగ్'సి'కి మూడో స్థానం

హైదరాబాద్: మొబైల్ రిటైల్ విక్రయ రంగంలో నెంబర్ వన్ సంస్థగా ఉన్న బిగ్'సి' మరో కీలక మైలురాయిని చేరుకుంది. సామ్‌సంగ్ మొబైల్స్ అమ్మకాల్లో దేశవ్యాప్తంగా బిగ్ 'సి' మూడో స్థానానికి చేరుకుంది. ఈ సందర్భంగా సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ సౌత్ వెస్ట్ ఏషియా ప్రెసిడెంట్, సీఈఓ హెచ్‌సీ హాంగ్.. బిగ్'సి' వ్యవస్థాపక, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం బాలు చౌదరిని అభినందించారు. సామ్‌సంగ్ తెచ్చిన ప్రతి మోడల్ అమ్మకాల్లో గత పదహారేళ్లుగా తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో మొదటి స్థానంలో ఉందని బాలు చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ్‌సంగ్ సిబ్బంది, బిగ్ 'సి' డైరెక్టర్లు వై స్వప్న కుమార్, జి బాలాజీ రెడ్డి, కైలాష్ లఖ్యాని పాల్గొన్నారు.

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	34,140	33,550	34,160	33,400	33,030
క్రితం ముగింపు	34,330	33,700	34,370	33,540	33,290
22 క్యారెట్లు	31,610	31,100	31,490	31,020	31,560
క్రితం ముగింపు	31,780	31,250	31,620	31,120	31,820
వెండి (కిలో)	41,100	41,300	41,100	41,100	43,300
క్రితం ముగింపు	41,400	41,600	41,200	41,500	43,600

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.70 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	409	చిత్తూరు	448
వరంగల్	411	చెన్నై	455
విజయవాడ	411	నమక్కల్	440
గోదావరి	411	బెంగళూరు	440
విశాఖపట్నం	420	ముంబై	462

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	72	విజయవాడ	75
కరీంనగర్	71	గుంటూరు	76
వరంగల్	70	ఒంగోలు	77
మహబూబ్‌నగర్	72	చిత్తూరు	88
కర్నూలు	72	నెల్లూరు	88
విశాఖపట్నం	78	అనంతపురం	82
గోదావరి	72		

బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM .59(.59)100
ADITYA SPIN. 5(4.98)11380
AGRO TECH FO 569.25(568.3)227
AISHWARYA TE 2.48(2.38)1440
ALPHAGEO (I) 436.9(434.95)387
ALU FLUORIDE 86.65(88.5)8828
AMAR RAJA BA 781.1(782.95)11088
ANDHRA BANK 24.35(24.4)35343
ANDHRA CEMEN 4.04(4.08)15578
ANDHRA PETRO 56.15(55.5)37695
ANJANI PORTL 110(100.9)574
ASTRA MICRO 75(74.9)3195
AVANTEL LTD 220.35(225.1)3068
AVANTI FEEDS 332.55(317.55)104964
B.N.RATHI SE 23.5(22.3)1325
BALAJI AMINE 409.95(391.3)1685
BAMBINO AGRO 181(185)6
BARTRONICSIN 5.88(5.66)4726
BCG 2.86(2.87)1041415
BHAGIRA.CHEM 406.1(416)942
BHAGYA INL 30.75(31.3)3295
BHARATFIN 944.75(948.7)2821
BNR UDYOG 18(17.65)20
CAMBRIDGE 41.85(39.35)7714
CAT TECHN. .46(.48)470
CCHHL 6.28(6.17)18003
CCL PRODUCTS 272.45(271.8)982
CELESTIAL 5.96(6.27)528
CIL SECURITS 15(15)20
COROM INTER 451(445.4)4538
CUBEX TUBING 12.83(13)6207
CYBERMATE 1.72(1.83)27582
CYIENT 605.15(610.8)5486
DANLAW TECH. 89(85.45)691
DHAN ROTO SP 34.3(32.75)1
DIAMONPOWER 1.18(1.24)1909
DIVI'S LAB. 1665.75(1654.1)21918
DIVYA.GRANIT 88.55(89.25)1439
DQ ENT 6.24(6.07)2988
DR.REDDY'S 2825.8(2791.85)36411
EVEREST ORG. 158.35(164.05)1132
FACOR ALLOYS 2.01(2.1)31633
FIRSTOBJ 9.68(9.23)2867
GATI LTD. 70.4(69.25)28438
GAYATRI PROJ 164.1(163.15)855
GENNEX LAB 3(2.8)82525
GMR INFRASTR 15.2(15.1)1073522
GODAVARI DRU 22.45(22.45)12
GOLDSTONE EN 12.55(12.96)4350
GRANULES (I) 88(85.5)61796
GVK POWERINF 5.52(5.71)230153
HBL P SYS 24.5(23.85)8682
HERITGFOOD 484.2(482.05)1539
HIND.FLUROCA 12.95(13.3)195
INCAP LTD. 36.75(35)276
IPAPPM 455.9(449.5)5816
IVRCL LTD .83(.82)69424
KAKATIYA CEM 169.7(169.05)633
KALLAM 16.2(16.1)1070
KARAN WOO-SN 2.39(2.39)10
KAVERI SEED 571.55(567.55)14203
KCP LTD 84.5(84.35)1541
KERNEX MICRO 22.5(23)2266
KNR CONST 213.35(205.85)3752
KREBS BIOCHM 88(88.5)1710
LOKESH MACH 42.1(40.25)3653
LOTUS CHOC 24.35(22.7)315
MADHUCON PRJ 4.49(5.29)8310
MOLD-TEK TEC 43.95(42.85)316
MOSCHIP SEMI 19.05(19.95)27941
MSR INDIA 9.07(9.12)5852
N C L IND. 110.8(112.6)670
NACLIND 33(30.15)105645
NATCO PHARM 681.25(673)11529
NCC 80.7(79.75)545365
NEHA INTER. 4.2(4.2)1
NETTLINX LTD 41.4(41.8)7822
NEULAND LAB. 481(490.75)161
NIHAR INFO 11.79(11.25)1701
NILE LTD. 306(297.3)1734
OIL COUNTRY 12.7(12.13)1828
OLECTRA 200.3(197.8)7822
PADMALAYA TE 2.2(2.2)102
PALRED 38.35(39.6)813
PANYAM CEMEN 7.55(7.79)72659
PENNAR STEEL 34.4(34.55)15841
PFL INFOTECH 8(8.01)1200
PHYTOCHEM I. 40.65(38.9)1151
PITTIENG 52.65(54.55)3334
POKARNA LTD 162.55(166.6)1294
PRAJAY ENGS. 8(7.3)2598
PREMIER EXPL 218.25(212.55)2497
PRSMJOHNSN 76.65(75.15)39333
RAIN 112.7(106.95)240870
RAJ PACKAGIN 27.5(27)355
REG.CERAMIC 3.59(3.5)1
RESTILE CER. 3.95(3.82)18651
SAGAR CEM. 605(591.35)57
SAMKRG PIST. 170.15(172.9)1087
SAMPRE NUTRI 38.25(40.25)29
SANGHI IND. 54.2(54.3)7065
SATVAH.ISPAT 8.5(8.7)6360
SAVEN TECHNO 23.9(23.5)1850
SIBAR AUTO 26.6(26.6)750
SMPL .39(.39)1600
SMS PHARMACE 67.1(65.05)1184
SREE RAYALA 142.4(140.1)344
STEEL EXCH 12.71(13)822
SUJANA INDUS .27(.26)1074
SURANATP 4.4(4.4)10057
SURYACHAKRA .27(.28)5733
SURYAMBA SP 58.25(61.7)969
SURYLAK.COTT 36.55(37.4)90
SUVEN LIFE S 228.15(220.3)62517
TAJ GVK HOTL 174.2(173.9)2462
TANLA 34.5(35.6)12591
TRANSCORP IN 21.8(20.35)977
TRANSGENE BI 4.85(4.94)17687
TRANSPORT CO 285(285.5)631
USHER AGRO 2.4(2.37)10000
VICEROY HOTE 2.45(2.57)1761
VIJAY TEXTIL 35(37.75)1372
VIMTA LABS 227(254.35)33241
VIRAT CRANE 25.25(27.25)6342
VIRINCHI 73.4(71.95)16103
VISAKA IND. 369.2(362.95)1778
VIVIMED LABS 23.95(20.3)204985
VST INDUS. 3210(3200)3514
WATERBASE 134(134.6)74704
ZEN TECH 73.4(71.05)4999
ZENOTECH 18.2(19.55)22832

ఎన్ఎస్ఈ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 591.75(590.15)25314
AARTIIND 1614.3(1613)58389
ABAN 52.25(52.35)609235
ABB 1266.5(1259.9)42006
ABFRL 211(210.25)646620
ABGSHIP 1.65(1.7)5418
ACC 1421.6(1401.45)829367
ADANIENT 123.95(122.9)9826247
ADANIPORTS 332.35(330.35)4871712
ADANIPOWER 36.75(38.05)16398215
ADANITRANS 215.2(216.2)191658
AEGISCHEM 198.75(199.95)67175
AHLUCONT 274.7(272.5)4022
AIAENG 1606.5(1611.7)7649
AJANTPHARM 963.95(930.55)803486
AKZOINDIA 1720.7(1725.4)2084
ALBK 42.6(42.35)9596358
ALLCARGO 100.65(102.9)80461
ALOKTEXT 3.7(3.4)4083536
AMARAJABAT 783(783.4)331461
AMBUJACEM 214.95(214.5)1560735
ANANTRAJ 31.1(31.1)183275
ANDHRABANK 24.45(24.25)506172
APARINDS 622.6(612.85)2989
APLLTD 574.05(579.65)13456
APOLLOHOSP 1295.85(1304.05)305098
APOLLOTYRE 207.45(199.15)3735779
ARVIND 81.5(83.3)5265164
ASHIANA 106.2(108.15)15868
ASHOKA 117.2(116.95)50056
ASHOKLEY 87.75(82.55)42292682
ASIANPAINT 1472.45(1469.4)697412
ASTRAL 1158.7(1171.5)245977
ASTRAZEN 1794.7(1608.5)170126
ATUL 3494.5(3483.25)4462
AUROPHARMA 778.45(759.85)2022287
AXISBANK 730.15(725.75)7203465
BAJAJ-AUTO 2853.6(2770.15)983573
BAJAJCON 353.85(352.15)22853
BAJAJELEC 515.15(476.6)1720218
BAJAJFINSV 6253.1(6208.65)134879
BAJAJHIND 7.6(7.65)1681320
BAJAJHLDNG 3116.85(2994.25)550055
BALKRISIND 800.15(786.3)565074
BALLARPUR 3.6(3.3)222511
BALMLAWRIE 185.4(183.9)28329
BALRAMCHIN 106.25(107.4)1631879
BANKBARODA 108.9(109.2)11079690
BANKINDIA 92.05(91.9)9023352
BASF 1338.75(1311.9)9786
BATAINDIA 1195.5(1200.65)554886
BBTC 1194.75(1183.55)51160
BEML 771.5(758.5)1699537
BERGEPAINT 313.9(310.65)514411
BFUTILITIE 182.45(181.65)157355
BGRENERGY 47.55(46.25)103118
BHARATFIN 945(949.4)989774
BHARATFORG 492.8(482.1)772841
BHARTIARTL 311.15(308.75)3472111
BHEL 62.2(60.8)8069603
BIOCON 655.6(634.55)1614530
BIRLACORPN 478.95(454.7)47226
BLISSGVS 156.45(158.95)3439474
BLUEDART 3099.95(3098.9)2313
BLUESTARCO 588.05(581.85)411229
BOMDYEING 111.55(103.85)3351995
BOSCHLTD 19224.75(19248.25)8422
BPCL 339.4(339.3)1524023
BRFL 6.55(6.85)86887
BRIGADE 207.6(207.25)30726
CADILAHC 321.95(317.95)7512981
CANBK 237.05(235.6)4888921
CARERATING 989.35(987.45)23162
CASTEXTECH .75(.8)685422
CASTROLIND 152.35(149.95)949318
CCL 273.6(271.5)42401
CEATLTD 1131.15(1098.1)851096
CENTRALBK 29.65(29.3)255330
CENTURYPLY 169.6(162.75)144819
CENTURYTEX 762.95(762.9)647167
CERA 2353.15(2324.15)2672
CESC 722(729.2)725265
CHAMBLFERT 170.15(170.7)204856
CHENNPETRO 232.4(229.55)989723
CHOLAFIN 1251.55(1247.6)339258
CIPLA 532.9(534.95)4417618
CLNINDIA 377.05(375.3)5014
COALINDIA 224.2(219.95)3111207
COLPAL 1297.65(1294.9)286386
COROMANDEL 450.1(446.55)190030
CORPBANK 25.35(25.45)165503
COX&KINGS 156(154.5)19091
CRISIL 1654.15(1656.55)3326
CUB 189.25(185.5)219587
CUMMINSIND 769.7(801.1)1239848
CYIENT 605.05(610.25)116753
DABUR 459.8(453.7)2064428
DBCORP 178.95(180)23628
DBREALTY 22.55(22.9)82884
DCBBANK 180.4(179.55)787347
DCMSHRIRAM 350.15(344.8)55373
DEEPAKFERT 119.55(116.25)289169
DELTACORP 229.3(222.1)740724
DEN 71.8(71.75)338171
DENABANK 11.65(11.7)4509180
DHANUKA 406.65(409.2)5042
DHFL 115.7(119.35)18215871
DISHTV 28.55(27.4)27791630
DIVISLAB 1670.15(1653.25)753538
DLF 160.4(160.35)7154145
DREDGECORP 390.1(410.2)250907
DRREDDY 2821.8(2789.7)561804
DYNAMATECH 1363.45(1365.55)232
ECLERX 1016.45(1025.45)6040
EDELWEISS 140.4(141.5)2827941
EICHERMOT 21904.2(21104.25)135294
EIDPARRY 195.5(197.15)40405
EIHOTEL 189.8(193.8)108622
ELECTCAST 20.6(20.35)77337
ELGIEQUIP 240(241.85)9701
EMAMILTD 397.65(403.4)903932
ENGINERSIN 114.4(113.65)488517
EROSMEDIA 76.35(71.2)631855
ESCORTS 682.85(683.9)1048778
ESSDEE 12.9(13.4)42536
ESSELPACK 112.15(111.6)93568
EVEREADY 204.9(211.2)100516
EXIDEIND 218.25(219)2224062
FCONSUMER 42.85(42.6)1556868
FDC 167.6(168.35)16708
FEDERALBNK 86.1(85.5)7226632
FINCABLES 398.35(404)23596
FINPIPE 500.3(496.25)28938
FLFL 430.95(430.85)18222
FORTIS 134.55(134.95)184088
FSL 46.95(46.45)853728
GAIL 339.95(339.8)2113465
GATI 70.15(69.35)306937
GDL 104.85(108.45)69357
GEPIL 750.45(772.45)6543
GESHIP 303.2(299.7)36392
GET&D 297.2(296.75)280309
GILLETTE 6499.6(6489.55)1945
GLAXO 1400.5(1385)12766
GLENMARK 639.9(641.5)351239
GLOBOFFS 10.95(12)26478
GMDCLTD 78.75(78.7)90935
GMRINFRA 15.2(15.15)12485377
GODFRYPHLP 942.6(968)473447
GODREJCP 700.55(705.25)1857501
GODREJIND 497.65(493.3)103636
GODREJPROP 748.35(745.4)62870
GPPL 82.6(83.5)446019
GRANULES 87.25(85.6)661450
GREAVESCOT 119.9(119.55)154187
GREENPLY 129.5(129.95)24418
GRINDWELL 514.8(515.7)13236
GRUH 241.05(228.6)3274863
GSFC 95.1(93.6)908874
GSKCONS 7694(7617.8)14954
GSPL 169.5(168.95)88665
GUJFLUORO 875.35(856.25)53704
GULFOILLUB 889.95(890.45)34112
GVKPIL 5.55(5.7)1845850
HATHWAY 32.05(32)1007424
HAVELLS 748.15(737.5)1593897
HCC 11.65(11.45)1850007
HCL-INSYS 17.75(16.85)713705
HCLTECH 1062.9(1055.2)1625544
HDFC 1969.65(1987.95)2722458
HDFCBANK 2117.25(2122.65)1804327
HDIL 21.85(21.55)4988919
HEIDELBERG 146.8(146.5)259825
HEROMOTOCO 2939.05(2880.05)546196
HEXAWARE 355.35(361.85)1050016
HFCL 22.05(21.65)2369868
HIMATSEIDE 188.75(187.1)35510
HINDALCO 209.2(211.4)6215565
HINDCOPPER 44.35(44.35)295263
HINDPETRO 236.85(233.9)2838132
HINDUNILVR 1839.05(1829.95)927434
HINDZINC 255.7(256.9)598834
HMT 17.7(17)183
HMVL 102.95(100.9)10547
HONAUT 21600.2(21115.35)640
HOTELEELA 13.45(12.25)311418
HSIL 245.55(246.6)235950
HTMEDIA 39.35(39.2)44767
IBREALEST 67.15(69.3)2160370
IBULHSGFIN 652.35(653.85)7497063
ICICIBANK 358.65(359.3)10247434
ICRA 2947.4(2929.7)466
IDBI 43.95(43.9)9528082
IDEA 32(30)52968537
IDFC 38.2(36.95)5941342
IFBIND 728.6(730.1)5552
IFCI 12.75(12.6)3115608
IGARASHI 480.75(482.6)9287
IIFL 378.3(376.4)149785
IL&FSTRANS 6(6.3)424836
INDHOTEL 139.9(141.7)1162796
INDIACEM 83.25(80.3)4708226
INDIANB 218.75(215.8)1623329
INDOCO 177.35(174.65)10404
INDUSINDBK 1514.95(1526.05)1602553
INEOSSTYRO 593.9(598.3)1871
INFRATEL 305.85(296.35)3137895
INFY 764(763.3)3961797
INGERRAND 560.1(558.95)7822
INOXLEISUR 259.1(265.6)95668
INOXWIND 60.15(57.55)121973
INTELLECT 183.75(182.35)320832
IOB 12.8(12.85)625077
IOC 138.05(137.85)3429101
IPAPPM 456.45(450.35)60115
IPCALAB 744.7(750.3)202393
IRB 128.3(128.85)3417181
ITC 280.3(277.7)5947966
J&KBANK 39.25(38.7)352841
JAGRAN 97.5(97.45)48112
JAICORPLTD 91.4(89.55)809280
JBCHEPHARM 326.8(316.05)146456
JBFIND 14.7(15.45)78916
JCHAC 1781.65(1809.6)1515
JETAIRWAYS 236.6(236.85)4961726
JINDALPOLY 239.6(234.9)17039
JINDALSTEL 136.3(135.15)8611873
JISLJALEQS 56(54.45)8083816
JKCEMENT 699.05(694.4)31721
JKIL 118.75(107.2)523047
JKLAKSHMI 308.6(306.95)21968
JKTYRE 91.6(89.55)358375
JMFINANCIL 79.6(77.9)210660
JPASSOCIAT 5.3(5.15)14734283
JPINFRATEC 2.65(2.75)1320313
JPPOWER 1.55(1.7)4328681
JSWENERGY 67.25(67.05)892557
JSWHL 2611.25(2471.9)3571
JUBILANT 735.15(722.9)260612
JUBLFOOD 1341.15(1293.85)3761427
JUSTDIAL 480.8(482.45)905873
JYOTHYLAB 177.55(178.15)254800
KALPATPOWR 367.4(367.5)115933
KANSAINER 470.85(465.15)242537
KEC 255.6(251.4)280874
KESORAMIND 66.4(62.2)309381
KIRLOSENG 168.8(169.25)14696
KITEX 99.15(98.25)32474
KOLTEPATIL 259.6(260.9)109955
KOTAKBANK 1284.55(1279.5)1198410
KPIT 114.5(115.15)1295166
KRBL 353.25(354.95)82636
KSCL 572(566.1)385341
KSK .95(1)404830
KTKBANK 121.1(116.7)2326196
KWALITY 5.45(5.7)475416
L&TFH 135.5(128.6)7670540
LAKSHVILAS 59.25(58.85)754558
LAOPALA 211.7(212.35)8695
LAXMIMACH 5713.15(5625)2655
LICHSGFIN 466.5(459.8)1981346
LT 1296.05(1314.4)1556295
LUPIN 822.8(842.1)3613894
M&M 700.9(695.1)2710457
M&MFIN 415.35(401.4)1977739
MAGMA 97.2(97.5)33775
MAHINDCIE 232.35(228.6)49597
MAHLIFE 371.05(369.95)9245
MANAPPURAM 104.05(96.9)24459307
MANPASAND 76.5(77)961654
MARICO 368.45(364.95)1102826
MARKSANS 25.35(23.45)1719267
MARUTI 7302.55(7183.4)690174
MAYURUNIQ 355.95(364.15)27889
MCLEODRUSS 96.45(98.1)48348
MERCK 3300.5(3271.85)9736
MHRIL 197.8(195.95)17318
MINDACORP 142.05(140.75)37898
MINDTREE 899.3(897.3)894663
MMTC 24.85(24.9)392125
MOIL 162.55(163.55)80496
MONSANTO 2661.9(2659.75)1559
MOTHERSUMI 141.9(137.6)8429384
MOTILALOFS 612.2(619.05)35156
MPHASIS 1022.9(1026.35)126029
MRF 59410.55(59936)22636
MRPL 66.9(65.25)1075685
MTNL 12.45(12.25)915566
MUTHOOTFIN 516.25(484.95)4153472
NATCOPHARM 679.75(679.9)75300
NATIONALUM 58.6(58.8)5054762
NAUKRI 1758.15(1738)259682
NAVKARCORP 42.65(43.2)126308
NCC 80.45(79.85)8593946
NETWORK18 35.75(34.75)189234
NHPC 24.15(24.2)2185973
NIITTECH 1314.45(1296.65)546423
NITINFIRE 1.2(1.25)134430
NLCINDIA 62.4(62.4)87469
NMDC 95.25(95.1)2498967
NTPC 135.95(137.1)4327928
OBEROIRLTY 451.5(449.5)152581
OFSS 3839.75(3879.7)21044
OIL 170.7(171.35)826798
OMAXE 211.55(211.65)270982
ONGC 147.9(146.7)6080631
ORIENTBANK 91.55(91.75)2816705
ORIENTCEM 71.75(64.1)212119
ORISSAMINE 720.9(729.6)3347
PAGEIND 23881.6(24177.1)26574
PARSVNATH 5.6(4.7)760083
PCJEWELLER 72.3(66.25)24578358
PEL 2237.35(2171.3)443006
PERSISTENT 648.1(658.25)98692
PETRONET 222.3(219.45)1253659
PFC 105.15(101.5)6833816
PFIZER 3070.8(3048.2)33625
PFS 14.6(14.15)437540
PGHH 10002.65(9977.9)5845
PHOENIXLTD 572.65(571.7)18607
PIDILITIND 1163.65(1125)683439
PIIND 852.75(840.3)161053
PNB 75.65(75.2)23866199
POWERGRID 184.6(186.8)2423984
PRAJIND 143.8(141.45)5409414
PRESTIGE 198.5(199.05)97057
PRSMJOHNSN 76.65(75.3)428225
PTC 75.05(77.6)620946
PUNJLLOYD 2.2(2.3)279041
PURVA 68.3(68.1)52294
PVR 1565.25(1593.5)218322
RADICO 441.3(441.75)254852
RAIN 112.85(107.1)1275491
RAJESHEXPO 575.55(574.05)492981
RALLIS 162.4(155.95)413252
RAMCOCEM 616.85(605.3)492919
RAMCOSYS 219.7(222.25)9868
RATNAMANI 847.9(846.9)2571
RAYMOND 653.7(711.1)3927614
RCF 56.9(56.6)724380
RCOM 5.2(5.5)186818436
RECLTD 125.1(119.1)6387568
REDINGTON 65.65(67.55)161014
RELAXO 730.4(727.15)23720
RELCAPITAL 116.2(144.1)79352141
RELIANCE 1290.4(1310.25)9212227
RELINFRA 110.65(154.3)134735370
RENUKA 10.2(10)510607
REPCOHOME 392.45(382.9)538889
RIIL 275.1(281.1)182742
RKFORGE 485(485.45)9212
RNAVAL 7.75(8.2)2951568
ROLTA 4.15(4.35)167539
RPOWER 10(12.75)283770262
RTNPOWER 3(2.85)2090244
RUCHISOYA 6.45(6.45)705258
SADBHAV 186.95(188.5)63500
SADBHIN 86.75(87.55)3298
SAIL 48.65(47.3)13951698
SANOFI 6451.25(6452.3)2512
SBIN 287.4(289.05)19733315
SCHAEFFLER 5498.4(5386.45)2047
SCHNEIDER 88.75(84.65)44756
SCI 37.55(37.45)322112
SHARDACROP 329.05(321.9)5161
SHILPAMED 377.35(379.75)8348
SHK 163.05(166.65)19996
SHOPERSTOP 503.75(501.65)16560
SHREECEM 16245.7(16031.15)15911
SHRIRAMCIT 1553.4(1551.8)11540
SIEMENS 1047.6(1020.55)2395193
SIMPLEXINF 136.45(134.95)28926
SINTEX 9(8.65)2387468
SITINET 4.8(5.05)541651
SJVN 25.8(25.5)512077
SKFINDIA 1930.55(1924.4)17970
SMLISUZU 575.75(576.3)5385
SNOWMAN 30.85(29.15)246095
SOBHA 477.1(480.55)67200
SOMANYCERA 347.35(345.2)11893
SONATSOFTW 328.85(326.55)159644
SOUTHBANK 13.7(12.95)22796284
SPARC 147.85(142.95)2153153
SREINFRA 23.9(22.1)8938755
SRF 2226(2223.25)559036
SRTRANSFIN 1100.85(1068.1)1530056
STAR 429.2(416.85)2331015
STCINDIA 109.9(109.6)49709
SUNDARMFIN 1399.4(1382.05)6362
SUNDRMFAST 533.15(524.6)48161
SUNPHARMA 434.9(416.6)18187249
SUNTV 532.35(543.55)1745074
SUPREMEIND 990.85(995.5)26666
SUVEN 228.95(219.4)673434
SUZLON 3.95(3.85)27799260
SWANENERGY 96.45(97.25)154210
SYMPHONY 1199.75(1209.65)7432
SYNDIBANK 35.6(35.45)3197150
SYNGENE 601.55(599.65)20744
TAKE 131.65(130.75)146111
TATACHEM 598.1(594.4)1746832
TATACOFFEE 86.75(85.3)128163
TATACOMM 490.45(489.55)624728
TATAELXSI 922.9(907.9)845227
TATAGLOBAL 191.1(188.45)1968302
TATAMOTORS 182.85(178.5)16152722
TATAMTRDVR 94.4(92.25)1828459
TATAPOWER 69.6(70.4)3536220
TATASPONGE 774(774)50396
TATASTEEL 489.05(485.1)7857338
TATASTLBSL 28.55(27.2)168015
TBZ 61.85(59.65)561599
TCS 2082.9(2074.8)1339945
TECHM 805(811.35)4966655
TEXRAIL 59.95(59.7)356875
THERMAX 1094.65(1077.55)7593
THOMASCOOK 215.35(217.35)117386
TIDEWATER 5101.2(5073.4)335
TIMKEN 562.8(556.25)17606
TITAN 1056.8(1059.05)1293109
TNPL 211.75(205.6)18651
TORNTPHARM 1805.4(1798.5)140575
TORNTPOWER 245.35(244.8)1114210
TREEHOUSE 3.75(3.85)16035
TRIDENT 62.9(60.95)377433
TRITURBINE 102.95(102.45)32155
TTKPRESTIG 7763.45(7825.95)1876
TTML 2.8(3)2200344
TV18BRDCST 32.45(32)2496934
TVSMOTOR 504.75(488.5)2117165
TVSSRICHAK 2359.45(2313.8)1976
TVTODAY 335(335.6)17867
UBL 1389.2(1401.95)580784
UCOBANK 18.1(17.85)333838
UFLEX 250.65(254.5)93779
ULTRACEMCO 3570.55(3510.35)367134
UNICHEMLAB 201.95(199.25)321211
UNIONBANK 78.8(79.4)5938788
UNITECH 1.3(1.35)989562
UPL 809(805.25)1667638
VAIBHAVGBL 636.9(640.85)4346
VAKRANGEE 46(43.5)11812496
VEDL 163.45(163.75)9437018
VIDEOIND 2.45(2.55)99949
VIJAYABANK 42.65(42.7)1576154
VINATIORGA 1586.55(1599.4)21283
VIPIND 513.75(517.65)331989
VOLTAS 538.1(528.65)694326
VRLLOG 259.55(259.85)36590
VSTIND 3227.8(3202.85)1234
VTL 1045.1(1026.25)15900
WABAG 290.25(289.75)69784
WABCOINDIA 6241.05(6299.45)969
WELCORP 105(102.15)2468486
WELSPUNIND 53.35(54.25)364175
WHIRLPOOL 1433.2(1429.1)38716
WIPRO 373.6(372.2)2243431
WOCKPHARMA 419(400)2522836
WONDERLA 294.5(288.6)14176
ZEEL 408.75(388)15012316
ZEELEARN 27.1(25.2)430414
ZYDUSWELL 1327.35(1320.5)3581



కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్న అర్చక సమాఖ్య నేతలు

ఆలయాలకు ధూపదీపం చెల్లింపు

» సీఎం కేసీఆర్‌కు అర్చక సమాఖ్య కృతజ్ఞతలు

హైదరాబాద్,ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఎంపిక చేసిన ఆలయాలకు ధూపదీపం చెల్లించినందుకు సీఎం కేసీఆర్‌కు తెలంగాణ అర్చక సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది. మరో 3 వేల ఆలయాలకూ దీన్ని వర్తింపచేసేందుకు కేసీఆర్ హామీ ఇచ్చారు. పరిశీలన పూర్తయిన 1,840 ఆలయాలకు గత అక్టోబరు, నవంబరు వేతనాలను గురువారం చెల్లించారు. కేసీఆర్ చిత్రపటానికి అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ పాలాభిషేకం చేశారు.

పౌల్ట్రీ రైతులను ఆదుకోండి: పౌల్ట్రీ సంఘాలు

హైదరాబాద్,ఫిబ్రవరి 7: అధిక కోళ్లదాణా వ్యయం, కోళ్లకు వచ్చే జబ్బులు, పౌల్ట్రీ ఉత్పత్తులకు తక్కువ ధరలు వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పౌల్ట్రీ రైతులను ఆదుకోవాలని సీఎం కేసీఆర్‌ను తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అండ్ నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీలు కోరాయి. సానుకూలంగా స్పందించిన సీఎం 4 లక్షల టన్నుల మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా పౌల్ట్రీలకు సరఫరాచేయాలని ఆదేశించారు.

'కిసాన్ సమ్మాన్ ఆమోదయోగ్యం కాదు'

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' రైతులకు ఆమోదయోగ్యంగా లేదని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ రాకేశ్ చిరుమిల్ల అన్నారు. కార్పొరేట్లకు లేని నిబంధనలు రైతులకు ఎందుకన్నారు. రైతులను విభజించడం సరికాదన్నారు.

గవర్నర్‌తో ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి భేటి

హైదరాబాద్,ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): గవర్నర్ నరసింహన్‌తో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కమిషనర్ వి.నాగిరెడ్డి భేటీ అయ్యారు. గురువారం రాజ్‌భవన్‌కు వెళ్లిన నాగిరెడ్డి కొద్ది సేపు నరసింహన్‌తో ముచ్చటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నివేదికను గవర్నర్‌కు అందజేశారు.

చేనేత సొసైటీల కమిటీల గడువు పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఈ నెల 11న ముగిసే ప్రాథమిక చేనేత సహకార సొసైటీల్లోని పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీల పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగిస్తూ సహకార శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. దీంతో కమిటీలు ఆగస్టు 10 వరకు కొనసాగుతాయి.

కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా శ్రీకాంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్‌గా తెలంగాణకుచెందిన శ్రీకాంత్‌ను నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏఐసీసీ డేటా అనాలసిస్ విభాగం రీజినల్ కోఆర్డినేటర్‌గా దీపక్‌జాన్ నియమితులయ్యారు.



డీజీపీకి ఫిర్యాదు చేస్తున్న మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద

ప్రియాంకపై సోషల్‌మీడియాలో దుష్ప్రచారం

» చర్యలు తీసుకోండి: డీజీపీకి మహిళా కాంగ్రెస్ ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ నేత ప్రియాంకాగాంధీ, ఆమె భర్త వాద్రాతోపాటు తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరేళ్ల శారద ఫిర్యాదు చేశారు. మహిళా కాంగ్రెస్ నేతలు గురువారం డీజీపీ మహేందర్‌రెడ్డిని కలిసి పలు అంశాలను విన్నవించారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి మల్లు అనంత రాములు 29వ వర్ధంతి సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, మల్లు రవి, మల్లు రమేశ్, వీహెచ్ తదితరులు ఘనంగా నివాళి అర్పించారు.

ఎల్పీ పదోన్నతుల ఉత్తర్వులు నేడు విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): భాషా పండితుల పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులు శుక్రవారం జారీకానున్నాయి. ప్రస్తుతం ఈ ఫైలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద ఉన్నట్లు సమాచారం. సీఎం అనుమతితో ఈ ఉత్తర్వులు విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఉత్తర్వుల విడుదలకు ఎదురయ్యే సమస్యలను ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు గురువారం పర్యవేక్షించి పరిష్కరించారు.



అమిత్ షా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కె.లక్ష్మణ్

విపక్ష సర్పంచులను తనిఖీలతో బెదిరిస్తారా?

» లోక్‌సభ టికెట్లలో సీనియర్లకు ప్రాధాన్యం: కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విపక్ష పార్టీలకు చెందిన సర్పంచ్‌లను బెదిరించేందుకే సీఎం కేసీఆర్ ఆకస్మిక తనిఖీల ప్రతిపాదనను తెరపైకి తెచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన సర్పంచ్‌లను తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపించే ప్రయత్నాన్ని అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులను ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త పంచాయతీలకు రూ.40 వేల కోట్లను ఏ ప్రాతిపదికన ఇస్తారో వెల్లడించాలన్నారు. గత నాలుగున్నరేళ్లలో పంచాయతీలకు నిధులెన్ని ఇచ్చారో, గ్రామ జ్యోతి ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, వచ్చే లోక్‌సభ ఎన్నికలకు టికెట్ల కేటాయింపులో అవకాశం ఉన్న చోట సీనియర్లకు తొలి ప్రాధాన్యం ఇస్తామని లక్ష్మణ్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతికి చెప్పారు. 17 లోక్‌సభ స్థానాలకూ ఒంటరిగా పోటీ చేస్తామన్నారు. మరోవైపు పార్టీపరంగా చేపట్టే కార్యక్రమాలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

తెలంగాణ చరిత్రపై సమగ్ర అధ్యయనం

» టీసీహెచ్ఆర్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకట్రామిరెడ్డి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర చరిత్రపై సమగ్ర అధ్యయనం చేసి భవిష్యత్ తరాలకు మంచి పుస్తకాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (టీసీహెచ్ఆర్) ప్రెసిడెంట్ డాక్టర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతాన్ని విస్మరించే సమాజానికి భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉంటుందన్నారు. ఆధునిక యుగంలో సామాజిక శాస్త్రం నిరాదరణకు గురవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ సంస్థ ఆధ్వర్యంలో అన్ని అంశాలను క్రోడీకరించి పాఠ్య గ్రంథాలను తయారు చేస్తామని చెప్పారు. ఇటీవల కొంతమంది ఎలాంటి పరిశోధనలు జరపకుండా నిరాధారమైన పుస్తకాలు రూపొందిస్తూ ప్రజలకు తప్పుడు సమాచారం అందిస్తున్నారని డాక్టర్ పాండు రంగశర్మ ఆవేదన వ్యక్తం చేశారు.

బావా.. సిద్దిపేట మార్కెట్ అద్భుతం



» హరీశ్ ట్వీట్‌కు కేటీఆర్ ప్రశంస

హైదరాబాద్, సిద్దిపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య ట్విటర్‌లో గురువారం ఆసక్తికర చర్చ జరిగింది. సిద్దిపేటలో ప్రారంభమైన సమీకృత మోడల్ మార్కెట్‌కు సంబంధించిన ఫొటోలను హరీశ్‌రావు.. ట్విటర్‌లో బుధవారం పోస్ట్ చేశారు. దీనికి స్పందించిన కేటీఆర్.. "సిద్దిపేట మార్కెట్ భవనం చాలా అద్భుతంగా ఉంది. నీకు అభినందనలు బావ" అని హరీశ్‌ను ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు హరీశ్ స్పందిస్తూ.. "చాలా ధన్యవాదాలు" అని బదులిచ్చారు.

గోండి లిపి క్యాలెండర్ ఆవిష్కరణ

ఉట్నూర్/ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 7: రాష్ట్రంలోనే రెండో గిరిజన జాతరగా పేరు పొందిన మెస్రం గిరిజనుల ఆరాధ్యదైవం నాగోబా జాతర నాలుగో రోజుకు చేరింది. జాతరలో భాగంగా గురువారం గుంజాల గోండి లిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గోండి లిపి కోసం ప్రయత్నాలు చేస్తున్న తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు, ప్రొఫెసర్ మనోజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ నగేష్, జడ్పీ ఛైర్‌పర్సన్ శోభ, కలెక్టర్ దివ్యదేవరాజ్, ఎస్పీ విష్ణు, ఐటీడీఏ పీవో కృష్ణఆదిత్య, డార్ఫ్ శిష్యుడు మైకేల్ యోర్క్ దంపతులు పాల్గొన్నారు. ఆలిండియా రేడియో ఆదిలాబాద్ కేంద్రం డైరెక్టర్ సుమనస్పతిరెడ్డి ఆధ్వర్యంలో రూపొందిన ఆదివాసీల గోండి చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. 40 ఏళ్ల కిందటి ఫొటోలతో మైకేల్ యోర్క్ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన ఆకర్షించింది.



గోండి లిపి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ నగేశ్, కలెక్టర్ దివ్యదేవరాజ్, ఎస్పీ విష్ణు, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు తదితరులు



సమీక్షలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఈటల, సీఎస్ జోషీ, రాజీవ్ శర్మ

పునాస పండాలి!

ఎస్సారెస్పీ ఆయకట్టుకు వానాకాలంలోనే సాగునీరు

మొత్తం 14.40 లక్షల ఎకరాలకూ అందించాలి.. జూన్‌కే కాల్వలు, తూములు పూర్తి చేయాలి

నీరందించకపోతే పాపం చేసిన వారమవుతాం: ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): "ఈ ఏడాది వానాకాలంలో పునాస పండాలి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పరిధిలోని మొత్తం 14.40 లక్షల ఎకరాలకూ సాగునీరు అందించాలి. ఎస్సారెస్పీ నుంచి మొదలుకుని చివరి ఆయకట్టు కలిగిన డోర్నకల్, తుంగతుర్తి, భూపాలపల్లి, పెద్దపల్లి, రామగుండం నియోజక వర్గాల వరకూ అన్ని దిక్కులకూ నీరందాలి" అని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్దేశించారు. ఇందుకు వీలుగా జూన్ నాటికే కాల్వలు, తూముల నిర్మాణం, లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. మొత్తం ఆయకట్టుకు నీరందించడానికి అనుసరించాల్సిన వ్యూహాన్ని కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. భూ సేకరణ, ఇతర పనులకు కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మేడిగడ్డ బ్యారేజీ నుంచి వర్షాకాలంలో నీటిని ఎత్తిపోయడం ప్రారంభమవుతుంది. దానిని మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాములకు తరలిస్తాం. రెండు డ్యాముల నిల్వ సామర్థ్యం 50 టీఎంసీలు. ఆ నీటితో ఎస్సారెస్పీ కాల్వల ద్వారా అన్ని చెరువులనూ నింపాలి. ఇదే ప్రథమ ప్రాధాన్యం" అని సూచించారు. ప్రాజెక్టుల ద్వారా నీళ్లు వస్తున్నాయని, పనులు చేయడానికి నిధులు ఇస్తున్నామని, అయినా, పంట పొలాలకు నీరందించకుంటే పాపం చేసిన వారమవుతామని వ్యాఖ్యానించారు. కాకతీయ-వరద కాల్వ మధ్యనున్న 1.10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నారు. ఇందుకు ఎస్సారెస్పీ కాల్వలన్నింటినీ మరమ్మతు చేయాలని, తూములు వెంటనే నిర్మించాలని, భూ సేకరణ పూర్తి చేయాలని నిర్దేశించారు. రెండో ఫేజులో నిర్మించిన కాల్వలకు లైనింగ్ పూర్తి చేయాలని, వెంటనే అంచనాలు రూపొందించి టెండర్లు పిలవాలని చెప్పారు. అవసరమైతే కాల్వల క్యారీయింగ్ కెపాసిటీ పెంచుకోవాలని ఆదేశించారు. "ఎక్కడ ఏ పని చేయాలో నిర్ణయించడానికి వెంటనే 50 మంది ఇంజనీర్లను నియమించండి. యుద్ధ ప్రాతిపదికన అంచనాలు రూపొందించండి. నిధులు వెంటనే మంజూరు చేస్తాం. పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరగాలి" అని ఆదేశించారు.

పోచారం తల్లి పాపవ్వకు నివాళి

కామారెడ్డి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను గురువారం సీఎం కేసీఆర్ పరామర్శించా రు. మంగళవారం రాత్రి స్పీకర్ పోచారం తల్లి పాపవ్వ మృతిచెందిన విషయం విదితమే. గురువారం సీఎంతో పాటు చీఫ్ సెక్రటరీ ఎస్‌కే జోషీ, నిజామాబాద్ ఎంపీ కవిత, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి స్పీకర్ స్వగ్రామమైన పోచారంకు చేరుకున్నారు. అనంతరం స్పీకర్ తల్లి పాపవ్వ చిత్రపటానికి కేసీఆర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాపవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని, పోచారం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని దేవుడిని ప్రార్థించారు.

సమావేశంలో సీఎం చెప్పిన మరికొన్ని ముఖ్య విషయాలు..

- ఎస్సారెస్పీ కాల్వల పనులు చేయడానికి ఎక్కడికక్కడ ఎక్కువమంది కాంట్రాక్టర్లను నియమించాలి. అన్ని చోట్లా పనులు సమాంతరంగా జరగాలి.
- అన్ని ప్రాజెక్టుల కాల్వలకు సంబంధించిన హద్దులను నిర్ణయించాలి. ప్రాజెక్టుల భూముల సమగ్ర వివరాలను (ఇన్వెంటరీ) రూపొందించాలి.
- కడెం గేటు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలి
- ఎస్సారెస్పీ పంట కాల్వలను ఎవరైనా దున్నుకుంటే, వాటిని పునరుద్ధరించాలి. ఈ విషయంలో ఎమ్మెల్యేలు చొరవ చూపి రైతులను ఒప్పించాలి.
- అన్ని ప్రాజెక్టుల ప్రొఫైల్ తయారు చేయాలి. ప్రతి ప్రాజెక్టుకు ఆపరేషన్ రూల్స్ తయారు చేయాలి.
- నిర్వహణ వ్యయం నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తాం.
- చనాఖా-కొరాటా పనులు మే15 నాటికి పూర్తి కావాలి.
- దేవాదుల నీటిని తరలించే రామప్ప, లక్నవరం, ఘన్‌పూర్, పాకాల కాల్వల పనులను ఈ ఎండాకాలంలోనే పూర్తి చేయాలి.
- దేవాదుల ప్రాజెక్టులో భాగంగా నిర్మించతలపెట్టిన పాలకుర్తి, ఉప్పుగల్లు, చెన్నూరు రిజర్వాయర్ల నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించాలి.



పాపవ్వకు నివాళి అర్పిస్తున్న కేసీఆర్

పంచమి పూట మంచిదని..!

(మొదటి పేజీ తరువాయి)

తాజా మాజీ మంత్రులందరినీ పక్కన బెట్టడం సరికాదని సీఎం కేసీఆర్‌కి అత్యంత సన్నిహితులైన కొందరు సూచించినట్లు తెలుస్తోంది. దాంతో, ముగ్గురు నలుగురు తాజా మాజీ మంత్రులను కూడా మళ్లీ అదృష్టం వరించనుందని టీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం కేబినెట్‌లో సీఎంగా కేసీఆర్, మంత్రిగా మహమూద్ అలీ ఉన్నారు. ఇంకా 16 మందిని మంత్రివర్గంలోకి చేర్చుకోవచ్చు. అయితే, ఇప్పుడు పాక్షికంగానే విస్తరించి, లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తిస్థాయిలో కొలువుదీర్చాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఉన్నారు. పార్టీ ముఖ్యుల నుంచి వ్యక్తమవుతున్న అంచనాల ప్రకారం.. తొలి విడతలో మంత్రి పదవి దక్కే వారి జాబితాలో ఈటల రాజేందర్, జి.జగదీశ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎస్.నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, డీఎస్ రెడ్యానాయక్, పద్మా దేవేందర్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. హరీశ్‌రావు, కేటీఆర్ సహా ఇతర మాజీ మంత్రులు, మరి కొంతమంది కొత్తవారికి లోక్‌సభ ఎన్నికల తర్వాత చోటు లభిస్తుందని అంటున్నారు. తొలి విడతలో ప్రాధాన్యం లభించని ఉమ్మడి జిల్లాలకు అప్పుడు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. కేబినెట్ విస్తరణను సీఎం కేసీఆర్ పాలనలోభాగంగా, స్వల్ప వ్యవధిలోనే ముగిసే సాధారణ కార్యక్రమంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

మొదటి వారంలో లోక్‌సభ షెడ్యూల్

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మార్చి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉందని టీఆర్ఎస్ ముఖ్యులు అంచనా వేస్తున్నారు. 2014లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మార్చి 2న వెలువడింది. తెలంగాణలో ఏప్రిల్ 30న పోలింగ్ జరిగింది. కొంచెం అటు, ఇటుగా ఇప్పుడు కూడా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల, తెలంగాణలో పోలింగ్ తేదీ అలాగే ఉండవచ్చని టీఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోంది. త్వరలో ఖాళీ కానున్న శాసన మండలి కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం, మరో రెండు టీచర్ ఎమ్మెల్సీల స్థానాలకు ఈసీ ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల తుది జాబితా ఈనెల 20న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఉన్నారని తెలుస్తోంది. ఎన్నికలు జరిగే ఎమ్మెల్సీ స్థానాలకే కాకుండా త్వరలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించవచ్చని సమాచారం. అలాగే, పార్టీ తరఫున లోక్‌సభ అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించే అవకాశం ఉంది. అలాగే, కొంతమంది నేతలకు నామినేటెడ్ పదవులు ఇస్తారని తెలుస్తోంది. లోక్‌సభ షెడ్యూల్‌కు ముందే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలను కూడా ముగించుకోవాలని సీఎం భావిస్తున్నారని సమాచారం.

11 నుంచి 'పోలీస్' ఎంపికలు!

రెండో దశ శరీర దారుఢ్య పరీక్షలు.. మార్చి మూడో వారానికి పూర్తి

» సీసీ కెమెరా నిఘాలో గ్రౌండ్‌లు

» సాంకేతిక పరికరాల వినియోగం

» మహిళా అభ్యర్థులకు ప్రత్యేక బ్యాచ్‌లు

» మొత్తం 2.60 లక్షల మంది అభ్యర్థులు



హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలోని ఎస్సై, ఏఎస్సై, కానిస్టేబుల్ స్థాయిలో రెండో దశలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు పోలీస్ నియామకబోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీస్ ఎంపిక ప్రక్రియలో దేశంలోనే తొలి సారిగా తెలంగాణలో పూర్తిస్థాయిలో సాంకేతిక పరికరాల్ని ఉపయోగిస్తున్నారు. ఎక్కడా ఎలాంటి అక్రమాలు, విమర్శలకు తావులేకుండా శరీర దారుఢ్య పరీక్షలు జరిగే గ్రౌండ్ మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉంచుతున్నారు. ఇక పురుష, మహిళా అభ్యర్థులకు ఒకే రోజు వేర్వేరు బ్యాచ్‌ల్లో శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించడం వల్ల తలెత్తే ఇబ్బందులను అధిగమించేందుకు ఈ సారి మహిళా అభ్యర్థులకు ప్రత్యేక రోజుల్లో బ్యాచ్‌ల్ని కేటాయిస్తున్నారు. ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు రెండో దశ ఎంపిక ప్రక్రియలో పాల్గొనేందుకు అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్ ప్రక్రియ శనివారం అర్ధరాత్రితో ముగుస్తుంది. ఈ నెల 11న ప్రారంభమయ్యే రెండోదశ ఎంపిక ప్రక్రియ మార్చి మూడో వారం నాటికి పూర్తి కానుంది. ఎస్సై, ఏఎస్సై, కానిస్టేబుల్ స్థాయిలో సుమారు 2.60 లక్షల మంది అభ్యర్థులు శరీర దారుఢ్య పరీక్షలకు హాజరవుతారు. ఎంపిక ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ ఇచ్చిన అధికారులు అన్ని గ్రౌండ్‌ల వద్ద శనివారం డెమో నిర్వహిస్తున్నారు. శరీర దారుఢ్య పరీక్షల నిర్వహణకు ఈ సారి పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. అభ్యర్థి ఎత్తు, ఛాతీని కొలిచేందుకు డిజిటల్ మీటర్లు ఉపయోగిస్తున్నారు. పురుష అభ్యర్థులకు 100, 800 మీటర్ల పరుగు, మహిళా అభ్యర్థులకు 100 మీటర్ల పరుగుకు ఆర్ఎఫ్ఐడీ ప్యాడ్‌లను ఉపయోగిస్తున్నారు. ఆర్ఎఫ్ఐడీ ప్యాడ్‌ని అభ్యర్థికి తగిలించడం వల్ల ఎంత సమయంలో గమ్యం చేరారన్నది ఆటోమేటిక్‌గా రికార్డు అవుతుంది. దీనివల్ల అభ్యర్థులకు .6 సెకన్ల సమయం అదనంగా కలిసొస్తుంది. షార్ట్‌పుట్, లాంగ్ జంప్ కోసం డిజిటల్ థియోడలైట్స్‌ను ఉపయోగిస్తున్నారు. 2.60 లక్షల మందికి శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని గ్రౌండ్లతో పాటు హైదరాబాద్‌లో 3 గ్రౌండ్లను ఎంపిక చేశారు.

మాయమాటలు నమ్మొద్దు..

పోలీస్ ఎంపిక ప్రక్రియ మొత్తం పారదర్శకంగా కొనసాగుతోందని ఎవరైనా తప్పుడు మార్గంలో మేలు చేస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని బోర్డు అధికారులు చెప్పారు. ప్రతి అంశం టెక్నాలజీతో ముడిపడి ఉంటుందని, ఎక్కడా మానవ ప్రమేయం ఉండదని అన్నారు. ప్రతి బ్యాచ్ ఎంపిక ప్రక్రియ జరిగే సమయంలో ప్రతి అంశం సీసీ కెమెరాల్లో రికార్డు అవుతుందని, దాన్ని భద్రపరుస్తామని తెలిపారు. భవిష్యత్‌లో ఏవైనా విమర్శలు వస్తే ఫుటేజీ ఆధారంగా విచారణ చేపడతారని అన్నారు. వేలిముద్రలు తీసుకున్న తర్వాతే అభ్యర్థుల్ని గ్రౌండ్‌లోకి అనుమతిస్తారు. అభ్యర్థులు ఫోన్లు, ఇతర వస్తువులను తీసుకురావద్దని, వాటిని భద్రపరిచేందుకు ఎలాంటి ఏర్పాట్లు ఉండవని అధికారులు తెలిపారు.

కొత్తగా కొల్లాపూర్, కోరుట్ల రెవెన్యూ డివిజన్లు

» సీఎం ఆమోదం.. జీవోలు జారీ

» 71కి చేరనున్న డివిజన్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కొత్తగా 2 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సీఎం కేసీఆర్ ఆమోదముద్ర వేశారు. కొత్తగా ప్రతిపాదిత డివిజన్లకు అనుమతించాలని నెలన్నరకిందట సీఎం వద్దకు ఫైలు వెళ్లగా.. తాజాగా సీఎం ఆమోదించారు. దాంతో నాగర్‌కర్నూలు జిల్లాలోని నాగర్‌కర్నూలు రెవెన్యూ డివిజన్‌ను పునర్వ్యవస్థీకరించి.. 4 మండలాలతో కొల్లాపూర్ డివిజన్‌ను, జగిత్యాలలోని మెట్‌పల్లి డివిజన్‌ను పునర్వ్యవస్థీకరించి.. 3 మండలాలతో కోరుట్లను రెవెన్యూ డివిజన్‌గా ప్రతిపాదించారు. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జిల్లాల పునర్వ్యవస్థీకరణ కమిటీ ఛైర్మన్ రాజేశ్వర్ తివారి గురువారం రెండు జీవోలు జారీ చేశారు. ఈ ప్రతిపాదనలపై నెలరోజుల పాటు అభ్యంతరాలు/సూచనలు/సలహాలు స్వీకరిస్తారు. ఆ తర్వాత వీటిని 15 రోజుల పాటు పరిశీలించి.. తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 69 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. కొత్త డివిజన్లు ఏర్పాటయితే ఈ సంఖ్య 71కి చేరనుంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా 2016 అక్టోబరు 11న 40 రెవెన్యూ డివిజన్లను(హైదరాబాద్, సికింద్రాబాద్ కాకుండా) పునర్వ్యవస్థీకరించి.. 26 కొత్త డివిజన్లు ఏర్పాటు చేయగా... ఆ తర్వాత తాజాగా పరకాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు.

కొత్త డివిజన్	ప్రతిపాదిత మండలాలు
కొల్లాపూర్	కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేర్, పెంట్లవెల్లి
కోరుట్ల	కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్

సివిల్స్ రాలేదా?.. నిరాశ మీకేల?

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాల్లోకి తీసుకోండని మేం సిబ్బంది వ్యవహారాల శాఖకు, వివిధ మంత్రిత్వ శాఖలకూ లేఖలు రాశాం" అని ఆయన పేర్కొన్నారు. ఏటా సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్‌కు పరీక్షకు దేశ వ్యాప్తంగా లక్షల మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కానీ ప్రిలిమ్స్ దాటి మెయిన్స్‌కు వచ్చే సరికి ఆ సంఖ్య 40 శాతానికి తగ్గిపోతోంది. మెయిన్స్‌దాటి ఇంటర్వ్యూకి వచ్చే సరికి ఆ సంఖ్య కాస్త 10-20 శాతానికి పడిపోతోంది. 2018 సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు దేశ వ్యాప్తంగా సుమారు 8లక్షల మంది దరఖాస్తు చేయగా వీరిలో కేవలం 10,500 మంది అభ్యర్థులు మాత్రమే మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరి నుంచి కేవలం 2వేల మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకి ఎంపికయ్యారు. కానీ నోటిఫికేషన్‌లో ఉన్న ఖాళీల సంఖ్య కేవలం 782 మాత్రమే. దీంతో 1200 మంది ఇంటర్వ్యూల్లో ఫెయిలై వెనుదిరుగుతున్నారు. సివిల్స్‌లో ఇంటర్వ్యూ వరకూ వచ్చారంటే ఆ అభ్యర్థిని సమర్థుడిగానే పరిగణిస్తారు. "ప్రతిభ ఉన్న ఇలాంటి వీరందరినీ ఎందుకు వదిలేయడం? దేశానికి ఇలాంటి వారూ కావాలి.. వీరి సేవల్ని వినియోగించుకోవాలి" అని యూపీఎస్సీ నిర్ణయించి కేంద్రానికి సిఫారసు చేసినట్లు అరవింద్ సక్సేనా తెలిపారు. యూపీఎస్సీ తీసుకున్న మరో కీలక నిర్ణయం: మెయిన్స్ రాసిన వారందరి స్కోర్లు ఆన్‌లైన్‌లో పెట్టడం. ఇలా చేయడం వల్ల వారి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కానివారికి ప్రైవేటు ఉద్యోగమే శరణ్యమవుతోంది. ప్రైవేటు సంస్థలు ఈ డాటాను సానుకూలంగా వాడుకోడానికి వీలుంటుంది. ఎవరి ప్రతిభ ఎందులో ఉందన్నది ప్రభుత్వ రిక్రూట్‌మెంట్లో కంటే ప్రైవేటు సంస్థలే మెరుగ్గా అంచనావేస్తాయని, ఆ దృష్ట్యా ఆన్‌లైన్‌లో స్కోర్లు చూసి వారిని ఇంటర్వ్యూలకు కంపెనీలే పిలిపించి ఉద్యోగాలు ఇస్తాయని ఓ అధికారి అన్నారు. ఎన్ఐసీ ఇటీవల ఒక వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఇంటెగ్రేటెడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ పబ్లిక్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీస్ అని దానికి పేరు. అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, కులం, వర్గం, చిరునామా, మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్.. లాంటి వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పెడతారు. ఒకవేళ ఈ వివరాలు పెట్టడం తమకు ఇష్టం లేదని అభ్యర్థి నిరాకరిస్తే ఆ వ్యక్తికి సంబంధించిన వివరాలుండవు. తన సమ్మతి లేదా అసమ్మతిని అభ్యర్థి దరఖాస్తులోనే పేర్కొనవచ్చునని యూపీఎస్సీ తెలిపింది. అభ్యర్థి వివరాలు, స్కోర్లు అందుబాటులో ఉండడం వల్ల వివిధ ఉపాధి కల్పన సంస్థలు తమకు నచ్చిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకొనే వీలుంటుందని చెబుతున్నారు.

మరో 200 పీజీ సీట్లు..!

» ప్రతిపాదనలు సిద్ధం చేసిన వైద్య విద్య సంచాలకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వచ్చే (2019-20) విద్యా సంవత్సరానికి వైద్య విద్యలో రాష్ట్రానికి కొత్తగా 200 పీజీ సీట్లు మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరబోతోంది. ఈ మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేసి మార్చి 15లోగా కేంద్రానికి పంపాలని వైద్య విద్య సంచాలకులు రమేశ్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా మెడికల్ కాలేజీల్లోని ప్రొఫెసర్లు, విద్యార్థుల నిష్పత్తి వివరాలను త్వరగా ప్రభుత్వానికి పంపాలని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్‌కు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఏడు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో నిజామాబాద్, రిమ్స్ ఆదిలాబాద్‌కు పీజీ సీట్లు లేవు. తొలిసారిగా వీటికి పీజీ సీట్లు కేటాయించాలని ప్రతిపాదిస్తున్నారు. మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీలో నాన్ క్లినికల్ విభాగంలో పీజీ సీట్ల పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణకు గత రెండేళ్లలో 260 పీజీ సీట్లు కొత్తగా వచ్చాయి. ఈ ఏడాది 150 నుంచి 200 సీట్లు రావచ్చని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా వైద్య విద్యకు సంబంధించి 32వేల పీజీ సీట్లే అందుబాటులో ఉన్నాయి. ఈఏడాది నీట్ పీజీ పరీక్షకు దాదాపు 1.40 లక్షల మంది హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో ఏటా ఆరు నుంచి ఏడు వేల మంది విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేస్తున్నారు. కానీ, ఆ నిష్పత్తిలో మన దగ్గర పీజీ సీట్లు లేవు.


ఈపీఎఫ్ కార్యాలయం ఎదుట రిటైర్డ్ ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

పెన్షనర్ల హామీలు మరిచిన కేంద్రం

» రిటైర్డ్ ఉద్యోగుల అర్ధనగ్న నిరసన

బర్కత్‌పుర/హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పింఛనుదారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బర్కత్‌పురలోని ఈపీఎఫ్ కార్యాలయం ఎదుట గురువారం వారు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్స్‌కు కనీసం రూ.9వేలు పింఛను ఇవ్వాలని, ప్రతి 3 నెలలకు కరువు పరిహారం అందజేయాలని, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసనలో ముషీరాబాద్, అంబర్‌పేట ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏఐవైడీ సదస్సుకు హైదరాబాద్ యువకుడు



హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలో జరగనున్న భారత్-ఆస్ట్రేలియా యూత్ డైలాగ్ (ఏఐవైడీ) సదస్సుకు హైదరాబాద్‌కు చెందిన రాజా కార్తికేయ ఎంపికయ్యాడు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతం కోసం వినూత్న ఆలోచనలను అందించాలన్న లక్ష్యంగా ప్రతి ఏటా ఈ సదస్సు జరుగుతోంది. ఈ నెల 20-23 మధ్య జరగనున్న 8వ సదస్సులో సిడ్నీ, మెల్‌బోర్న్‌లలో జరగనుంది. ఈ సదస్సు కోసం వివిధ రంగాల్లో ప్రతిభ చాటుతున్న 11 మంది యువకులను భారత్ నుంచి ఎంపిక చేశారు.

టీఎస్‌ఐపాస్‌లో కమర్షియల్ ట్యాక్స్ రిజిస్ట్రేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పరిశ్రమల అనుమతులను సులభతరం చేసేందుకు ఉద్దేశించిన టీఎస్‌ఐపాస్‌లో సవరణలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి పారిశ్రామిక అనుమతులతో పాటు కమర్షియల్ ట్యాక్స్ రిజిస్ట్రేషన్ కూడా చేస్తామని పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

నీట్ పీజీలో అమ్రాబాద్ విద్యార్థి ప్రతిభ


ప్రదీప్ రాజ్ చౌహాన్

అమ్రాబాద్, ఫిబ్రవరి 7: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం లక్మాపూర్ గ్రామానికి చెందిన ముడావత్ ప్రదీప్‌రాజ్ చౌహాన్ నీట్ మెడిసన్ ఎంట్రెన్స్ 2018లో రాష్ట్ర స్థాయిలో ఎస్టీ కోటాలో రెండో ర్యాంకు(ఓవరాల్‌గా 4,600వ ర్యాంకు) సాధించారు. దీంతో ఆయన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ కళాశాలలో హౌస్ సర్జన్‌గా ప్రాక్టీస్ చేస్తూనే తొలి ప్రయత్నంలో ర్యాంక్ సాధించినందుకు కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం, స్నేహితులు ప్రదీప్‌రాజ్‌కు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వం వద్ద పదోన్నతుల ప్రతిపాదనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఏకీకృత సర్వీస్ రూల్స్ ఆధారంగా ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ అందించింది. ఈ ప్రతిపాదనలపై న్యాయ శాఖ అభిప్రాయం తీసుకున్న తర్వాత ఆర్థిక శాఖ ఆమోదానికి ఫైలు వెళ్లనుంది.

మార్చి 13 నుంచి పీజీఈసెట్ దరఖాస్తులు

ఎంటెక్, ఎంఫార్మసీలో ప్రవేశాలకు నిర్వహించే పీజీఈసెట్ ప్రవేశ పరీక్షకు మార్చి 13వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని టీఎస్‌సీహెచ్‌ఈ చైర్మన్ పాపిరెడ్డి తెలిపారు. విద్యార్థులు ఏప్రిల్ 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 28-31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహిస్తారు.

13 ఇంజనీరింగ్ కాలేజీల మూసివేత?

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల మూసివేత పరంపర కొనసాగుతోంది. 2019-20 విద్యా సంవత్సరంలో మూసివేసేందుకు అనుమతివ్వాల్సిందిగా జేఎన్‌టీయూకి 13 ఇంజనీరింగ్ కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. దీంతో 7 వేల బీటెక్ సీట్ల వరకు తగ్గనున్నాయి.

ఆ కానిస్టేబుళ్లకు న్యాయం చేయండి: సంఘం

కోర్టు కేసుల వల్ల మధ్యలోనే నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ వల్ల అన్యాయానికి గురవుతున్న కానిస్టేబుళ్లకు తగు న్యాయం చేయాలని డీజీపీ మహేందర్‌రెడ్డికి పోలీసు అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది. గురువారం డీజీపీని ఆయన కార్యాలయంలో సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యల పట్ల డీజీపీ సానుకూలంగా స్పందించారని పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు వై.గోపిరెడ్డి తెలిపారు.

14 నుంచి డీఎల్, జేఎల్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సంక్షేమ గురుకులాల్లోని డిగ్రీ లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు రాత పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు శుక్రవారం నుంచి పరీక్ష ముందు రోజు వరకూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీఆర్ఈఐఆర్‌బి చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 040-23317140 నంబరులో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర సర్వీసులోకి ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్

ఢిల్లీలో తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ అశోక్‌కుమార్ కేంద్ర సర్వీసులోకి వెళ్లనున్నారు. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. గతంలో పౌర విమానయాన శాఖ జాయింట్ సెక్రటరీగా పనిచేశారు. ఇప్పుడు 'నమామి గంగా' ప్రాజెక్టులో పనిచేయనున్నారు.

రైతుకు సాయం 10 వేలివ్వాలి: ఏఐకేఎంఎస్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రైతుకు కేంద్రం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచాలని ఆల్ ఇండియా కిసాన్ మజ్దూర్ సభ (ఏఐకేఎంఎస్) అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. పోడు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు కూడా 10వేలు అందించాలని గురువారం డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలతో సమానంగా వేతనాలివ్వండి

» మేనకాగాంధీకి మినీ అంగన్‌వాడీల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్లతో సమానంగా తమకు నెలకు రూ.10,500 వేతనం చెల్లించాలని కేంద్ర మంత్రి మేనకా గాంధీకి రాష్ట్ర మినీ అంగన్‌వాడీ టీచర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. సంఘం నేతలు గురువారం ఢిల్లీలో మేనకాను కలిసి వినతిపత్రం అందంజేశారు. తమ విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మి తెలిపారు.

సీఆర్‌ఐఎస్ ఆర్ జీఎంగా రవిప్రసాద్ పాడి



హైదరాబాద్, ఫిబ్రవరి 7: సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టం(సీఆర్‌ఐఎస్) రీజినల్ జనరల్ మేనేజర్(ఆర్‌జీఎం)గా దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ రవిప్రసాద్ పాడి నియమితులయ్యారు. ఈ మేరకు రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే పరిధిలోని సీఆర్‌ఐఎస్ కార్యకలాపాలను ఆయన పర్యవేక్షించనున్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్త ఎస్వీఎస్ శాస్త్రి కన్నుమూత

బర్కత్‌పుర/హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మశ్రీ ఎస్వీఎస్ శాస్త్రి(90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బర్కత్‌పురలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. వ్యవసాయ రంగంలో విశిష్ట పరిశోధనలు చేసిన ఆయన అనేక అవార్డులను అందుకున్నారు. శాస్త్రి అంత్యక్రియలు గురువారం బన్సీలాల్‌పేట శ్మశాన వాటికలో నిర్వహించారు.

విద్యుత్తు కొరత అధిగమించాం

నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తున్నాం.. ట్రాన్స్‌మిషన్ లైన్లకే రూ.22 వేల కోట్లు

» ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు



జాతీయ సదస్సులో మాట్లాడుతున్న ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు

పంజాగుట్ట/హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఏర్పాటుకు ముందు కరెంట్ కొరత తీవ్రంగా ఉండేదని.. రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ విజన్, దిశానిర్దేశంతో చీకట్లను తొలగించి అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నామని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు అన్నారు. నాలుగున్నరేళ్లలో తెలంగాణ విద్యుత్తు రంగం ఎన్నో మైలురాళ్లను అధిగమించిందన్నారు. హైదరాబాద్‌లో సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీపీఆర్‌ఐ) ఆధ్వర్యంలో హైవోల్టేజ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ త్వరలో భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను అందుబాటులోకి వస్తుందని, యాదాద్రి ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా గత ఏడాది జనవరి 1 నుంచి 25 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా నిరంతర విద్యుత్తు అందిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా తలసరి విద్యుత్తు వినియోగం 1,122 యూనిట్లు ఉంటే, తెలంగాణలో 1,727 యూనిట్లుగా ఉందని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల కిందట 14 వేల మెగావోల్ట్ యాంప్(ఎంవీఏ)సామర్థ్యం ఉంటే.. ఇప్పుడు దానిని 27వేలకు చేర్చామన్నారు. తెలంగాణలో ట్రాన్స్‌మిషన్ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చామని, రూ.22వేల కోట్లతో ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను పటిష్ఠం చేశామన్నారు. ఎంతటి డిమాండ్‌నైనా ఎదుర్కొనే సత్తా తెలంగాణకు ఉందన్నారు. సీఎం కేసీఆర్ దగ్గరుండి పరిశీలించడంవల్లే వార్ధా-నిజామాబాద్ మధ్య 765కేవీ కారిడార్ పనులు నిర్దేశిత వ్యవధిలో పూర్తయ్యాయయని చెప్పారు. దీని వల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కడినుంచైనా కరెంట్ తీసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. సీపీఆర్‌ఐ డైరెక్టర్ జనరల్ వీఎస్ నందకుమార్ మాట్లాడుతూ విద్యుత్తు రంగం అభివృద్ధితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. దేశవ్యాప్తంగా 400/800 కేవీ లైన్లకు సామర్థ్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియను చేపడుతున్నామన్నారు.

హెచ్‌టీఎల్ఎస్ పనులు పూర్తి చేయండి

హైదరాబాద్ శివారు శివరాంపల్లిలో చేపట్టిన హెచ్‌టీఎల్ఎస్ 220కేవీ కండక్టర్ పనులను పూర్తిచేయాలని సీఎండీ ప్రభాకర్‌రావు ఆదేశించారు. రూ.100 కోట్లతో చేపట్టిన పనులను పరిశీలించిన ఆయన.. ఈ లైన్ పూర్తయితే ఇతర లైన్లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. కాగా, విద్యుత్‌సౌధలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను సీఎండీ ఆవిష్కరించారు. మరోవైపు.. ప్రభాకర్‌రావు విద్యుత్తు రంగంలో అడుగుపెట్టి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. విద్యుత్తు అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 'విద్యుత్ దార్శనికుడు' సీడీని ప్రభాకర్‌రావు ఆవిష్కరించారు.

కరెంట్ తెలంగాణ

రాష్ట్రానికి ఎన్టీపీసీ బూస్ట్.. మూడేళ్లలో 23 వేల మెగావాట్లకు సామర్థ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సాగునీటి ప్రాజెక్టులకూ విద్యుత్తు కొరత ఉండదు. ఎత్తిపోతల పథకాలకూ కరెంటుకు లోటుండదు! రాబోయే రోజుల్లో రాష్ట్రం 'కరెంట్ తెలంగాణ' కానుంది. రామగుండంలో నిర్మిస్తున్న 4000 మెగావాట్ల తెలంగాణ సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్కేంద్రం నుంచి 85 శాతం కరెంట్‌ను ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 2022నాటికి పూర్తి కానున్న ఈ ప్రాజెక్టు నుంచి తెలంగాణకు 3400 మెగావాట్లు కేటాయిస్తారు. ఇక, 4000 మెగావాట్ల యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టు కూడా పూర్తికానుంది. దాంతో, ఏకకాలంలో 7,400 మెగావాట్ల కరెంట్ రాష్ట్రానికి వచ్చి చేరనుంది. దాంతో, 2022 కల్లా తెలంగాణలో విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 23 వేల మెగావాట్లకు చేరనుంది. ప్రస్తుతం మిగులు కరెంట్‌ను రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు అందిస్తున్న విద్యుత్తు సంస్థలు.. డిమాండ్ సమయంలో ఆయా రాష్ట్రాల నుంచి పొందేలా ఒప్పందం చేసుకున్నాయి.

ఎన్టీపీసీ కొంత చవకే

తెలంగాణ జెన్‌కో థర్మల్, ఛత్తీస్‌గఢ్ కరెంట్‌తో పోల్చుకుంటే ఎన్టీపీసీ కరెంట్ కొంత చవకకే రానుంది. ఇది యూనిట్ రూ.3.89లకే దొరుకుతుంది. కాగా, రాష్ట్రం కొనుగోలు చేసే కరెంట్‌లో సింగరేణిదే చవకైన కరెంట్. మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 1200 మెగావాట్ల సింగరేణి కరెంట్ యూనిట్ రూ.3.42లకే లభిస్తోంది.

వడివడిగా ప్రాజెక్టులు

గత రెండేళ్లలో (2016 మార్చి నుంచి 2018 డిసెంబరు) 1,760 మెగావాట్ల పవర్ ప్లాంట్లు తెలంగాణలో అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ కేటీపీఎస్ ఏడో దశలో 800 మెగావాట్ల విద్యుత్తు ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. 42 నెలల రికార్డు సమయంలో దీనిని పూర్తి చేశారు. కాకతీయ మొదటి, రెండో దశల్లో 1400 మెగావాట్లు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా 1080 మెగావాట్ల భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను 2019-20 ఆర్థిక సంవత్సరంలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. దీన్ని రూ.8,536 కోట్ల వ్యయంతో కడుతున్నారు. రూ.29,965 కోట్లతో దామరచర్లలో నిర్మిస్తున్న 4 వేల మెగావాట్ల ప్లాంట్ తొలి దశలో మూడు యూనిట్లు (ఒక్కోటి 800 మెగావాట్లు) 2020-21కల్లా పూర్తి కానుండగా.. ఆ తర్వాత ప్రతి ఆరు నెలలకు ఒకటి చొప్పున 2021-22కల్లా 4 వేల మెగావాట్లు అందుబాటులోకి రానుంది.



రాష్ట్రంలోని విద్యుత్తు యూనిట్లు, సగటు విద్యుత్తు కొనుగోలు వ్యయం తీరిదీ!

ఉత్పాదక సంస్థలు	కొనుగోలు వ్యయం (యూనిట్‌కు)
జెన్‌కో థర్మల్ కేంద్రాలు	రూ.4.49
జెన్‌కో జల విద్యుత్కేంద్రాలు	రూ.4.42
ఎన్టీపీసీతోపాటు కేంద్ర విద్యుత్తు సంస్థలు	రూ.3.89
సంప్రదాయేతర ఇంధన వనరులు	రూ.5.87
సింగరేణి	రూ.3.42
థర్మల్ పవర్ టెక్, ఛత్తీస్‌గఢ్	రూ.4.09
మార్కెట్ కొనుగోళ్లు	రూ.4.84
సగటు కొనుగోలు వ్యయం	రూ.4.37

కవ్వాల్ ఫారెస్ట్‌లో కరెంట్ బంద్!

» ఏజెన్సీలో విద్యుత్ కనెక్షన్లు కఠినతరం

» చర్యలపై పోలీసు, అటవీ అధికారులు చెప్పాలి

» రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్ట్‌లో విద్యుత్తు సరఫరా నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పులుల వేటకు సులభంగా విద్యుత్తు తీగలతో ఉచ్చులు ఏర్పాటు చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. స్థానికులకు విద్యుత్తు కనెక్షన్ల మంజూరులో కఠిన నిబంధనలు రూపొందించాలని, అర్హులకే విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని స్పష్టం చేసింది. పులుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై కేంద్ర అటవీశాఖతోపాటు జాతీయ పులుల సంరక్షణ సంస్థ రెండు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో పులుల పరిరక్షణకు ప్రత్యేక దళాన్ని కేంద్రం ఏర్పాటు చేసిన దృష్ట్యా స్థానిక అటవీ అధికారులకు ఆయుధాలిచ్చే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని సూచించింది. ఏజెన్సీలో కూంబింగ్ నిర్వహించి వేటగాళ్ల బారి నుంచి వన్యప్రాణులను కాపాడాలని ఆదేశించింది ఈ మేరకు సీజే రాధాకృష్ణన్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టులోని పులుల సంరక్షణ కోసం చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలని కోరుతూ జాగిర్ దియాసుర్ దాఖలు చేసిన పిల్‌ను ధర్మాసనం గురువారం మరోసారి విచారించింది. పోలీసు, ఎక్సైజ్, అటవీ, విద్యుత్తు శాఖల అధికారులు వన్యప్రాణుల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక, చట్టాల అమలుపై వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది.



చిన్న ఉపగ్రహాలతో లాభాలెన్నో

» ఆర్‌సీఐలో డీఆర్‌డీవో చైర్మన్ సతీశ్‌రెడ్డి

ఉపగ్రహాల పరిమాణం తగ్గడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయని రక్షణ పరిశోధనా అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) చైర్మన్ డాక్టర్ సతీశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనివల్ల భవిష్యత్తులో టెక్నాలజీరంగ రూపురేఖలే మారిపోతాయన్నారు. చిన్న చిన్న ఉపగ్రహాలు అందుబాటులోకి రావడం వల్ల భూమికి సంబంధించిన అనేక అంశాలు తెలుసుకోవచ్చని చెప్పారు. చిన్న ఉపగ్రహాలు, వ్యవస్థలపై రెండు రోజుల అంతర్జాతీయ సమావేశం బుధవారం హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్(ఆర్‌సీఐ)లో ప్రారంభమైంది. దీనికి సతీశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్న ఉపగ్రహాలు ఎక్కువగా అందుబాటులోకి రావడం వల్ల కొన్ని ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. "మనం జాగ్రత్తగా ఉండకపోతే చిన్న ఉపగ్రహాల విప్లవం ఒక సారి వెలిగి ఆరిపోతుంది. అంతరిక్షంలో ఉపగ్రహ శకలాల సమస్య కూడా ఏర్పడుతుంది" అని సతీశ్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్న ఉపగ్రహాల వల్ల చాలా ఉపయోగాలున్నాయని జాతీయ సాంకేతిక పరిశోధనా సంస్థ(ఎన్‌టీఆర్‌వో) చైర్మన్ డాక్టర్ సతీశ్ చంద్ర ఝా పేర్కొన్నారు. "వీటిని వేగంగా నిర్మించవచ్చు. రకరకాల అప్లికేషన్లకు వాడవచ్చు. భూమిపై కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిపై ప్రతి క్షణం నిఘా పెట్టవచ్చు. ఈ ఉపగ్రహాలను ఇంకా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చనే అంశంపై కొత్త కొత్త పరిశోధనలు జరుగుతున్నాయి" అని ఆయన వెల్లడించారు. అనంతరం అంతరిక్ష పరిశోధనా రంగంలో విశిష్ట పరిశోధనలు చేసిన డాక్టర్ పీఎస్ గోయల్‌కు జీవిత సాఫల్య పురస్కారం అందించారు.

\- స్పెషల్ డెస్క్

జిల్లా కాంగ్రెస్‌ల సారథులు వీరే

(మొదటి పేజీ తరువాయి)



రావడంతో ఉమ్మడి జిల్లాల డీసీసీలతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను ఎదుర్కొంది. లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న అధిష్ఠానం.. కొత్త జిల్లాలకు పార్టీ అధ్యక్షుల నియామకం పూర్తిచేయాలంటూ టీపీసీసీని ఆదేశించింది. దీంతో అన్ని జిల్లాల కమిటీలపై కసరత్తు చేసిన టీపీసీసీ.. అధ్యక్షుల ప్రతిపాదనలను ఏఐసీసీకి పంపింది. పరిశీలించిన అధిష్ఠానం.. వాటికి ఆమోదముద్ర వేసింది. పాత డీసీసీ అధ్యక్షుల్లో ఆదిలాబాద్ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, మెదక్ అధ్యక్షురాలు సునీతా లక్ష్మారెడ్డి, నిజామాబాద్ అధ్యక్షుడు తాహెర్ బిన్ అహ్మద్‌లకు కొత్త జాబితాలో చోటు దక్కలేదు. ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు ఐత సత్యం మరణించగా.. రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేష్ టీఆర్ఎస్‌లో చేరారు. కొత్త జాబితాలో వికారాబాద్, కొత్తగూడెం, కుమ్రం భీం జిల్లాల డీసీసీ అధ్యక్షులుగా ఎమ్మెల్యేలు రోహిత్‌రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, ఆత్రం సక్కు నియమితులయ్యారు. సంగారెడ్డి డీసీసీ పదవి ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మలాగౌడ్‌కు, జయశంకర్ భూపాలపల్లి డీసీసీ పదవి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సతీమణి గండ్ర జ్యోతికి దక్కాయి. మంచిర్యాల డీసీసీ కూడా ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ప్రేంసాగర్ రావు సతీమణి కొక్కిరాల సురేఖకు దక్కింది. 29 డీసీసీలు, 4 నగర కమిటీల్లో 10 రెడ్డి సామాజిక వర్గానికి, రెండు బ్రాహ్మణులకు, ఒకటి వెలమ; ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రెండు చొప్పున, 12 కమిటీల్లో బీసీలను నియమించింది. ఖమ్మం కార్పొరేషన్లో ముస్లింలు ఎక్కువగా ఉన్నందున నగర కాంగ్రెస్‌కు జావెద్‌ను అధ్యక్షుడిగా నియమించింది. అలాగే కమ్మ సామాజిక వర్గం వారూ ప్రభావితం చేసే స్థాయిలో ఉండడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన నాగండ్ల దీపక్‌చౌదరిని నగర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షునిగా నియమించింది. కాగా.. డీసీసీ అధ్యక్షుల నియామకం కాంగ్రెస్‌లో చిచ్చు రాజేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్యే వనమాను నియమించడంతో అధ్యక్ష పదవి ఆశించిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆయన పీసీసీ ప్రధాన కార్యదర్శి పదవికి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కు సమాచారమిచ్చినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు డీసీసీ పదవికి అవకాశం ఇచ్చి, తర్వాత లేఖను రద్దు చేశారని, ఇప్పుడు అవకాశం ఉన్నా.. డీసీసీ పగ్గాలు ఇవ్వలేదని సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆయన టీఆర్ఎస్ వైపు అడుగులు వేస్తున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బుధవారం ఖమ్మంలో జరిగిన సీఎల్పీ నేత భట్టి సన్మాన సభకు కూడా రేగా హాజరు కాకపోవడం గమనార్హం.

లోక్‌సభ ఎన్నికలకల్లా క్షేత్రస్థాయి కమిటీలు

రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు, 4 కార్పొరేషన్లకు కమిటీల నియామకం పూర్తి కావడంతో క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్ఠం చేసుకునేందుకు మార్గం సుగమం అయింది. కొత్తగా అధ్యక్షులు.. స్థానిక నేతలతో సంప్రదింపులు జరిపి కమిటీల కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యవర్గాల సభ్యుల ప్రతిపాదనలు టీపీసీసీకి పంపడం, వాటిని ఆమోదించడం రానున్న వారం, పది రోజుల్లో పూర్తవుతుందని టీపీసీసీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

ఏఐసీసీ నియమించిన జిల్లా, నగర కమిటీల అధ్యక్షులు వీరే..

జిల్లా కాంగ్రెస్ కమిటీ	అధ్యక్షుని పేరు	కేటగిరీ
ఆదిలాబాద్	భార్గవ్ దేశ్‌పాండే	ఓసీ- బ్రాహ్మణ
మంచిర్యాల	కొక్కిరాల సురేఖ	ఓసీ-వెలమ
నిర్మల్	రామారావు పటేల్ పవార్	బీసీ
కుమ్రం భీం ఆసిఫాబాద్	ఆత్రం సక్కు	ఎస్టీ
కరీంనగర్	కె. మృత్యుంజయం	ఓసీ- బ్రాహ్మణ
జగిత్యాల	ఎ. లక్ష్మణ్ కుమార్	ఎస్సీ
పెద్దపల్లి	ఈర్ల కొమురయ్య	బీసీ
రాజన్న సిరిసిల్ల	ఎన్. సత్యనారాయణగౌడ్	బీసీ
నిజామాబాద్	మానాల మోహన్‌రెడ్డి	ఓసీ-రెడ్డి
కామారెడ్డి	కైలాష్ శ్రీనివాసరావు	ఓసీ- ఆర్యవైశ్య
వరంగల్ అర్బన్-రూరల్	నాయిని రాజేందర్‌రెడ్డి	ఓసీ-రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి	గండ్ర జ్యోతి	ఓసీ-రెడ్డి
జనగామ	జంగా రాఘవరెడ్డి	ఓసీ-రెడ్డి
సంగారెడ్డి	నిర్మలాగౌడ్	బీసీ
మెదక్	తిరుపతిరెడ్డి	ఓసీ-రెడ్డి
సిద్ధిపేట	టి. నర్సారెడ్డి	ఓసీ-రెడ్డి
వికారాబాద్	పి. రోహిత్‌రెడ్డి	ఓసీ-రెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి	కూన శ్రీశైలంగౌడ్	బీసీ
రంగారెడ్డి	చల్లా నర్సింహారెడ్డి	ఓసీ-రెడ్డి
మహబూబ్‌నగర్	ఓబెదుల్లా కొత్వాల్	ముస్లిం
వనపర్తి	శంకర్ ప్రసాద్	బీసీ
జోగులాంబ గద్వాల	పటేల్ ప్రభాకర్‌రెడ్డి	ఓసీ-రెడ్డి
నాగర్‌కర్నూలు	వంశీ కృష్ణ	ఎస్సీ
సూర్యాపేట	చెవిటి వెంకన్న యాదవ్	బీసీ
యాదాద్రి భువనగిరి	బి. భిక్షమయ్యగౌడ్	బీసీ
మహబూబాబాద్	జె. భరత్ చంద్రారెడ్డి	ఓసీ-రెడ్డి
నల్లగొండ	కె. శంకర్ నాయక్	ఎస్టీ
భద్రాద్రి కొత్తగూడెం	వనమా వెంకటేశ్వరరావు	బీసీ
ఖమ్మం	పువ్వాడ దుర్గా ప్రసాద్	ఓసీ-కమ్మ

నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు

ఖమ్మం నగర కాంగ్రెస్	జావేద్	ముస్లిం
గ్రేటర్ హైదరాబాద్	అంజన్ కుమార్ యాదవ్	బీసీ
నిజామాబాద్ నగర కాంగ్రెస్	కేశ వేణు	బీసీ
వరంగల్ నగర కాంగ్రెస్	కడారి శ్రీనివాసరావు	బీసీ

నా ప్రాజెక్టు రిపోర్టు తెచ్చుకునేందుకే వెళ్లా

» ఏ ఇతర డాక్యుమెంట్లూ ఇంట్లోంచి తీసుకెళ్లలేదు

» అత్తయ్య వచ్చాక కుదరదనే వెళ్లాను

» మామయ్య హత్యతో నాకు సంబంధం లేదు: శిఖా



హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జయరామ్ హత్యతో తనకెలాంటి సంబంధం లేదని ఆయన మేనకోడలు శిఖా చౌదరి పేర్కొంది. హత్య జరిగిన విషయం తెలిశాక.. జయరామ్ ఇంటికి ఎందుకు వెళ్లాల్సి వచ్చిందనే దానిపై వివరణ ఇచ్చింది. అంతకుముందు జయరామ్ తన ప్రాజెక్టు రిపోర్టును ఇంటికి తీసుకెళ్లారని.. దాన్ని తెచ్చుకునేందుకే ఆయన ఇంటికి వెళ్లానంది. అత్త పద్మశ్రీతో (జయరామ్ భార్య) తమకు సత్సంబంధాలు లేవని.. ఆమె వస్తే తాను ఇంటికి వెళ్లే పరిస్థితి ఉండదని.. అందుకే అమెరికా నుంచి ఆమె వచ్చేలోపే ఇంటికి వెళ్లి ప్రాజెక్టు రిపోర్టు తెచ్చుకున్నానంది. ఆయన ఇంట్లోంచి తానెలాంటి విలువైన డాక్యుమెంట్లను వెంట తెచ్చుకోలేదని స్పష్టం చేసింది. గురువారం ఓ న్యూస్ చానల్‌తో ఆమె మాట్లాడింది. 'అంకుల్ చనిపోయారని తెలిసినా నా ప్రాజెక్టు వర్క్ గురించి ఆలోచించడం ముమ్మాటికీ తప్పే. నేను అలా ప్రవర్తించడం సరికాదు' అని వ్యాఖ్యానించింది. హత్య జరిగిన రోజూ ఆయన తనతో మాట్లాడారని చెప్పింది. "29న మధ్యాహ్నం 2గంటలకు అంకుల్ మా ఇంటికి వచ్చారు. రాత్రి 8గంటల దాకా నా కొత్త ప్రాజెక్టు వర్క్ గురించి మాట్లాడుకున్నాం. తిరిగి వెళుతూ ఆయన నా ప్రాజెక్టు రిపోర్టును వెంట తీసుకెళ్లారు. మరుసటి రోజు ఉదయం నాకు ఫోన్ చేసి రూ. కోటి సర్దమని అడిగారు. ఎందుకని అడిగేంత అవకాశం కూడా నాకు ఇవ్వకుండా వెంటనే ఫోన్ పెట్టేశారు. 31న ఉదయం కూడా ఫోన్‌చేసి డబ్బు అడిగారు. ఎందుకని అడిగితే.. ఏడాది క్రితం తాను ఒకరి వద్ద రూ.4కోట్లు అప్పు తీసుకున్నట్లు, వాళ్లు తీర్చమని తీవ్ర ఒత్తిడి చేస్తున్నట్లు చెప్పారు. నేను ఆయనతో మాట్లాడటం అదే చివరి సారి. మరుసటి రోజు ఉదయం మా అమ్మ ఫోన్‌చేసి అంకుల్ చనిపోయారని చెబితేనే నాకు తెలిసింది" అని పేర్కొంది. జయరామ్‌కు సంబంధించిన ఆస్తిపాస్తులేవీ తన పేరుమీద లేవని స్పష్టం చేసింది. తనకు 2017లో రాకేశ్‌రెడ్డితో పరిచయమైందని.. అతడి ప్రవర్తన సరిగా లేకపోవడంతో దూరం పెట్టానని... ఏడునెలల్లో అతడితో తాను మాట్లాడలేదని చెప్పింది. రూ.4కోట్లు అప్పిచ్చే స్థోమత రాకేశ్‌కు లేదని స్పష్టం చేసింది. హత్య కేసులో అత్త పద్మశ్రీని ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారని వాపోయింది.



వెయ్యి కోట్లు.. కుట్ర?

» కెనడా కంపెనీ సీఈవో రాజస్థాన్‌లో మృతి.. ల్యాప్‌టాప్‌లు, పెన్‌డ్రైవ్‌ల పాస్‌వర్డ్స్ గాయబ్!

» అతడి కంపెనీలో కస్టమర్ల సొమ్ము వెయ్యికోట్లు.. పాస్‌వర్డ్స్ లేనిదే లావాదేవీలు జరపలేని పరిస్థితి

» జైపూర్‌లో నకిలీ ధ్రువపత్రాల మాఫియా!.. అతడి డెత్‌సర్టిఫికెట్ నకిలీదని అనుమానం

జైపూర్, ఫిబ్రవరి 7: ఉండీ.. లేనట్టుండే ఆన్‌లైన్ ప్రపంచంలో.. లేకున్నా ఉండే క్రిప్టోకరెన్సీతో వ్యాపారం చేసే ఔత్సాహిక పారిశ్రామిక వేత్త అతడు! ఎక్కడో కెనడా నుంచి వచ్చి.. రాజస్థాన్‌లో వాంతులు, విరేచనాలతో చనిపోయాడు. అతడి వ్యాపారానికి సంబంధించిన పాస్‌వర్డ్స్ అన్నీ అతడితో పాటే అనంతవాయువుల్లో కలిసిపోయాయి!! ఆ పాస్‌వర్డ్స్ లేకుంటే.. అతడి కంపెనీ ద్వారా లావాదేవీలు జరిపే అవకాశం లేదు. ప్రస్తుతం అతడి కంపెనీలో ఉన్న క్రిప్టోకరెన్సీ విలువ 190 మిలియన్ల కెనడా డాలర్లు. మన రూపాయల్లో అక్షరాలా వెయ్యి కోట్లు. అతడి పేరు.. గెరాల్డ్ విలియం కాటన్. కెనడాలో 2013లో అతడు క్వాడ్రిగా సీఎక్స్ పేరుతో.. క్రిప్టోకరెన్సీ ఎక్స్‌చేంజ్ స్టార్టప్‌ను ప్రారంభించాడు. కొద్ది నెలలుగా ఆ కంపెనీ ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. వినియోగదారులు తమ సొమ్ముతో లావాదేవీలకు వీలుకపోయింది. ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయంటూ.. 2018 డిసెంబరు 4న ఆ సంస్థ ఒక ప్రకటన చేసింది. ఆ తర్వాత ఐదు రోజులకే క్వాడ్రిగా సీఎక్స్ సీఈవో గెరాల్డ్ జైపూర్‌లోని ఎస్కార్ట్ ఫోర్టిస్ ఆస్పత్రిలో చనిపోయినట్టు గెరాల్డ్ భార్య ప్రకటించారు. ఇందులో ట్విస్ట్ ఏంటంటే.. చనిపోవడానికి కేవలం 13 రోజుల ముందు నవంబరు 27న.. గెరాల్డ్ తన స్థిరచరాస్తుల్నింటికీ తన భార్య జెన్నిఫర్ రాబర్ట్‌సనే వారసురాలంటూ వీలునామా రాశాడు. అయితే.. ఆ కంపెనీ వినియోగదారులు మాత్రం.. రాజస్థాన్‌లో నకిలీ ధ్రువపత్రాల మాఫియా ఉందని.. దీని వెనుక కుట్ర కోణం ఉందని సందేహం వెలిబుచ్చుతున్నారు. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో బాధితులు కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉంటుంది. కానీ, క్వాడ్రిగా సీఎక్స్ కోర్టుకెళ్లి బాధితులు తమపై నెలపాటు కేసులు పెట్టకుండా ఉత్తర్వు తెచ్చుకుంది.



గెరాల్డ్ విలియం కాటన్

మోదీ ఓ పిరికిపంద: రాహుల్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. మోదీ ఒక పిరికిపంద అని విమర్శించారు. దేశ భద్రత, రాఫెల్ కుంభకోణం, ఆర్థిక వ్యవస్థపై చర్చ అంటే ఆయన పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే రాఫెల్, దేశ భద్రత వంటి అంశాలపై కేవలం 5 నిమిషాలు చర్చకు రావాలని సవాలు విసిరారు. ఏఐసీసీ మైనారిటీ విభాగం గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ఎంతోమంది ముస్లింల మనోభావాలను విరుద్ధంగా బీజేపీ ట్రిపుల్ తలాక్ బిల్లును తీసుకొచ్చిందని విమర్శించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ బిల్లులోని నేర నిబంధనలను తొలగిస్తామని ప్రకటించారు. దేశాన్ని విభజించి పాలించలేమని మోదీకి అర్థమైందన్నారు. ఒకవేళ ఆయన అలాగే చేస్తే ప్రజలు ఆయన్ను గద్దె దించుతారన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఫిబ్రవరి 11న ప్రియాంక గాంధీ లఖ్‌నవూ వెళ్లనున్నారు. ఆమెతో పాటు రాహుల్ గాంధీ కూడా లఖ్‌నవూ వెళ్లనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. మరోవైపు.. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థులను ఈ నెలాఖరులోగా ఖరారు చేయాలని సీనియర్ నేతలను రాహుల్ ఆదేశించారు.

గడ్కరీకి సోనియా ప్రశంసలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: నిన్నటికి నిన్న బీజేపీ నేత, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపిస్తే.. తాజాగా యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆయన్ను అభినందించారు. దేశంలో రోడ్డు రవాణా శాఖ పరంగా మౌలిక సదుపాయాల కల్పనలో గడ్కరీ అద్భుతంగా పనిచేశారన్న సభ్యుల అభిప్రాయంపై సోనియా ఏకీభవించారు. గురువారం లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో గడ్కరీ మంత్రిత్వశాఖ పనితీరుపై రెండు ప్రశ్నలు వచ్చాయి. వీటికి మంత్రి గడ్కరీ సమాధానమిస్తూ.. పార్టీలకతీతంగా ఎంపీలంతా తమ నియోజకవర్గాల్లో తన శాఖ ద్వారా అమలైన పనుల గురించి నన్ను అభినందించారని అన్నారు. దీనికి బీజేపీ సభ్యులు అభినందనపూర్వకంగా బల్లలు చరిచారు. గడ్కరీ ప్రసంగిస్తున్నంత సేపూ సోనియా గాంధీ నవ్వుతూ తల ఆడిస్తూ సావధానంగా విన్నారు. బీజేపీ సభ్యుల మాదిరిగానే ఆమె, కాంగ్రెస్ పక్షనేత మల్లికారున్ ఖర్గే సహా కాంగ్రెస్ సభ్యులు కూడా బల్లను చరుస్తూ మంత్రిని అభినందించారు. కాగా, తన నియోజకవర్గం రాయ్‌బరేలీలో రోడ్డు సమస్యల గురించి గడ్కరీ సానుకూలంగా స్పందించడంతో గత ఆగస్టులో సోనియా ఆయనకు ధన్యవాదాలు చెబుతూ లేఖ రాసినట్లు వార్తలొచ్చాయి. ఇటీవల "ఇంటి బాధ్యత చూసుకోలేని వ్యక్తి.. దేశాన్నేం బాగు చేస్తాడు" అంటూ గడ్కరీ వ్యాఖ్యానించడంపై రాహుల్.. "గడ్కరీ జీ.. బీజేపీలో దమ్మున్న ఒకే ఒక్క నేత మీరు" అంటూ ట్వీట్ చేశారు. కాగా వర్సిటీల్లో రిజర్వేషన్ల పరంగా రోస్టర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళనలు నిర్వహించడంతో నాలుగో రోజు రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం కలిగింది.

కాంగ్రెస్ బడా చోర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే చేసిన ప్రసంగాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన ఈ మాట అన్నప్పటికీ మోదీ టార్గెట్ రాహులేనని స్పష్టమవుతోంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ఆయన ఇచ్చిన సమాధానం ఓ ఎన్నికల సభలో చేసిన రాజకీయ ప్రసంగాన్ని తలపించింది. 16వ లోక్‌సభలో ఆయనకిది చిట్టచివరి ప్రసంగం కావడంతో ఆయన ఈ అవకాశాన్ని వినియోగించుకుని కాంగ్రెస్‌ను అన్ని అంశాలపై ఏకిపారేశారు. "రాఫెల్ ఒప్పందంపై వారు చేసిన అనేక అరోపణలకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. అయినా వారికి సంతృప్తి చెందలేదు. రాఫెల్ పోరాటం ద్వారా వారు (రాహుల్) ఏ కంపెనీకి వత్తాసు పలుకుతున్నట్లు? ఈ దేశ భద్రత వారికి పట్టదు. 55 ఏళ్లలో ఎన్నడైనా ఓ భారీ ఒప్పందం కుదిరిందా?" అని దుయ్యబట్టారు. "పొరుగు దేశం యుద్ధ సామర్థ్యాన్ని పెంపొందించుకుంటే భారత్ చేతులు ముడుచుకొని కూర్చుంది. కాంగ్రెస్‌కు బలమైన వాయుసేన అవసరం లేదు. దేశ భద్రతాయంత్రాంగం బలంగా ఉండడం కాంగ్రెస్‌కు ఇష్టంలేదు. రాఫెల్ ఒప్పందంపై కాంగ్రెస్ ఎందుకు అంత విశ్వాసంతో అబద్ధాలు చెబుతోందోనని నేను ఆశ్చర్యపోయాను.. కాంగ్రెస్ హయాంలో కుదిరిన ప్రతీ డీల్‌లోనూ ఓ మధ్య దళారి ఉన్నాడు. రక్షణ ఒప్పందం అంటే వారికి ముడుపులే. మా హయాంలో నిజాయితీగా ఒప్పందాలు కుదిరేసరికి కాంగ్రెస్ అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టింది" అని విమర్శించారు..

అలాంటి సర్కారొద్దు

విపక్షాల మహాకూటమిని ప్రధాని "మహా కల్తీ"గా అభివర్ణించారు. కల్తీ సర్కారు మనకొద్దని ఆయన పేర్కొన్నారు. "కోల్‌కతా ర్యాలీలో విపక్షాలన్నీ ఏకమయ్యాయి. మోదీ మీద ద్వేషంతో వారంతా దేశాన్ని ద్వేషిస్తున్నారు. ఆ క్రమంలో ప్రపంచ దేశాల ఎదుట మన పరువు తీసేస్తున్నారు. అది మహాకూటమి కాదు. మహా కల్తీ" అని వ్యాఖ్యానించారు. "1959లోనే కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దు చేసింది. ఇందిరాగాంధీ 356 అధికరణం ప్రయోగించి 50 సార్లు రాష్ట్ర సర్కార్లను కుప్పకూల్చారు. ఎమర్జెన్సీ విధించారు. ఆర్మీ చీఫ్‌ను కాంగ్రెస్ గూండాగా అభివర్ణించింది. ఎన్నికల కమిషన్, ఈవీఎంలను కూడా ప్రశ్నించింది. అభిశంసనతో న్యాయ వ్యవస్థను బెదరించింది. ప్రణాళిక సంఘాన్ని జోకర్ల సంస్థ అన్నది" అని నిప్పులు చెరిగారు.



లోక్‌సభలో ప్రసంగిస్తున్న మోదీ

బీసీ- ఏడీ లకు కొత్త భాష్యం

క్రీస్తు పూర్వం (బి.సి.), క్రీస్తుశకం (ఎ.డి.) లకు ప్రధాని కొత్త భాష్యం ఇచ్చారు. బీసీ అంటే బిఫోర్ కాంగ్రెస్ అని ఏడీ అంటే ఆఫ్టర్ డైనాస్టీ అనీ ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మిత్రులు రెండు రకాల కాలాలను చూస్తున్నారని, ఏడీ కాలంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు.

నిరుద్యోగం ఇలా తగ్గింది..

కోట్లాది ఉద్యోగాల కల్పన జరిగిందని చెబుతూ ఆయన ...రవాణా రంగంలో అధికంగా జరిగిందని తెలిపారు. జాతీయ పెన్షన్ వ్యవస్థలో చేరిన వారి సంఖ్య కోటి 20 లక్షలకు పెరిగిందని వెల్లడించారు. మొదటిసారి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో కోటీ 80 లక్షల మంది డబ్బు జమ చేశారని అన్నారు. ఉపాధి కల్పన జరగకపోతే ఈ పెరుగుదల ఉంటుందా అని ప్రశ్నించారు. గత నాలుగేళ్లలో దేశంలో ఆరు లక్షల మంది కొత్త వృత్తి నిపుణులు తయారయ్యారని, వారు అనేక మందికి ఉపాధి కల్పించారని వివరించారు. అసంఘటిత రంగంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరిగిందన్నారు. తన హయాంలో నిరుద్యోగం పెరిగిందని కాంగ్రెస్ చేసిన వాదనలో పస లేదని ఆయన తిప్పిగొట్టారు.

ఆ ఐదుగురు ఐపీఎస్‌లపై వేటు వేయండి

మమత సర్కారుకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి7: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేంద్ర ప్రభుత్వం మధ్య రాజకీయచిచ్చు ఇప్పట్లో ఆరేలా లేదు. కోల్‌కతాలో ఇటీవల సీబీఐకి వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొన్న ఐదుగురు పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కేంద్ర హోం శాఖ ఆదేశించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వ సీఎస్‌కు కేంద్రం మంగళవారం లేఖ రాసింది. ఆలిండియా సర్వీసు నిబంధనల ప్రకారం వారిపై తన వైపునుంచి కూడా కేంద్రం కొన్ని క్రమశిక్షణా చర్యలు తీసుకోనుంది. ఆ ఐదుగురు అధికారులకు గతంలో ఇచ్చిన పోలీసు విశిష్ట సేవా పతకాలను వెనక్కి తీసుకోవాలని కేంద్రం నిర్ణయించింది. అంతేకాదు, పదోన్నతుల కోసం తయారుచేసిన జాబితా నుంచి వారి పేర్లను తొలగించనుంది. అలాగే కొంతకాలంపాటు వారు కేంద్రంలో పనిచేయడానికి అనుమతించదు. పశ్చిమ బెంగాల్ డీజీపీ వీరేంద్ర, అదనపు డీజీపీలు వీకే గోయల్, అనూజ్ శర్మ, బిధానగర్ పోలీసు కమిషనర్ జ్ఞాన్‌వంత్ సింగ్, కోల్‌కతా ఏసీపీ సుప్రతిమ్ దర్కార్‌లపై కేంద్రం క్రమశిక్షణా చర్యలు తీసుకోనుంది. తటస్థంగా, నిష్పాక్షికంగా ఉండాల్సిన పోలీసు అధికారులు ఒక రాజకీయ పార్టీ(టీఎంసీ)కి వత్తాసుగా ఉండి నిరసన కార్యక్రమంలో పాల్గొనడం క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని, అందుచేత ఆలిండియా సర్వీసు నిబంధనల మేరకు వారిపై చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం శాఖ వర్గాలు తెలిపాయి. కేంద్రమిచ్చిన ఆదేశాన్ని మమత సర్కారు పాటించే అవకాశం లేకపోయినా, ఈ నిర్ణయం మోదీ-దీదీ సర్కార్ల మధ్య అగ్గి మరింత రాజేయనున్నది. శారదా చిట్‌ఫండ్ కుంభకోణంపై కోల్‌కతా సీపీ రాజీవ్‌కుమార్‌ను ప్రశ్నించేందుకు ప్రయత్నించిన సీబీఐ అధికారుల వైఖరికి నిరసనగా స్వయంగా సీఎం మమత నేతృత్వంలో ధర్నా జరిగిన సంగతి తెలిసిందే. ఈనెల 3న ప్రారంభమైన ఈ ధర్నా సుప్రీంకోర్టు ఆదేశాలతో 5న ముగిసిన సంగతి తెలిసిందే.



విచారణ అనంతరం ఈడీ ఆఫీసు నుంచి బయటకు వస్తున్న వాద్రా

6 గంటలపాటు వాద్రా విచారణ

» ఆయుధ వ్యాపారితో ఒప్పందమేంటి?

» లండన్ ఫ్లాట్ కొన్న సొమ్ము అతనిదేనా?

» ఈమెయిల్స్‌పై ఆరా తీసిన ఈడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: మనీలాండరింగ్, విదేశాల్లో అక్రమ ఆస్తుల కొనుగోలు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాబర్ట్ వాద్రా గురువారం రెండోరోజు కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరయ్యారు. దాదాపు 6 గంటల సేపు వివిధ గతంలో ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ బంధువు సుమిత్ ఛద్దాతో ఈమెయిల్ ద్వారా జరిపిన ఉత్తరప్రత్యురాలపై ఈడీ అధికారులు ఆయనపై ప్రశ్నలవర్షం కురిపించారు. చాలా మెయిల్స్ వాద్రా సన్నిహితుడు మనోజ్ అరోరా ఐడీ నుంచి వెళ్లినట్లు అధికారులు కనుగొన్నారు. ఇదే విషయాన్ని వారు అడిగారు. "అసలు సంజయ్‌తో మీ ఒప్పందమేంటి? సంజయ్‌ను నేరుగా కాంటాక్ట్ చేస్తే సమస్య వస్తుందని తెలిసి సుమిత్ ఛద్దా- మనోజ్ అరోరాల ద్వారా లావాదేవీలు నెరిపారా? లండన్‌లోని బ్రయన్‌స్టన్ స్క్వేర్‌లో ఉన్న 18 కోట్లు విలువ చేసే విలాసవంతమైన ఫ్లాట్‌ను సంజయ్ భండారీ 2010లో కొనుగోలు చేసి- మరమ్మతుల కోసం చాలా డబ్బు వెచ్చించి- ఆ తరువాత తాను కొనుగోలు చేసిన ధరకే మీకు (రాబర్ట్ వాద్రాకు) అమ్మేశారు. ఎందుకు ఒక్క పైసా కూడా ఎక్కువ తీసుకోకుండా మీకు అమ్మారు? ఆ సొమ్ము అతనే ఏర్పాటుచేశాడా?" అని అధికారులు వాద్రాను గుచ్చి గుచ్చి అడిగారు. ఈ ఒక్క ఫ్లాట్ మాత్రమే కాకుండా మరో మూడు విల్లాలు, ఐదు ఫ్లాట్లు కూడా వాద్రా- ప్రత్యక్షంగా లేదా బినామీల ద్వారా కొనుగోలు చేసినట్లు ఈడీ ఆరోపిస్తోంది. వీటి మొత్తం విలువ దాదాపు రూ 110 కోట్లు. సంజయ్ భండారీతో తనకెలాంటి సంబంధాలూ లేవని, లండన్‌లో తానే ఆస్తులూ కొనలేదని రాబర్ట్ వాద్రా అంటున్నారు. కాగా, ఐఎన్ఎక్స్ మీడియా కుంభకోణంపై మాజీ హోంమంత్రి పి చిదంబరం కుమారుడు కార్తి చిదంబరం కూడా గురువారం నాడే విచారణకు హాజరయ్యారు. ఆయనను నాలుగ్గంటల పాటు విచారించారు.

పదిమంది నక్సల్స్ మృతి

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 12 తుపాకులు స్వాధీనం

దుమ్ముగూడెం/చింతూరు, ఫిబ్రవరి 7: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరంగఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంద్ అటవీప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో పదిమంది మావోయిస్టులు మృతి చెందారు. కూంబింగ్‌కు వెళ్లిన ఎస్టీఎఫ్, డీఆర్జీ, రాష్ట్ర పోలీసు బలగాలు మంద్ అటవీప్రాంతానికి చేరుకోగానే మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. దాంతో పోలీసులు ఎదురుకాల్పులకు దిగినట్లు ఛత్తీస్‌గఢ్ డీజీపీ అశ్వస్థి తెలిపారు. ఆ ప్రాంతంలో 200 మంది జవాన్లు కూంబింగ్‌కు వెళ్లారన్నారు. నక్సల్స్ శిబిరంలో లభించిన ఐఈడీని వంద ప్రాంతాల్లో భారీ విస్ఫోటనలకు ఉపయోగించవచ్చని వివరించారు. మరో ఐదారుగురు మావోయిస్టులు కూడా మృతిచెందగా, వారి మృతదేహాలను నక్సల్స్ తమవెంట తీసుకెళ్లారని సమాచారం. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కాల్పులు మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగాయని తెలుస్తోంది. ఘటనా స్థలంలో పదకొండు తుపాకులతో పాటు, ఐఈడీ డంప్, నిత్యావసర సామగ్రి, నక్సల్స్ సాహిత్యం పోలీసులకు లభించాయి. సంఘటనా స్థలం బీజాపూర్ జిల్లా కేంద్రానికి 50కిలోమీటర్ల దూరంలో మావోయిస్టు ప్రభావిత అబూజ్‌మఢ్‌కు ప్రాంతం ఉంది. దీంతో పోలీసు బలగాలను సురక్షితంగా తరలించేందుకు వారికి రక్షణగా పెద్ద ఎత్తున బలగాలను సంఘటనా స్థలానికి చేరుకుంటున్నట్లు సమాచారం. మృతిచెందిన మావోయిస్టులను గుర్తించాల్సి ఉంది. '10 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నాం. 12 ఆయుధాలు దొరికాయి. గాలింపు కొనసాగతోంది' అని డీజీపీ తెలిపారు. 2018 నవంబరు 11న సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో డీఆర్‌జీకి చెందిన ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.



నక్సల్స్ మృతదేహాలను తరలిస్తున్న పోలీసులు

గడ్చిరోలీలో కాల్చివేత

పోలీసు ఇన్ఫార్మర్ నెపంతో ఇదే ప్రాంతంలో 31 ఏళ్ల వ్యక్తిని మావోయిస్టులు హతమార్చారు. అనందరావు సంతూ అనే వ్యక్తిని బుధవారం అపహరించుకుపోయిన నక్సల్స్ అతడిని చంపేశారు. ఆయనను చంపొద్దంటూ గ్రామస్తులు వేడుకున్నా ఫలితం లేకపోయింది. అటు జార్ఖండ్‌లో బల్బీర్ మహతో అనే ఈ సీపీఐ(మావోయిస్టు) పార్టీ జార్ఖండ్, బిహార్ కమిటీ సభ్యుడు లొంగిపోయారు. బల్బీర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉంది. 2013లో పాకుర్ ఎస్పీ అమర్జిత్ బలిహార్ హత్య కేసులో బల్బీర్ నిందితుడు.

మిమ్మల్ని దేవుడే కాపాడాలి!

» 'ముజఫర్‌పూర్' కేసులో సీబీఐ అధికారి నాగేశ్వరరావుపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: 'మిమ్మల్ని ఆ దేవుడే కాపాడాలి' అని సీబీఐ మాజీ తాత్కాలిక డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బిహార్‌లోని ముజఫర్‌పూర్ శరణాలయంలో బాలికలపై అత్యాచారం చేసిన కేసు విచారణ సందర్భంగా గురువారం అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ కేసును విచారిస్తున్న సీబీఐ అధికారి ఏకే శర్మను తాత్కాలిక డైరెక్టర్‌గా పనిచేసిన నాగేశ్వరరావు బదిలీ చేశారు. "మేం దీన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నాం. భారత సుప్రీంకోర్టు ఆదేశాలతోనే మీరు ఆటలాడుకున్నారు. మిమ్మల్ని దేవుడే కాపాడాలి. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎన్నడూ ఆటలాడొద్దు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ ధ్వజమెత్తారు. శర్మను బదిలీ చేయడం ద్వారా నాగేశ్వరరావు కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారన్నారు. ఈ నెల 12న స్వయంగా కోర్టులో హాజరు కావాలని ఆదేశించారు. న్యాయస్థానం అనుమతి తీసుకోకుండానే శర్మను జనవరి 17న సీఆర్పీఎఫ్‌కు బదిలీ చేయడం ద్వారా సుప్రీం ఆదేశాలను ఉల్లంఘించారంటూ నాగేశ్వరరావుకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీచేశారు. ముజఫర్‌పూర్ శరణాలయంలో బాలికలపై అత్యాచారం కేసును పట్నా నుంచి ఢిల్లీలోని పోక్సో కోర్టుకు బదిలీ చేస్తూ సీజే జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ దీపక్ గుప్తా, జస్టిస్ సంజీవ్ ఖన్నాల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణను ఆర్నెల్లలోగా ముగించాలని ఆదేశించింది. 'జరిగిందేదో జరిగిపోయింది.. ఇక చాలు. చిన్నారుల పట్ల ఇలా వ్యవహరించడం సరికాదు' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. బిహార్‌లోని శరణాలయాల నిర్వహణపై ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. తమ ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోర్టులో హాజరుపర్చాల్సి ఉంటుందని హెచ్చరించింది.

గెలిస్తే ట్రిపుల్ తలాక్ బిల్లు రద్దు: కాంగ్రెస్

» మైనారిటీల బుజ్జగింపునకు పరాకాష్ఠ: బీజేపీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ట్రిపుల్ తలాక్ బిల్లును రద్దు చేస్తామని కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సుష్మితా దేవ్ తెలిపారు. ఆమె గురువారం నాడిక్కడ జరిగిన కాంగ్రెస్ మైనారిటీ విభాగం భేటీలో పార్టీ అధ్యక్షుడు రాహుల్ సమక్షంలోనే ఈ వాగ్దానం చేశారు. ట్రిపుల్ తలాక్ చట్టం ద్వారా ముస్లిం మహిళలకు, పురుషులకు మధ్య అగాధం సృష్టించేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ముస్లిం పురుషులను పోలీసు స్టేషన్‌కు, జైలుకు పంపించేందుకు ఈ బిల్లును ఆయుధంగా వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు. కాగా, ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేస్తానన్న రాహుల్ వాగ్దానం ముస్లింల బుజ్జగింపులో పరాకాష్ఠ అని బీజేపీ నేత సంబిత్ పాత్రా విమర్శించారు.

జాప్యానికి హైకోర్టు 'హరిత' శిక్ష!

» 16 వేల మొక్కలు నాటాలని ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: నేరం చేసిన వ్యక్తికి కోర్టు శిక్షగా జైలో, లేదా జరిమానా విధిస్తుంది. కానీ, ఢిల్లీ హైకోర్టులోని ఒక న్యాయమూర్తి మాత్రం ప్రతివాదులు ఒక్కొక్కరు 3 వేల చొప్పున మొక్కలు నాటాలని గురువారం ఆదేశించారు. టూజీ కుంభకోణంలో తమపై కేసు కొట్టివేతను సవాలుచేస్తూ సీబీఐ, ఈడీ దాఖలు చేసిన అప్పీళ్లకు సమాధానమిచ్చేందుకు మరింత గడువు ఇవ్వాలని కోరడంతో ఆగ్రహించిన జస్టిస్ నజ్మి వజీరి ఈ శిక్ష విధించారు. ఢిల్లీలోని సౌత్ రిట్జ్ ఫారెస్ట్ ఏరియాలో నిందితులంతా కలిపి మొత్తం 16 వేల మొక్కలను నాటాలని జడ్జి ఆదేశించారు.

స్టింగ్ వివరాలివ్వండి: అమెరికా కాంగ్రెస్ సభ్యులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 7: ఫార్మింగ్‌టన్ విశ్వవిద్యాలయం పేరిట ఓ నకిలీ వర్సిటీని నెలకొల్పి వేలమంది విద్యార్థులను ప్రలోభపెట్టి చివరకు 130 మందిని అరెస్ట్ చేసిన వైనంపై అమెరికా కాంగ్రెస్ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అండర్ కవర్ ఆపరేషన్, స్టింగ్ ఆపరేషన్ వివరాలు తమకు ఇవ్వాలని కోరుతూ ముగ్గురు సభ్యులు ఆంతరంగిక భద్రతాశాఖకు ఓ లేఖ రాశారు. భారత సంతతికి చెందిన రాజా కృష్ణమూర్తి నేతృత్వంలో థామస్ సౌజీ, రాబ్ వుడాల్, బ్రెండా లారెన్స్ అనే కాంగ్రెస్ సభ్యులు ఈ లేఖ రాశారు. అక్రమ వలసదారుల ఏరివేతకు ఇది సరైన విధానం కాదన్నారు.

ప్రకటనకర్తదే బాధ్యత: ఫేస్‌బుక్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ ప్రకటనల్లో పారదర్శకత తీసుకొచ్చేందుకు సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ చర్యలు చేపట్టింది. ప్రకటనదారుడి వివరాలనూ నెటిజన్లు తెలుసుకునేలా మార్పులు చేసింది. ఇక నుంచి రాజకీయ ప్రకటనలకు ప్రకటనకర్తలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు 'డిస్క్లెయిమర్' లేబుల్‌ను ప్రవేశపెట్టింది. గురువారం నుంచే నెటిజన్లు వీటిని చూడొచ్చని ఫేస్‌బుక్ భారత్, దక్షిణ ఆసియా విభాగ పబ్లిక్ పాలసీ డైరెక్టర్ శివనాథ్ తుక్రల్ వెల్లడించారు.

ఆధార్‌తో 23 కోట్ల పాన్‌కార్డులే లింక్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఆధార్ కార్డుతో 23 కోట్ల పాన్ కార్డుదారులే లింక్ చేసుకున్నారు. తుది గడువు మార్చి 31వ తేదీన ముగియనున్న తరుణంలో ఇంకా సగం పాన్‌కార్డులను ఆధార్‌తో లింక్ చేయాల్సి ఉందని కేంద్ర పన్నుల శాఖ బోర్డు చైర్మన్ సుశీల్ చంద్ర తెలిపారు. తాము 42 కోట్ల పాన్ కార్డులను జారీ చేశామన్నారు. ఆధార్‌కార్డుతో లింక్ చేసినప్పుడు నకిలీ పాన్‌కార్డుల గుట్టు రట్టు అవుతుందన్నారు. ఆధార్‌తో లింక్ చేయని పాన్‌కార్డును రద్దు చేస్తామని హెచ్చరించారు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా డేవిడ్!

వాషింగ్టన్, ఫిబ్రవరి 7: ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా అమెరికన్ ట్రెజరీ సీనియర్ అధికారి డేవిడ్ మల్‌పాస్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు జిమ్ యాంగ్ కిమ్ అర్ధాంతరంగా పదవీ విరమణ చేయడంతో ఈ స్థానానికి ఖాళీ ఏర్పడింది. ప్రపంచ బ్యాంకు కార్యకలాపాల్లో పారదర్శకత కోసం డేవిడ్ చాలా కాలంగా పోరాడుతున్నారు. ట్రంప్‌కు నమ్మకస్తుడిగా ఆయనకు పేరుంది. ప్రపంచ బ్యాంకు బోర్డు డైరెక్టర్లు డేవిడ్ నామినేషన్‌కు ఆమోదం తెలిపితే ఆయన ఐదేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు.

మనకూ ఎయిర్‌ఫోర్స్ వన్!

» ప్రధాని, రాష్ట్రపతి విమానాలకు అమెరికా తరహా రక్షణ

» క్షిపణి వ్యవస్థల విక్రయానికి ట్రంప్ ఓకే

» డీల్ విలువ 19కోట్ల డాలర్లు

» 2 బోయింగ్ విమానాల్లో ఏర్పాటు



వాషింగ్టన్, ఫిబ్రవరి 7: భారత ప్రధాని, రాష్ట్రపతి ప్రయాణించే విమానాలకు కూడా 'ఎయిర్‌ఫోర్స్ వన్' తరహా రక్షణ వ్యవస్థను కల్పించనున్నారు. ఈ మేరకు రెండు అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలను విక్రయించేందుకు అమెరికా అంగీకరించింది. వీటిని ప్రధాని, రాష్ట్రపతి ప్రయాణించే బోయింగ్-777 విమానాలకు అమర్చుతారు. ఈ డీల్ విలువ 19కోట్ల డాలర్లు. ఇలాంటి రక్షణ వ్యవస్థ అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే విమానానికి ఉంది. ఈ డీల్ ప్రకారం లార్జ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇన్‌ఫ్రారెడ్ కౌంటర్‌మెజర్స్ (ఎల్ఏఐఆర్‌సీఎం), సెల్ఫ్ ప్రొటెక్షన్ సూట్స్(ఎస్‌పీఎస్) అనే వ్యవస్థలను భారత్‌కు విక్రయిస్తున్నట్లు అమెరికా రక్షణ భద్రతా సహకార సంస్థ(డీఎస్‌సీఏ) వెల్లడించింది.

నిఘా అమోఘం!

వీఐపీలు ప్రయాణించే విమానాలను ఎలాంటి క్షిపణి దాడుల నుంచైనా ఎల్ఏఐఆర్‌సీఎం వ్యవస్థ కాపాడుతుంది. దీనిని అమర్చగానే క్రూ వార్నింగ్ సమయం పెరుగుతుంది. తప్పుడు అలారం మోతలు తగ్గుతాయి. క్రూ సాయం లేకుండానే మధ్యంతర మిస్సైల్ వ్యవస్థను ఆటోమేటిక్‌గా కౌంటర్ చేస్తాయని ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని ఉపయోగించడంలో భారత్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాబోవని డీఎస్‌సీఏ వెల్లడించింది.



హార్దిక్, రాహుల్‌పై ఎఫ్ఐఆర్

న్యూఢిల్లీ: ఓ టీవీ షోలో మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌తోపాటు ఆ కార్యక్రమ హోస్ట్, బాలీవుడ్ డైరెక్టర్ కరణ్ జోహర్‌పై కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు ఆ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు జోధ్‌పూర్‌లోని లూని పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు. మహిళలపై అనుచిత, అశ్లీల వ్యాఖ్యలు చేసిన హార్దిక్, రాహుల్‌తో పాటు కరణ్‌పై చర్యలు తీసుకోవాలని లూనికి చెందిన డీఆర్ మేఘ్‌వాల్ అనే వ్యక్తి కోర్టులో కేసు వేశారు. ఈ నేపథ్యంలో ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. కేసు రిజిస్టర్ చేసిన పోలీసులు విచారణ చేపట్టనున్నారు.

2/7 టీ20ల్లో న్యూజిలాండ్‌తో ముఖాముఖిలో భారత్ గెలుపోటముల రికార్డు. ఏడు పరాజయాల్లో మూడు న్యూజిలాండ్‌లోనే ఎదురయ్యాయి.

5 50 వికెట్ల మార్క్ చేరేందుకు చాహల్‌కు కావాల్సిన వికెట్లు

భారత్ ఆట మారేనా?

భారత్‌తో ఈ సిరీస్‌లో తొలిసారి న్యూజిలాండ్ ఆధిక్యంలో నిలిచింది..దీన్ని కొనసాగించి ఆక్లాండ్‌లో జరిగే రెండో టీ20లో గెలుపొందడం ద్వారా సిరీస్‌ను చేజిక్కించుకోవాలని ఆతిథ్య జట్టు పట్టుదలగా ఉంది..పొట్టి క్రికెట్‌లో కివీస్ ఎంత బలమైన జట్టో మొదటి టీ20లో నిరూపితమైంది..వారి పేసర్ గ్రాండ్‌హోమ్‌కు అసలు బౌలింగ్ చేసే అవకాశమే రాలేదు..పటిష్ఠమైన టీమిండియా పని మిగిలిన బౌలర్లే పట్టేయడంతో అతడికి బౌలింగ్ చేసే చాన్స్ రాలేదు..ఇదే తరహా ఆటతో భారత్‌కు మరో షాకివ్వాలని విలియమ్సన్ సేన భావిస్తోంది..ఇక వన్డే సిరీస్‌ను కైవసం చేసుకొన్న భారత్, టీ20 సిరీస్‌నూ పట్టేసి పర్యటనను దిగ్విజయంగా ముగించాలంటే రెండో మ్యాచ్‌లో గెలవక తప్పని పరిస్థితి ఏర్పడింది..అదే జరగాలంటే టీమిండియా ఆట తీరు పూర్తిగా మారాల్సిందే..

న్యూజిలాండ్‌తో నేడు రెండో టీ20


కేన్ విలియమ్సన్


హార్దిక్ పాండ్యా

ఆక్లాండ్: న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో శుక్రవారం జరిగే రెండో టీ20లో గెలిచి..సిరీస్ రేస్‌లో నిలవాలనే పట్టుదలతో రోహిత్ సేన బరిలోకి దిగుతోంది. సిరీస్ తొలి మ్యాచ్‌లో ఏకంగా 80 పరుగులతో పరాజయం పాలైన భారత్..పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక పరుగుల తేడాతో ఓడిన చెత్త రికార్డును సొంతం చేసుకుంది. అంత ఘోర పరాభవానికి గల కారణాలను కనుగొని వాటిపై ఆత్మపరిశీలన చేసుకొనే సమయం లేకుండానే రెండో టీ20కి సిద్ధమవ్వాల్సి వచ్చింది. మొదటి మ్యాచ్‌లో భారత్‌కు న్యూజిలాండ్‌కు మధ్య తేడా ఓపెనర్ సీఫెర్టే ! మన బౌలర్లకు చుక్కలు చూపిన సీఫెర్ట్‌ను కట్టడి చేసేందుకు ఈ మ్యాచ్‌లో భారత్ ఎలాంటి వ్యూహం అనుసరిస్తుందో చూడాలి. సీఫెర్ట్‌ను అడ్డుకుంటే తప్ప భారత్ రెండో మ్యాచ్‌లో పైచేయి ప్రదర్శించలేదు. ఖలీల్ స్థానంలో సిద్దార్థ్ కౌల్ లేదా మహ్మద్ సిరాజ్‌లో ఒకరు జట్టులోకి వచ్చే అవకాశముంది. స్పిన్నర్లు క్రునాల్ పాండ్యా, చాహల్‌తో పాటు చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్‌కు చోటు కల్పిస్తారేమో చూడాలి. రోహిత్ తన బ్యాట్‌కు మళ్లీ పనిచెప్పి సారథిగా జట్టును ముందుండి నడిపించాల్సిన అవసరముంది. వరల్డ్ కప్ జట్టులో స్థానం ఆశిస్తున్న రిషభ్ పంత్ కూడా సత్తా చూపాల్సి ఉంటుంది. మూడో నెంబర్ స్థానానికి ప్రమోటైన ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ 18 బంతుల్లో 27 పరుగులు చేసి పర్లేదనిపించాడు. కానీ అతడికి మరో అవకాశం లభిస్తుందా లేక శుభ్‌మన్ గిల్‌ను ఆడిస్తారా అన్నది చూడాలి. మొత్తంగా రెండో టీ20 టీమిండియాకు చావోరేవో పరిస్థితి.

కివీస్ ఆటలో ఎంతమార్పు: భారత్ ఆటతీరు ఒక్కసారిగా దిగజారితే..మరోవైపు వన్డే సిరీస్ ఓటమి నుంచి వెంటనే కోలుకున్న ఆతిథ్య జట్టు అనూహ్యంగా విజృంభించింది. బ్యాట్స్‌మెన్ అంతా రాణిస్తుండగా వెటరన్ సౌథీతో పాటు స్పిన్నర్లు ఇష్ సోధి, శాంట్నర్ కూడా భారత బ్యాట్స్‌మెన్‌కు పగ్గాలు వేయడంలో సఫలమయ్యారు. ఈ మ్యాచ్‌కు కుగ్‌లైన్ లేదా గ్రాండ్‌హోమ్ స్థానంలో ఆల్‌రౌండర్ నీషమ్‌కు స్థానం కల్పించే అవకాశాలున్నాయి.

స్టార్ స్పోర్ట్స్ 1,3లో ఉదయం 11.30 నుంచి

కుల్దీప్, చాహల్‌ను ఆడించాలి: కుంబ్లే

న్యూజిలాండ్‌తో మిగిలిన రెండు టీ20ల్లో ఇద్దరు రెగ్యులర్ స్పిన్నర్లు కుల్దీప్, చాహల్‌లతో భారత్ బరిలోకి దిగాలని అనిల్ కుంబ్లే సూచించాడు. 'తొలి మ్యాచ్‌లో మాదిరి కాకుండా భారత్ తన పూర్తి బౌలింగ్ వనరులతో ఆడాలి. అనుభవజ్ఞులైన ఇద్దరు స్పిన్నర్లతోపాటు క్రునాల్‌ను కూడా ఆడించవచ్చు. అయితే కుల్దీప్, చాహల్‌లను చివరి రెండు మ్యాచ్‌ల్లో తప్పకుండా బరిలోకి దించాలి' అని అన్నాడు.

జట్లు (అంచనా)

భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), ధవన్, శుభ్‌మన్ గిల్/విజయ్ శంకర్, రిషభ్ పంత్, కార్తీక్, ధోనీ, హార్దిక్, క్రునాల్/కుల్దీప్, భువనేశ్వర్ సిరాజ్/ఖలీల్ అహ్మద్, చాహల్

న్యూజిలాండ్: కేన్ విలియమ్సన్ (కెప్టెన్), మన్రో, సీఫెర్ట్, రాస్ టేలర్, డారిల్ మిచెల్, జేమ్స్ నీషమ్/గ్రాండ్‌హోమ్, మిచెల్ శాంట్నర్, స్కాట్ కుగ్‌లైన్, టిమ్ సౌథీ, ఇష్ సోధీ, లూకీ ఫెర్గూసన్

పిచ్/వాతావరణం

ఈడెన్ పార్క్‌లో లక్ష్యాన్ని కాపాడుకోవడం ఒకింత కష్టం. గత ఏడాది 244 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా మరో ఏడు బంతులు ఉండగానే చేరింది. ఇక 143 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఒకసారి 10 ఓవర్లలోనే ఛేదించింది. ఇక్కడ 9 మ్యాచ్‌ల్లో తొలుత బ్యాటింగ్ చేసిన జట్లు గెలవగా..ఆరు పోటీల్లో రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్లు నెగ్గాయి. కాగా వాతావరణం ఆహ్లాదకరంగా ఉండనుంది.

అమ్మాయిలూ గెలవాల్సిందే


జెమీమా రోడ్రిగ్స్

- మిథాలీకి చోటు దక్కేనా?
- కివీస్‌తో రెండో టీ20 నేడు

ఆక్లాండ్: తొలి టీ20లో గెలిచే స్థితిలోంచి మ్యాచ్‌ను చేజార్చుకున్న భారత మహిళలు.. చావోరేవో మ్యాచ్‌కు సిద్ధమయ్యారు. న్యూజిలాండ్‌తో మూడు టీ20ల సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే శుక్రవారం జరిగే రెండో మ్యాచ్‌లో భారత్ తప్పనిసరిగా నెగ్గాల్సిన పరిస్థితి. వెటరన్ మిథాలీ రాజ్‌కు తుది జట్టులో చోటుకల్పించడంపై భిన్నవాదనలు వినపడుతున్నా.. అదరగొట్టే ప్రదర్శనతో సిరీస్‌ను సమం చేయాలని హర్మన్‌ప్రీత్ సేన పట్టుదలతో ఉంది. తొలి టీ20లో 160 పరుగుల లక్ష్య ఛేదనలో.. గెలుపు బాటలో ఉన్న భారత్ అనూహ్యంగా కుప్పకూలి 23 పరుగుల తేడాతో ఓడింది. 2017 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌ను మరోసారి గుర్తుకు తెచ్చింది. స్మృతి మంధానా, జెమీమా రోడ్రిగ్స్ అవుట్ కావడంతో భారత ఇన్నింగ్స్ ఒక్కసారిగా గాడి తప్పింది. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞురాలు మిథాలీ జట్టులో ఉండి ఉంటే ఆదుకునేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అరంగేట్రం ప్లేయర్ ప్రియా పూనియాతో కలసి మంధాన ఇన్నింగ్స్ ఆరంభించింది. కానీ ప్రియ.. ఐదు బంతులు మాత్రమే ఎదుర్కొని పెవిలియన్ చేరింది. నాలుగో నెంబర్‌లో బరిలోకి దిగిన మరో యువ క్రికెటర్ దయాళన్ హేమలత కూడా ఆకట్టుకోలేక పోయింది. కాగా, 2020 టీ20 వరల్డ్‌కప్ జట్టును తయారు చేసుకోవడంలో భాగంగా మిథాలీని పక్కనబెట్టినట్టు తెలుస్తోంది. ఆ టోర్నీలో రాజ్ ఆడే అవకాశాలు లేవని.. పొట్టి క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. కానీ, యువ ప్లేయర్లు విఫలమైన నేపథ్యంలో మిథాలీకి రెండో టీ20లో చోటుదక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. మ్యాచ్ ఓడి భారత్ ఒత్తిడిలో పడితే.. మరోవైపు ఆఖరి వన్డేతోపాటు తొలి టీ20 నెగ్గి జోరు మీదున్న ఆతిథ్య కివీస్ ఇక్కడే సిరీస్ పట్టేయాలని చూస్తోంది. భారత బ్యాటింగ్ మంధానాపైనే ఎక్కువగా ఆధారపడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ టూర్‌లో తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. గత మ్యాచ్‌లో జట్టును గెలిపించే బాధ్యత హర్మన్‌పై ఉన్నా.. ఆమె విఫలమైంది. హర్మన్ ఫామ్‌ను అందిపుచ్చుకుంటే భారత విజయావకాశాలు మెరుగవుతాయి. మ్యాచ్‌ను మలుపుతిప్పిన కివీస్ పేసర్ లి తహుహును భారత్ ఓ కంట కనిపెట్టాల్సిందే..!

స్టార్ స్పోర్ట్స్ 1, 3లో ఉదయం. 7.30 నుంచి

ఆఖరి టీ20లో పాకిస్థాన్ విజయం

సెంచూరియన్: దక్షిణాఫ్రికా టూర్‌లో టెస్టు, వన్డే, టీ20 సిరీస్‌లను కోల్పోయిన పాకిస్థాన్ జట్టు ఆఖరి టీ20 మ్యాచ్‌లో నెగ్గి పరువు దక్కించుకొంది. బుధవారం అర్ధరాత్రి ముగిసిన 3వ టీ20లో టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. రిజ్వాన్ (26) టాప్ స్కోరర్‌గా నిలవగా చివర్లో షాదాబ్ (8 బంతుల్లో 22 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఛేదనలో ప్రొటీస్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 141 రన్సే చేసి ఓటమి పాలైంది. ఆమిర్ 3 వికెట్లు పడగొట్టగా షాదాబ్, అష్రఫ్ చెరో 2 వికెట్లు తీశారు.

మిచెల్ స్టార్క్ అవుట్

భారత టూర్‌కు ఆసీస్ జట్టు ఎంపిక

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా సీనియర్ పేసర్ మిచెల్ స్టార్క్ గాయం కారణంగా భారత పర్యటనకు దూరమయ్యాడు. భుజం గాయంతో ఇబ్బంది పడుతున్న ఈ ఆల్‌రౌండర్ సిరీస్ నుంచి తప్పుకొన్నాడు. ఈ మేరకు టీమిండియాతో రెండు టీ20లు, 5 వన్డేల సిరీస్‌కు ఆసీస్ జట్టును గురువారం ప్రకటించారు. రెండు ఫార్మాట్లకు ఫించ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ నెల 24న విశాఖపట్నంలో జరగనున్న టీ20తో ఈ టూర్ ప్రారంభం కానుంది. మార్చి 2న హైదరాబాద్‌లో తొలి వన్డే జరగనుంది.

ఆసీస్ భారత్ టూర్ షెడ్యూల్

తేదీ	మ్యాచ్	వేదిక
ఫిబ్రవరి 24	తొలి టీ20	విశాఖపట్నం
ఫిబ్రవరి 27	రెండో టీ20	బెంగళూరు
మార్చి 2	తొలి వన్డే	హైదరాబాద్
మార్చి 5	రెండో వన్డే	నాగ్‌పూర్
మార్చి 8	మూడో వన్డే	రాంచీ
మార్చి 10	నాలుగో వన్డే	మొహాలీ
మార్చి 13	ఐదో వన్డే	ఢిల్లీ

ఆసీస్ టీ20, వన్డే జట్లు: ఆరోన్ ఫించ్ (కెప్టెన్), ప్యాట్ కమిన్స్, అలెక్స్ కరే, జాసన్ బెహ్రెన్‌డార్ఫ్, నాథన్ కల్టర్-నైల్, పీటర్ హ్యాండ్స్‌కోంబ్, ఉస్మాన్ ఖవాజా, నాథన్ లియాన్, షాన్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, జాయ్ రిచర్డ్‌సన్, కేన్ రిచర్డ్‌సన్, డీఆర్కీ షార్ట్, మార్కస్ స్టొయినిస్, ఆస్టన్ టర్నర్, ఆడమ్ జంపా.

చాహల్ నాకు స్ఫూర్తి

స్మృతి మంధానా

వెల్లింగ్టన్: న్యూజిలాండ్ మహిళా జట్టుతో ముగిసిన తొలి టీ20లో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన భారత డాషింగ్ ఓపెనర్ స్మృతి మంధానా టీమిండియా లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఆ ఇన్నింగ్స్‌లో తాను అలా చెలరేగ



డానికి స్ఫూర్తి ఇచ్చింది చాహల్‌నే అని చెప్పింది. 'కివీస్‌తో హామిల్టన్‌లో ముగిసిన నాలుగో వన్డేలో ఓ పక్క వికెట్లు పడుతున్నా చాహల్ తెగువగా ఆడిన తీరు నాలో స్ఫూర్తి రగిలించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ బ్యాటింగ్ చూసి నా ఆటను మెరుగుపర్చుకున్నా' అని చాహల్ చానల్‌తో నవ్వుతూ చెప్పింది. దీనికి చాహల్ స్పందిస్తూ మంధానా పర్‌ఫెక్ట్ బ్యాట్స్‌మన్‌ను ఎంచుకుందని చమత్కరించాడు.


విదర్భ ఆటగాళ్ల విజయానందం

రంజీ విజేత విదర్భ

ఫైనల్లో సౌరాష్ట్రపై గెలుపు ● వరుసగా రెండోసారి టైటిల్ కైవసం

నాగ్‌పూర్: డిఫెండింగ్ చాంపియన్ విదర్భ రంజీ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్లో విదర్భ 78 పరుగులతో సౌరాష్ట్రపై ఘన విజయం సాధించి.. వరుసగా రెండో సీజన్‌లోనూ విజేతగా ఆవిర్భవించింది. 206 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో సౌరాష్ట్ర 127 పరుగులకే కుప్పకూలి చిత్తుగా ఓడింది. సుదీర్ఘ రంజీ ట్రోఫీ చరిత్రలో టైటిల్ నిలబెట్టుకున్న ఆరో జట్టుగా విదర్భ నిలిచింది. అంతకుముందు ముంబై, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఢిల్లీ ఈ ఘనత సాధించాయి. ఓవర్‌నైట్ స్కోరు 58/5తో ఆఖరి రోజైన గురువారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన సౌరాష్ట్ర మరో 69 పరుగులు మాత్రమే జోడించి మిగతా 5 వికెట్లు కోల్పోయింది. విదర్భ బౌలర్ల విజృంభణతో ఉనాద్కట్ సేన కేవలం 30.4 ఓవర్లే బ్యాటింగ్ చేయగలిగింది. ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్ విశ్వరాజ్ జడేజా (52) ఒక్కడే అర్ధ సెంచరీతో పోరాడాడు. లోయరార్డర్‌లో ధర్మేంద్రసింగ్ జడేజా (17), కమలేష్ మక్వాన (14), కెప్టెన్ ఉనాద్కట్ (7), ప్రేరక్ మన్కడ్ (2) ప్రభావం చూపలేకపోయారు. ఆదిత్య సర్వాటే 6 వికెట్లు పడగొట్టగా.. అక్షయ్ వఖారే 3 వికెట్లు తీశాడు. ఉమేష్ యాదవ్‌కు ఒక వికెట్ దక్కింది. స్టార్ బ్యాట్స్‌మన్ చటేశ్వర్ పుజారా (0) డకౌట్ కావడం సౌరాష్ట్రను దెబ్బతీసింది. కాగా, తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 312, సౌరాష్ట్ర 307 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో విదర్భ 200 స్కోరు సాధించింది. టైటిల్ పోరులో ఓడడం సౌరాష్ట్రకు ఇది మూడోసారి. ఆ జట్టు 2012-13 సీజన్‌తో పాటు 2015-16 టోర్నీలోనూ ముంబై చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచింది.

వీసీఏ నజరానా 3 కోట్లు

రంజీ ట్రోఫీ నెగ్గిన తమ జట్టుకు విదర్భ క్రికెట్ సంఘం మూడు కోట్ల రూపాయల నజరానా ప్రకటించింది. రంజీ విజేతకు బీసీసీఐ అందించే 2 కోట్ల రూపాయలను కూడా కలిపితే ఆ జట్టుకు లభించే నజరానా మొత్తం 5 కోట్లవుతుంది.

హైదరాబాద్ ఓటమి

కొచ్చి: ప్రొ వాలీబాల్ లీగ్ తొలి మ్యాచ్‌లో అహ్మదాబాద్ డిఫెండర్స్‌పై నెగ్గిన బ్లాక్ హాక్స్ హైదరాబాద్.. రెండో మ్యాచ్‌లో చెన్నై స్పార్టన్స్ చేతిలో ఓటమి పాలైంది. గురువారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 1-4 (12-15, 12-15, 11-15, 10-15, 15-13)తో చెన్నై స్పార్టన్స్ చేతిలో చిత్తయింది. తొలి సెట్ ఆరంభంలో వరుసగా 5 పాయింట్లు సాధించిన హైదరాబాద్ 5-0తో ఆధిక్యంలో దూసుకెళ్లింది. కానీ, నెమ్మదిగా పుంజుకున్న స్పార్టన్స్ 10-10తో సమం చేసింది. 12-11తో ముందంజ వేసిన చెన్నై అదే జోరులో 15-12తో సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో గట్టి పోటీ ఇచ్చిన హైదరాబాద్ 11-11తో స్కోరు సమం చేసినా.. ఆ తర్వాత 12-15తో సెట్‌ను కోల్పోయింది. మూడో సెట్‌లో మరింత జోరును ప్రదర్శించిన స్పార్టన్స్ 15-11తో నెగ్గి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. నామమాత్రమైన నాలుగో సెట్‌లో కూడా ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా 15-10తో గెలిచింది. అయితే, ఆఖరి సెట్‌లో హైదరాబాద్ 15-13తో నెగ్గింది.



కొచ్చి X హైదరాబాద్
రాత్రి 7 గం. నుంచి
సోనీ సిక్స్, సోనీ టెన్-3లో..



జీ న్యూస్ ఫెయిర్ ప్లే అవార్డ్ గెలుచుకున్న ఆసియాడ్ పతక విజేత, ప్రముఖ అథ్లెట్ ద్యుతీ చంద్‌తో కోచ్ నాగపురి రమేశ్

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: **K. Srinivas**, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .**Managing Director : Vemuri Radha Krishna**, Founder: K.L.N.Prasad.